ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

10-10-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 253 పేజీలు: 10+4 వెల: 6.50

ఢిల్లీ ఎన్నికలకు ఆప్ ఒంటరి పోటీ

జపాన్ పార్లమెంటును రద్దు చేసిన ప్రధాని

5లో

# జమిలి ఎన్నికలు సబబే

## మద్యం పాలసీలో జోక్యం చేసుకునే మంత్రులు, ఎమ్మెల్యేలను సహించను..

## నన్ను జైల్లో పెట్టి హింసించారు.. అందుకు కక్ష తీర్చుకోను: సిఎం చంద్రబాబు



బుధవారం విజయవాడలో మీడియాతో సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో జమిలి ఎన్నికల విధానం స్వాగతించదగిన అంశమేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. హర్యానాలో ఎన్డీఏ కూటమి హాట్రిక్ విజయం సాధించడం శుభపరిణామం అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రజలు చిరస్థాయిగా ఉండాలని కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. ఏటా ఏదో ఎన్నికలు ఒక రాష్ట్రంలో ఎన్నికలు రావడం వల్ల అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందన్నారు. పార్లమెంటు, అసెంబ్లీ, స్థానిక సంస్థలకు ఒకే సారి ఎన్నికలు నిర్వహిస్తే బాగుంటుందన్నారు. అన్నింటి ఒకేసారి ఎన్నికలు జరిగితే అభివృద్ధిపై దృష్టి సారించవచ్చు,ఇతర దేశాల్లో వృద్ధుల సమస్య పెరుగుతుంది. యువత,మన దేశానికి గొప్పబలం, విధ్వంసకర పాలన వల్ల రాష్ట్రం ధ్వంసం అయిందో గత అయిదేళ్లలో మనం రాష్ట్రంలో చూసామన్నారు. సుపరిపాలన వలనే వచ్చే లాభం చూసినందునే హరియాణాలో ఎన్డీఏ గెలిచిందన్నారు.రాష్ట్రంలో దేవాలయాలను పర్యాటకులను, భక్తులను ఆకర్షించే దిశలో అభివృద్ధి చేస్తామన్నారు.మూల నక్షత్రం సందర్భంగా సంప్రదాయకంగా శ్రీ కనకదుర్గమ్మను దర్శించుకున్నామన్నారు.తన కుటుంబ సభ్యులంతా అమ్మవారి దర్శనానికి తరలివచ్చానన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని దుర్గమ్మను వేడుకున్నా అన్నారు. తెలుగు రాష్ట్రాల, దేశంలో ఉన్న దూర్గదేవి భక్తులకు దసరా శుభాకాంక్షలు అత్యంత విశిష్టమైన అమ్మవారి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం రోజు కనకదుర్గ అమ్మవారినిదర్శించుకోవడం నా అదృష్టం. దుర్గమ్మపై భక్తిభావం, విశ్వాసంతో రోజూ లక్షలాది మంది భక్తులు వచ్చి దర్శించుకుంటున్నారు.

దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాల సమర్పించడం ఆనవాయితీ, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగ చేసుకుంటాం. రాబోయే రోజుల్లో రాష్ట్రం అన్ని రంగాల్లోముందుకెళ్లేలా దీవించాలని అమ్మవారిని ప్రార్థించా అని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అన్నారు. దసరా శరన్నవరారతి ఉత్సవాల్లో భాగంగా కుటుంబ సభ్యులతో కనకదుర్గ అమ్మవారికి చీర సారె సమర్పించి దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం >>2



దిగ్గజ పారిశ్రామికవేత్త

# రతన్ టాటా ఇక లేరు

**ముంబయి, అక్టోబరు 9:** టాటాసన్స్ ఛైర్మన్ ఎమిరిటస్, దిగ్గజపారిశ్రామికవేత్త రతన్ టాటా బుధవారం రాత్రి కన్నుమూసారు. గతకొంత కాలంగా ఆయన ఆరోగ్యసమస్యలపై బాధపడు తుండటంతో రెండోసారి ముంబయి ఆసుపత్రిలో చేరారు. ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో ఆయన్ను ఆసుపత్రి వైద్యులు ఐసియులోచేర్చి ప్రత్యేకనిపుణుల బృందం పరీక్షలు చేసింది. వృద్ధాప్యసంబంధిత సమస్యలతో రతన్ టాటా బాధపడుతున్నట్లు తెలిసిందే. 86ఏళ్ల రతన్‌టాటా తరచూ వైద్యపరీక్షలకు వెళుతున్న సంగతి తెలిసిందే. బుధవారం కూడా ఆయన ఆరోగ్యసమస్యల కారణంగానే ఐసియులో చేరినట్లు తెలుస్తోంది. టాటాసన్స్ ఛైర్మన్‌గా వైదొలిగిన తర్వాత మొత్తం టాటాసన్స్ గ్రూప్‌కంపెనీల బోర్డుకు ఛైర్మన్ ఎమిరిటస్‌గా వ్యవహరిస్తున్నారు. 1991లో స్టీల్ ఆటోస్‌కి ఛైర్మన్‌గా వచ్చారు.



బుధవారం బెజవాడ కనకదుర్గమ్మకు పట్టువస్త్రాలు తీసుకెళుతున్న సిఎం చంద్రబాబు దంపతులు

# దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 9, ప్రభాతవార్త :** బెజవాడ కనకదుర్గమ్మ బుధవారం శ్రీ సరస్వతీ దేవిగా భక్తులను అనుగ్రహించారు. మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారికి పట్టువస్త్ర సమర్పణ గావించారు. ముందుగా ఆలయ ఇఒ కెఎస్ రామారావు, ఎండోమెంట్ కమీషనర్ సత్యనారాయణ, ఆలయ కార్యాలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో ఆశీర్వచన మంత్రముల నడుమ మంగళవాయిద్యాలతో >>2

# రసాయన శాస్త్రంలో ముగ్గురికి నోబెల్

## ప్రొటీన్ల డిజైన్లపై వినూత్న ఆవిష్కరణ చేసిన బెకర్, హసబిన్, జంపర్‌లు అత్యున్నత పురస్కారానికి ఎంపిక



డేవిడ్‌బెకర్ డెమిస్ హసబిస్ జాన్ ఎం జంపర్

**స్టాక్‌హోం, అక్టోబరు 9:** రసాయన శాస్త్రంలో విశేషకృషిచేసినం దుకుగాను ముగ్గురు శాస్త్రవేత్తలకు 2024 సంవత్సరం నోబెల్‌పురస్కారాలు లభించాయి. ప్రొటీన్ల డిజైన్లకు సంబంధించిన పరిశోధనలకుగాను శాస్త్రవేత్తలు డేవిడ్‌బెకర్,డెమిస్ హసబిస్, జాన్ ఎం జంపర్‌ను ఈ ఏడాది నోబెల్ పురస్కారానికి ఎంపికచేసినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్‌సైన్సెస్ ప్రకటించింది కంప్యూటేషనల్ ప్రొటీన్ డిజైన్‌కుగాను బెకర్; ప్రొటీన్ స్ట్రక్చర్ ప్రిడిక్షన్‌కుగాను డెవిడ్ జంపర్ >>2

# మలబార్ 2024 ఘనంగా ఆరంభం

## పాల్గొన్న భారత్,ఆస్ట్రేలియా, జపాన్, యుఎస్

## 18 వరకు సముద్ర మధ్యంలో విన్యాసాలు



మలబార్ 2024లో పాల్గొన్న వివిధ దేశాల నావికా, సైనిక అధికారులు

**విశాఖపట్నం, అక్టోబరు 9 ప్రభాతవార్త:** తూర్పు నేవల్ కమాండ్ ఆధ్వర్యంలో మలబార్ 2024 వేడుకలు బుధవారం ఇండియన్ నేవల్ షిప్ సాత్పురాలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ దేశాల నుండి సీనియర్ నావికా , సైనిక ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తూర్పు నౌకాదళ కమాండ్ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్‌మాట్లాడుతూ బహుళ జాతీయ సముద్ర >>2

# మద్యం దుకాణాలకు భారీగా దరఖాస్తులు

## తుదిగడువు 11కి పెంపు

**విజయవాడ,.అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో మద్యం దుకాణాల లైసెన్సులకు భారీగా దరఖాస్తులు వస్తున్నాయి. ఇప్పటి వరకు 3396 మద్యం దుకాణాలకుగానూ 39259 అప్లికేషన్లు రాగా వీటి ద్వారా ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వానికి రూ.785.18 కోట్ల ఆదాయం వచ్చింది. మొత్తం 3396 షాపులకు రూ.2 లక్షల నాన్ రిఫండబుల్ అమౌంట్‌తో ప్రత్యేక వెబ్సైట్ ద్వారా ఆన్లైన్‌తో పాటు ఆఫ్లైన్‌లోనూ దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఇవాళ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు నమోదు చేసుకునేం దుకు అవకాశముంది.ఇక అక్టోబరు 11 >>2

## 14 నుంచి గ్రామాల్లో

# 'పల్లె పండుగ'

## పేదరికాన్ని పారద్రోలేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి: మంత్రి దుర్గేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్ర స్థాయి, దేశ స్థాయిలో ప్రణాళికలను రూపొందించేటప్పుడు క్షేత్రస్థాయి ప్రజలు భాగస్వామ్యం ఎంతో అవసరం అని, ఆ దిశగా వివిధ రంగాలకు సంబంధించి దేశ స్థాయిలో వికసిత్ భారత్, రాష్ట్ర స్థాయిలో స్వర్ణాంధ్ర ఎట్‌దరేట్‌ఆఫ్ 2047 రూపకల్పనకు అవసరమైన ప్రణాళికలను రూపొందించే క్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమా ఆటోగ్రాఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, వాసిరెడ్డి వాసు, బత్తుల బలరామకృష్ణ, వివిధ శాఖల అధికారులు, వివిధ రంగాల్లోని నిపుణులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ స్థాయిలో వికసిత్ భారత్, రాష్ట్ర ప్రభుత్వం స్థాయిలో స్వర్ణాంధ్ర ఎట్‌దరేట్‌ఆఫ్ 2047 పేరులో నవంబర్ 1వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా విజన్ పత్రం రూపకల్పన దిశగా క్షేత్రస్థాయిలో పరిగణలోనికి తీసుకున్న అంశాలను జిల్లా స్థాయిలో సమీక్షించి రాష్ట్ర స్థాయికి పంపడం జరుగుతుందన్నారు. భారతదేశంలో ప్రణాళికలు రూపొందించే సమయంలో పైనుంచే చెప్పేవి అమలు చేస్తారని, కాని క్షేత్రస్థాయిలో చెప్పే సమస్యలు తావువుందనే విమర్శలు ఉన్నాయని, ఇటువంటి వివాదాలకు తావు ఇవ్వకుండా పారదర్శకంగా ఆర్థికాభివృద్ధి, సామాజి కాభివృద్ధి, వాతావరణ సుస్థిరతలపైన దృష్టి సారించి దార్శనియక పత్రం రూపకల్పన చేయాలన్నారు.

విజనరీ ఉన్న నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజన్ 2020 రూపకల్పన చేసి ఉమ్మడి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారన్నారు. భారతదేశం సమగ్రాభివృద్ధి సాధించాలనే లక్ష్యంగా 2047 నాటికి వికసిత్ భారత్.. స్వర్ణాంధ్ర ఎట్‌దరేట్‌ఆఫ్ కింద ప్రపంచ మూడు అగ్రగామి ఆర్థిక శక్తుల్లో ఒకటిగా ఎదగాలని కోరుకోవడం జరుగుతుందన్నారు.

# 2028 దాకా ఉచిత రేషన్

## • ప్రజాపంపిణీ వ్యవస్థద్వారా ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ • సరిహద్దుల్లో రూ.4406 కోట్లతో 2280 కి.మీ. రోడ్ల నిర్మాణం • కేంద్ర కేబినెట్ నిర్ణయాలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజన పథకాన్ని వచ్చే 2028 డిసెంబరు వరకూ పొడిగించాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. ఈ పథకంలో ప్రజలకు పౌష్టికాహారలోపం నివారణకు అనుగుణంగా ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీచేసేందుకు ప్రత్యేక కార్యాచరణను అమలు చేయాలని నిర్ణయించింది. ప్రదాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశం ఈ పథకాన్ని 2028 డిసెంబరువరకూ పొడిగించాలని నిర్ణయించింది. ఈపథకం వల్ల దేశంలో 80 కోట్లమధ్య ప్రజలకు మేలు జరుగుతుందనిపూర్తిగా కేంద్రనిధులతోనే అమలుచేస్తున్నట్లు కేంద్ర సమాచారమంత్రి అశ్వినివైష్ణవ్ వెల్లడించారు. ఆహార సబ్సిడీలోభాగంగా కేంద్ర ప్రభుత్వం నూరుశాతం నిధులతో బలవర్థక వరి కార్యచరణను అమలుచేస్తోంది. ప్రధానమంత్రి గరీబ్‌కల్యాణ్ యోజన కింద ఈపథకం అమలుచేస్తోంది. ప్రధాని నరేంద్రమోడీ 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కూడా జాతీయ పౌష్టికాహార భద్రత ప్రాధాన్యతను గుర్తుచేసారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారానే ఈఫోర్టిఫైడ్ బియ్యాన్ని పంపిణీచేసేందుకు నిర్ణయించారు. ఇతర సంక్షేమపథకాలు సమీకృత శిశు అభివృద్ధిసేవలు, పిఎం పోషన్ పథకం కింద అన్ని రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లో అమలుకు నిర్ణయించింది. రక్తహీనత, పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు ఈపథకాన్ని ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ 2022 ఏప్రిల్‌లోనే రూపకల్పనచేసి 2024 మార్చినుంచి అమలుచేసేందుకు నిర్ణయించారు. మొత్తంమూడుదశల్లోను పూర్తిగా అమలు చేసారు.

దేశవ్యాప్తంగా ఈ ఫోర్టిఫైడ్ బియ్యం ప్రభుత్వం అమలుచేస్తున్న అన్ని సంక్షేమపథకాల్లోను అమలు చేయాలని నిర్ణయించిన లక్ష్యం మార్చినెలాఖరు నాటికే అధిగమించినట్లు ప్రజాపంపిణీశాఖ ప్రకటించింది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేప్రకారం చూస్తే 2019-2021 మధ్యకాలంలో భారత్‌లో రక్తహీనత అనేది ప్రభలంగాఉంది. దీనివల్ల చిన్నారులు, మహిళలు నడివయసు దాటిన పురుషులో కూడా ఈసమస్య పెరుగుతూ వస్తోంది. వారి ఆర్థికవనరులు కూడా అంతంతమాత్రంగానే ఉండటంతో ఈ కుటుంబాలు అనారోగ్యం బారినపడుతున్నాయి. ఇనుము, ఇతర విటమిన్లు, ఖనిజ వనరుల లోపాలు బిటమిన్ బి12, ఫోలిక్ యాసిడ్ వంటి లోపాలు ఎక్కువ కనిపిస్తున్నాయి. దీనివల్ల జనాభా ఉత్పాదకతపైనా ప్రభావంచూపిస్తోంది. రక్తహీనతను అధిగమించేందుకు ప్రపంచ వ్యాప్తంగా ఫోర్టిఫైడ్ ఆహార పథకాన్ని ఎక్కువ వినియోగిస్తున్నారు. ఇందులో సూక్ష్మస్థాయిలో పౌష్టిక వనరులుఅందించేందుకు బియ్యం ఒక్కటే సరైన వనరుగా నిర్ణయించారు. దేశంలో 65శాతం జనాభా గింజ ఆహార ఉత్పత్తులనే వినియోగిస్తున్నారు. అంటే బియ్యాన్నే ఆహారంగా ఎక్కువ తీసుకుంటారు. ఫోర్టిఫైడ్‌బియ్యం ఉత్పత్తులవల్ల ఇనుము, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి12 వంటి పౌష్టికవనరులు దండిగా ఉంటాయని ఎఫ్ఎస్ఎస్ఎఐ అధీకృత బియ్యంమాత్రమే పంపిణీ చేయాలనికేబినెట్ సూచించింది. అలాగే రాజస్థాన్ పంజాబ్‌లలో ఉన్న సరిహద్దు రోడ్లనిర్మాణానికి కూడా నిధులు కేటాయించింది. 2280 కిలో మీటర్లరోడ్లను 4406 కోట్లరూపాయలతో నిర్మించి సరిహద్దుల్లోమౌలికవనరులు పెంచుకునేందుకు కృషిపెంచాలనినిర్ణయించింది. దేశంలోని ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధితరహాలోనే సరిహద్దుల్లో మౌలికవనరులు పెంచుకునేందుకు ఈ నిర్మాణాలు దోహదంచేస్తుందన్నారు. సరిహద్దుల్లో రోడ్లు, టెలికాం, జలవనరుల సరఫరా, ఆరోగ్యం, విద్య రంగాలుకూడా అభివృద్ధిచెందుతాయి. గ్రామీణ జీవనోపాధి పెరుగుతుందని, సరిహద్దుల్లో రవాణా కనెక్టివిటీ పెంచుకోవచ్చని హైవేకు సమాంతరంగా సరిహద్దురోడ్లు నిర్మాణంజరగాలని కేబినెట్‌లోచర్చించి ఆమోదించారు. అలాగే గుజరాత్‌లో నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్‌ను నిర్మించేందుకు కేబినెట్ ఆమోదించింది. గుజరాత్‌లోని లోథల్‌లో ఈకాంప్లెక్స్‌ను నిర్మించాలని నిర్ణయించారు.

# రెడ్ బుక్‌కు భయపడం 'గుడ్ బుక్'లు రాస్తాం

## -మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి



**విజయవాడ,అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రెడ్‌బుక్ అంటూ నాటకాలకు తెరలు తీస్తున్నారని ఎపి మాజీ సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి ఆరోపించారు.ఎర్రబుక్ అనేదేమన్నా పెద్ద పనా, ఎప్పుడులేని దుష్ట సంప్రదాయాన్ని చంద్రబాబు ప్రభుత్వం తీసుకుని వచ్చిందన్నారు.ఆయన బుధవారం పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఎన్డీఏ కూటమిపై ప్రజల్లో సానుకూల భావన లేదన్నారు.ఆ కూటమి డొల్లతనం బయట పడిందన్నారు.నారా లోకేష్ సొంత నియోజకవర్గం మంగళగిరిలో వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో జగన్ సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్‌బుక్‌లు తమ వాళ్లు చాలానే సిద్ధం చేస్తున్నారన్నారు.ఇప్పుడు నేను వద్దని చెప్పినా మా వాళ్లు కుడా బుక్స్ మెయింటెన్ చేయడం మొదలుపెడుతున్నారు.అన్యాయం చేసే వారి పేర్లను,అలాంటి అధికారుల పేర్లను రాసుకుంటున్నారు.అదే సమయంలో మేము గుడ్‌బుక్‌కూడా రాసుకోవడం మొదలు పెట్టామన్నారు. పార్టీకి మంచి చేసిన వారిని కష్టపడే వారిపేర్లను కూడా రాసుకుంటున్నామన్నారు.వారికి తప్పకుండా అవకాశాలు, ప్రమోషన్లు ఉంటాయన్నారు.

మనం అన్ని విషయాలో ధైర్యంగా అడుగులు వేసామన్నారు.పార్టీ పరంగా కొన్ని నిర్ణయాలు కూడా తీసుకున్నామన్నారు. ఇప్పుడు పరిస్థితులు ఏంటో మీరు చూడండన్నారు.ప్రతి అంశంలోను తిరుగోమనం కనిపిస్తోందన్నారు. వివక్ష,పక్షపాతం కనిపిస్తున్నాయి.కష్టాల నుంచే నాయకులు పుడతారు. నన్ను 16 నెలలు జైలుల్లో పెట్టి తీవ్రంగా వేధించారు.అయినా ప్రజల ఆశీస్సులతో ముందడుగు వేసాం,ఇప్పుడు వేస్తాం. వచ్చే ఎన్నికల్లో మనదే విజయం అన్నారు.

# దుర్గగుడి అధికారులపై వేటు

**విజయవాడ,అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ దుర్గగుడి అంతరాలయం గేటు తాళాలు తీసి మూలనక్షత్రం బుధవారం రోజున ఒక వైకాంగ్రెస్ నేతకు అంతరాలయం దర్శనం చేయించడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. దీంతో ఆలయ కార్యనిర్వహణాధికారి అందుకు బాధ్యుడిగా రహస్య కెమెరాలు,ప్రత్యక్షసాక్షులు కథనం మేరకు రత్నారెడ్డి అనే ఎగువ స్థాయి గుమాస్తా ఇందుకు బాధ్యుడని గుర్తించారు. వెంటనే అంతరాలయం గేటు తాళాలు తీసిన రత్నారెడ్డిపై వేటు వేసారు.ఈ కేసులో ఆలయ సూపరింటెండ్ హయగ్రీవరావు,జూనియర్ అసిస్టెంట్ బలరాంపైన కార్యనిర్వహణాధికారి క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు.శ్రీదుర్గమ్మవారి ప్రత్యేక దర్శనాలకు విఐపీ పాస్‌లతో రావడం కుడా తీవ్ర విమర్శకు దారి తీసింది. ఆన్య మతాలకు చెందిన కొందరికి విఐపీ పాస్‌లు ఇచ్చారని ఇది ఎలాసాధ్యమనే ప్రశ్నలు తలెత్తున్నాయి.ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ జి.సృజన ఇటువంటి వాటిని అరికట్టేందుకు విఐపీ పాస్‌లను నిర్దేశింత స్లాట్‌లో అనుమతించే విదంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



బుధవారం చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన మోపిదేవి,బీదా

# టిడిపి గూటికి మోపిదేవి, బీదా

**విజయవాడ.అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఇటీవల వైకాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి రాజ్యసభ మాజీ సభ్యులు మోపీదేవి వెంకటరమణ, బీదా మస్తాన్‌రావు తెలుగుదేశం పార్టీలో చేరారు.ఉండవల్లిలోని సిఎం చంద్రబాబు వ్యక్తిగత మజిలీ కార్యాయలంలో ఆయన సమక్షంలో వారు టీడీపీ చేసారు.వారిని పార్టీ కండువా కప్పి టిడిపిలోకి సాధరంగా చంద్రబాబు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పలువరు మంత్రులు,ఎంపీలు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఆగస్టులో వైకాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వంత పాటు ఆ పార్టీ ద్వారా ఎన్నకైన రాజ్యసభ సభ్యత్వానికి రాజనీమా చేసారు.వారి రాజీనామాలను రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ థన్‌ఖడ్ ఆమోదించారు.ఈ నేపథ్యంలో వారు చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేసారు.



బుధవారం బెజవాడ కనకదుర్గమ్మ ఆలయంలో వేదపండితుల ఆశీర్వచనం అందుకుంటున్న సిఎం చంద్రబాబు కుటుంబ సభ్యులు

# పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం

>> పూలమాలలతో సిఎం నారా చంద్రబాబు నాయుడు దంపతులను, నారా లోకేష్ దంపతులను స్వాగతించారు. అమ్మవారికి పట్టువస్త్ర సమర్పణ అనంతరం సిఎం చంద్రబాబు నాయుడుకుటుంబ సభ్యులకు వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అమ్మవారి దర్శనానంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంద్రకీలాద్రిపై మీడియాతో మాట్లాడుతూ తెలుగురాష్ట్రాలతో పాటు దేశ విదేశాల్లో ఉన్న దుర్గమ్మ భక్తులందరూ శుభిక్షంగా వుండాలని ఆకాంక్షిస్తున్నామని, అఖిలాండకోటి బ్రహ్మాండాలకు అధినాయకిగా విరాజిల్లే కనకదుర్గమ్మ సకల విద్యలను ఒసగే చదువుల తల్లిగా శ్రీ సరస్వతి దేవిని జన్మ నక్షత్రమైన మూల నక్షత్రం రోజున దర్శించుకోవడం నా భాగ్యంగా భావిస్తున్నాను. అమ్మవారిపై భక్తిభావంతో భక్తులు లక్షలాదిగా తరలివస్తున్నారు. దసరా ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ఆనవాయితీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పణ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా మనం దసరా పండగ జరుపుకుంటున్నాం. మంచి అభివృద్ధి పదంలో నడిచేలా అమ్మవారిని ప్రార్ధించానన్నారు. భక్తుల పరంగాను, ఆదాయ పరంగాను శ్రీ వెంకన్న స్వామి ఆలయం తరువాత దుర్గమ్మ ఆలయం అతి పెద్ద విశిష్టతను కలిగి వుంది. దుర్గమ్మను దర్శించుకుంటే విజయానికి ఢోకా వుండదనేది భక్తుల విశ్వాసం. అలాగే దుష్టశక్తులను పారద్రోలుతుందనే విశ్వాసం భక్తులకు ఉంది. భక్తిప్రన్నవాళ్ళ మాత్రమే దేవాలయానికి రావాలి. అప్పుడే భక్తికి సార్ధకత ఏర్పడుతుంది అన్నారు. మంగళవారం వరకు 5,85,651మంది, బుధవారం మధ్యాహ్నం 1గంటలోపు 67,936 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. లక్షా ఏడు వేల మందికి అన్న ప్రసాదం, 8,76,100 మంచినీటి బాటిళ్లను, 12 లక్షల 55వేల నీటిప్యాకెట్లను, 1,23,000 మజ్జిగ ప్యాకెట్లను భక్తులకు అందించడం జరిగింది. ఈ సంవత్సరం జరిగిన ఏర్పాట్లు అభినందనీయమన్నారు. దేవాదయ శాఖ మంత్రి, దేవాదయ కమీషనర్ సత్యనారాయణ, ఆలయ ఇఒ కెఎస్ రామరావు తదితర అధికారులు, స్థానిక ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు దసరా ఉత్సవాల ఏర్పాట్లలో భాగస్వాములు అవ్వడం చాలా సంతోషకరమని, ఆలయ అలంకరణ పారిశుధ్యం, తాగునీటి సరఫరా, అన్న ప్రసాద వితరణపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. ఈ సంవత్సరం దుర్గమ్మ దయవల్ల వర్షాలు బాగా పడ్డాయి. ఎన్నడూలేనివిధంగా కృష్ణమ్మ పొంగి పొర్లుతోందని, పేదరికం లేని సమాజం కోసం అందరూ ఒక లక్ష్యంగా పనిచేయాలని దేవాలయాల్లో ప్రార్థనాలయాల్లో భక్తుల మనోభావాలకు నుగుణంగా నడుచుకునే విధంగా సంప్రదాయాలను పాటిస్తామని, చట్టాలను గౌరవిస్తామని, ఒక ఆనవాయితీగా ప్రతి ఆలయానికి పూర్వ వైభవం వచ్చేవిధంగా కార్యక్రమాలు చేపడతామన్నారు.



బుధవారం దుర్గమ్మను దర్శించుకున్న డి.సిఎం పవన్ కల్యాణ్‌ను, ఆయన కుమార్తె ఆద్యను సత్కరిస్తున్న ఆలయ అధికారులు,అర్చకస్వాములు

## కుమార్తెతో కలిసి దుర్గమ్మను దర్శించుకున్న
# డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విజయవాడ కనక దుర్గమ్మ వారిని దర్శించుకునేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కుమార్తె ఆద్యతో కలసి విచ్చేశారు. మూలా నక్షత్రంలో సరస్వతిదేవి అలంకారంలో ఉన్న కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు అధికారులు, అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆయన కోసం ప్రత్యేక పూజలు చేసారు. ఆయనకు ఆయన కుమార్తె ఆద్య క్షేమం కోరుతూ వేదాశీస్సులు అందించారు. ఆయనకు ఆలయం తరపున అమ్మవారి చిత్రపటం ప్రసాదం, పట్టువస్త్రాలు అందించారు. ఆయనను అనుసరించి రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) అమ్మవారిని దర్శించుకున్నారు. అంతకు ముందు ఇరిగేషన్ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు దుర్గమ్మను దర్శనం చేసుకున్నారు. ఈ రోజు మూల నక్షత్రం కావడంతో అమ్మవారి సరస్వతి దేవి అలంకృతమయ్యారు. శారదాదేవిగా ఆమెను దర్శించుకోవడానికి భక్తులు భారీగా తరలి వచ్చారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు జి,సృజన ఆధ్వర్యంలో భక్తులకు పటిష్టమైన ఏర్పాట్లు చేసారు.

# ముగ్గురికి నోబెల్

>> ఈపురస్కారాలు అందుకుంటున్నారు. ప్రాతిష్ట నిర్మాణకమనికి సంబంధించి వర్ధులలేగా 200 మిలియన్ ప్రొటీన్లను శాస్త్రవేత్తలు గుర్తించారని కమిటీ వెల్లడించింది. వైద్యవిభాగంలో మొదలైన నోబెల్పురస్కారాలప్రధానం ఈనెల 14వరకూ కొనసాగుతుంది. సోమవారం వైద్యశాస్త్రంలో విజేతలనుప్రకటించగా ముందురోజు భౌతిక శాస్త్రంలో నోబెల్ అవార్డులు ప్రకటించారు. రసాయన శాస్త్రంలో నోబెల్ విజేతలు ప్రకటించిన తర్వాత గురువారం సాహిత్యం, శుక్రవారం నోబెల్ శాంతిబహుమతి 14న అర్థశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లు ఉంటాయి. స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త, ఇంజనీర్ వ్యాపారవేత్త ఆల్ఫ్రెడ్ నోబెల్పేరిట ప్రపంచంలోని వివిధరంగాల్లో విశేష సేవలందించినవారికి ఈ అవార్డులుప్రధానం చేస్తున్నారు. 1896లో ఆల్ఫ్రెడ్‌నోబెల్ మరణించగా 1901నుంచి ఆయన ట్రస్టుద్వారా ఈ అవార్డులను ఏటా ప్రధానంచేస్తున్నారు. అవార్డు గ్రహీతలకు 11 లక్షల స్వీడిష్‌కోనార్లు అంటే పదిలక్షల డాలర్ల నగదు అందుతుంది. డిసెంబరు 10న నిర్వహించే కార్యక్రమంలోనే విజేతలకు అవార్డులు పంపిణీచేస్తారు. గత ఏడాది కెమిస్ట్రీలో ముగ్గురికి అందచేశారు. క్వాంటం డాట్లపై చేసినకృషికి ముగ్గురికి అవార్డులు వచ్చాయి. ప్రకాశవంతమైన రంగుల కాంతిని విడుదలచేసే కొన్ని నానోమీటర్ల వ్యాసం కలిగిన చిన్న కణాలు, రోజువారీ జీవితంలో ఎలక్ట్రానిక్స్, మెడికల్ ఇమేజింగ్ వంటి వాటి అప్లికేషన్లపై ముగ్గురుశాస్త్రవేత్తలు చేసిన పరిశోధనలకుగాను ఈ అవార్డులు లభించాయి.

# జమిలి ఎన్నికలు సబబే

>> సిఎం మాట్లాడుతూ తిరుమల శ్రీవారి తరువాత రెండో అతిపెద్ద దేవాలయం విజయవాడ కనకదుర్గమ్మ, దుర్గమ్మను తలుచుకుని పూజ చేసినా విజయానికి ఢోకా ఉండదనేదిభక్తుల నమ్మకం. దేవాలయాల్లో పవిత్రతను ఆధ్యాత్మిక స్ఫూర్తిని పెంచే బాధ్యత అందరిపైనా ఉంది. వినూత్నంగా ఈ ఏడాది సేవా కమిటీ సభ్యులను నియమించి భక్తులకు సేవలు అందించేలా చేశాం. దేవాలయాలకు వచ్చే ప్రతి వ్యక్తి నమ్మకంతో వస్తే జీవితం సార్ధకం అవుతుంది అన్నారు. రాబోయే రోజుల్లో ఆలయాలకు ఆదాయం వీవీఐపీల కంటే పేద ప్రజలే ధ్యేయంగా భక్తుల మనోభావాలకు అనుగుణంగా పాలకమండలి నిర్ణయాలు ఉంటాయి. దేవాలయాల సాంప్రదాయాల చట్టాలను ఆనవాయితీలను గౌరవిస్తాం. ప్రతి దేవాలయానికి మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తాం అని సిఎం అన్నారు. రాష్ట్రం వచ్చే దశాబ్దంలో అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి సాధించడం ఖాయమన్నారు.
గత అయిదేళ్లలో అందరికంటే ఎక్కువ ఇబ్బంది పడింది తానేనని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. 53 రోజులు జైల్లో ఉన్నది తానేనన్నారు. తనని చంపాలని చూసారనే ప్రచారం జరిగిందన్నారు. తాను ఉన్న జైలుపై డ్రోన్లు కూడా ఎగుర వేసారన్నారు. తన ప్రతి కదలికను గమనించడానికి జైలు గదిలో సిసి కెమెరా కూడా పెట్టారన్నారు. కనీసం దోమ తెర ఇవ్వకపోగా, దోమలు కుడుతుంటే కనీసం దోమ తెర లేకపోవడంతో ఎంతో ఇబ్బంది పడ్డానన్నారు. ఇంత అనుభవించిన తాను బయటకు రాగానే ముందు కక్ష తీర్చుకోవాలి కదా అన్నారు. తనది ఆ స్వభావం కాదన్నారు. గత అయిదేళ్ల బాధలు పడిన వారి సంగతులన్నీ తనకు తెలుసునన్నారు. అన్యాయంగా వారిపై తప్పుడు కేసులు పెట్టారన్నారు. తప్పులు చేసిన వారిని తమ ప్రభుత్వం కచ్చితంగా శిక్షిస్తుందన్నారు. మద్యం వ్యవహారంలో జోక్యం చేసుకునే మంత్రులు, ప్రజా ప్రతినిధులను, కార్యకర్తలను సహించనన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్, మంత్రులు కొల్లు రవీంద్ర ,ఆనం రామనారాయణరెడ్డి, విజయవాడ పశ్చిమ ఎంఎల్ఏ యలమంచిలి సత్యనారాయణ (చౌదరి)పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని సాగునీటి సంఘాలకు
# 16న నోటిఫికేషన్ విడుదల

**విజయవాడ, అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని సాగునీటి సంఘాలకు ఈ నెల 16న నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు ఏపి ఇరిగేషన్‌శాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. 6219 సాగునీటి సంఘాలు, 252 డిస్ట్రిబ్యూటరీలు, 56 ప్రాజెక్టుక కమిటీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సాగునీటి సంఘాల ఎన్నికలపై కలెక్టర్లు, చీఫ్ ఇంజనీర్లు, ఎస్ఈలతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి మాట్లాడారు. కొత్త జిల్లాల ప్రకారమే సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్,ఇంజనీర్ ఇన్‌చీఫ్ ఎం.వెంకటే శ్వరరావు కూడా కమిషనర్ రామసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# దరఖాస్తులు

>> వరకు మద్యం షాపుల దరఖాస్తుల గడువును పెంచినట్లు అబ్కారీ శాఖ సంచాలకులు నిషాంత్ కుమార్ తెలిపారు. మద్యం షాపుల కోసం నిర్దేశించిన దరఖాస్తుల సమ ర్పణ గడువును అక్టోబరు 11 వరకు పొడిగించినట్లు అబ్కారీ శాఖ సంచాలకులు నిషాంత్ కుమార్ తెలిపారు. ఆన్‌లైన్‌తో సహా అన్ని విధానాలలో దరఖాస్తులకు అదే రోజు సాయంత్రం 7 గంటల వరకు అవకాశం ఉంటుంద న్నారు. అక్టోబరు 12,13 తేదీలలో దరఖాస్తుల పరిశీలన పూర్తిచేసి, 14వ తేదీన ఆయాజిల్లాలలో కలెక్టర్ల పర్యవేక్షణలో మద్యం షాపుల కోసం లాటరీతీస్తారని వివరించారు. అదే రోజు కేటాయింపు ప్రక్రియను పూర్తిచేస్తామని అక్టోబరు 16వ తేదీ నుంచి నూతన మద్యం విధానాన్ని అనుసరించి ప్రైవేటుమద్యం షాపులు అందుబాటులోకి వస్తాయని నిషాంత్ కుమార్ పేర్కొన్నారు.

# నేడు కేబినెట్ భేటీ
## కీలక అంశాలపై చర్చ

**విజయవాడ,అక్టోబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి సచివాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు సిఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర క్యాబినెట్ సమావేశం జరుగనుంది. ఈ భేటీలో పలు కీలక ప్రతిపాదనలపై చర్చించనున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రుణాల రీ షెడ్యూల్‌లో స్టాంపు డ్యూటీ,రిజిస్ట్రేషన్ ఫీజుల మినిహాయింపుపై కేబినెట్ నిర్ణయించే అవకాశం ఉంది. చెత్త పన్ను రద్దు ప్రతిపాదనపై చర్చించి రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోనుంది. 13 కొత్త మున్సిపాలిటీల్లో 190 కొత్త పోస్టుల భర్తీ ప్రతిపాదనపై కేబినెట్ చర్చించనుంది. రాష్ట్రంలోని వివిధ దేవాలయాలకు పాలక మండళ్ల నియామకంలో చట్ట సవరణకు కేబినెట్ ముందుకు ప్రతిపాదన రానుంది. దేవాలయాల పాలక మండలిని 15 మంది నుండి 17 మందికి పెంచే ప్రతిపాదప పైనా క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. పాలక మండళ్లలో ఇద్దరు బ్రాహ్మణులను సభ్యులుగా నియమించే అంశంపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. దేవాలయాల్లో చైర్మన్ సహా 17 మంది పాలక మండలి సభ్యుల నియామ కానికి గ్రీన్ సిగ్నల్‌ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 5 లక్షల కంటే ఎక్కు ఆదాయం ఉన్న 1200 పైగా దేవాలయాల్లో ఈ నియామకాలు చేపట్టాలని ప్రభుత్వ యోచిస్తోంది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 09/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 007204
2nd Prize Rs.7000/- 12812
3rd Prize Rs.3500/-
00736 07864 19592 39164 41349
44373 47743 62474 75663 99080
4th Prize Rs.200/-
0421 1435 1706 1830 2102
3803 6593 6758 7604 7664
5th Prize Rs.100/-
0224 1732 2256 3866 4255
5646 6700 7003 9484 9675
6th Prize Rs.50/-
0165 2051 3604 4886 6644 8367
0169 2260 3824 5036 6664 8569
0469 2324 4045 5071 6689 8744
0512 2338 4116 5231 6773 8763
0587 2387 4121 5312 6789 9029
0860 2471 4159 5341 6828 9032
0883 2583 4165 5420 6965 9256
1123 2584 4184 5440 6986 9282
1218 2618 4232 5443 6996 9339
1330 2798 4257 5660 7075 9507
1338 3092 4330 5768 7197 9609
1353 3129 4452 5781 7339 9687
1461 3193 4515 5860 7580 9715
1561 3408 4629 6109 7808 9931
1638 3419 4741 6207 7833 9939
1785 3508 4786 6238 7996
2018 3542 4840 6319 8234

SINGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 568067
2nd Prize Rs.7000/- 77992
3rd Prize Rs.3500/-
00307 11988 29961 32570 61936
62710 65497 67627 76295 85316
4th Prize Rs.200/-
0236 2137 3444 6293 6473
7320 7837 8826 9318 9327
5th Prize Rs.100/-
0780 2453 2792 2858 6579
6627 7360 7620 8257 9014
6th Prize Rs.50/-
0338 2833 4386 5401 6900 8408
0975 2895 4491 5471 7094 8572
1063 2929 4580 5486 7126 8676
1119 3015 4635 5763 7266 8737
1487 3249 4674 5788 7299 8850
1514 3293 4728 5974 7317 8851
1518 3312 4842 6119 7357 8993
1685 3482 4874 6188 7368 9105
1729 3508 4927 6465 7428 9150
1809 3783 4968 6563 7581 9210
2049 3831 5068 6588 7679 9480
2123 3844 5085 6625 7720 9547
2129 3849 5087 6644 7742 9760
2136 3985 5148 6677 7784 9878
2153 4155 5180 6807 8103 9927
2468 4232 5189 6837 8253
2815 4284 5341 6894 8330

KUIL SERIES Dr No:15
1st Prize Rs.100000/- 415731
2nd Prize Rs.7000/- 25962
3rd Prize Rs.3500/-
19518 19567 19602 21644 36532
53381 73945 80999 92752 96635
4th Prize Rs.200/-
0729 0744 1093 3805 3838
4599 5543 7950 8086 8805
5th Prize Rs.100/-
0066 0312 2477 4102 5467
5785 6408 8037 8314 8368
6th Prize Rs.50/-
0003 1244 2698 4608 6508 8094
0033 1352 2822 4689 6545 8153
0078 1371 2929 5005 6701 8155
0181 1667 2981 5145 6757 8307
0373 1671 3251 5211 6807 8539
0422 1724 3283 5511 6983 8627
0480 1767 3337 5517 7053 8787
0535 1791 3701 5659 7150 8864
0608 2044 3752 5662 7427 9057
0680 2045 3864 5824 7437 9197
0780 2122 3940 5856 7473 9334
0836 2140 4079 5884 7491 9367
0984 2172 4241 5971 7739 9492
1038 2225 4341 6034 7828 9585
1041 2489 4410 6110 7889 9641
1126 2502 4460 6293 7905
1232 2669 4558 6392 8050

ROSA SERIES Dr No:15
1st Prize Rs.100000/- 182634
2nd Prize Rs.7000/- 95034
3rd Prize Rs.3500/-
05185 25618 25758 35585 63681
64006 68220 79414 87602 92576
4th Prize Rs.200/-
1764 2167 2455 3726 5372
5634 5965 6207 8590 8914
5th Prize Rs.100/-
1776 2306 3129 3929 4514
6808 8174 8205 8373 8467
6th Prize Rs.50/-
0005 2327 3470 4975 6653 8285
0060 2398 3549 5085 6819 8654
0263 2466 3689 5133 6827 8754
0302 2501 3885 5232 6994 9000
0423 2503 3917 5241 7090 9027
0447 2550 4076 5257 7104 9077
0696 2578 4099 5405 7405 9137
0703 2727 4136 5427 7422 9149
0765 2736 4167 5668 7545 9240
0860 2761 4317 5763 7612 9283
0995 2772 4337 5771 7800 9570
1091 2807 4519 5786 8032 9600
1437 2815 4556 5928 8080 9792
1454 3096 4573 6114 8142 9825
1681 3196 4587 6329 8244 9968
1790 3251 4613 6344 8251
1875 3333 4726 6650 8268

DEAR SERIES Dr No:15
1st Prize Rs.100000/- 335116
2nd Prize Rs.7000/- 24911
3rd Prize Rs.3500/-
09772 15271 18551 29475 44946
52905 73544 78801 82506 91533
4th Prize Rs.200/-
1645 3324 3752 4391 6115
6263 6962 7441 8616 9642
5th Prize Rs.100/-
0772 1418 1700 1845 2214
3044 4906 8889 9494 9877
6th Prize Rs.50/-
0250 1507 3317 4241 5980 7684
0258 1525 3363 4288 5986 7875
0290 1591 3380 4320 6021 7901
0347 1602 3446 4338 6022 8085
0373 1634 3500 4432 6473 8345
0748 1816 3581 4546 6548 8348
0795 1942 3696 4563 6649 8386
0851 1970 3823 4568 6688 8539
0853 2042 3848 4684 6698 8647
0940 2736 3871 4805 6963 8995
1064 2786 3980 4860 6986 9197
1175 2862 3985 5160 7047 9336
1228 2904 4004 5387 7065 9631
1306 3100 4054 5465 7253 9699
1313 3183 4119 5593 7314 9930
1407 3272 4163 5858 7349
1448 3314 4190 5867 7415

THANGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 872985
2nd Prize Rs.7000/- 77833
3rd Prize Rs.3500/-
17152 21123 27891 32493 33828
60899 65633 66555 92453 93652
4th Prize Rs.200/-
0535 0848 2064 3858 5407
6009 6706 7695 8613 9187
5th Prize Rs.100/-
0110 0188 0916 0945 1284
1951 2408 3243 5245 9623
6th Prize Rs.50/-
0015 2069 3472 5156 7061 8364
0028 2148 3547 5285 7177 8480
0153 2201 3714 5345 7285 8591
0248 2290 3891 5456 7458 8783
0282 2344 3940 5458 7609 9052
0316 2488 3962 5505 7656 9119
0443 2983 3983 5674 7678 9178
0754 2986 4053 5823 7716 9345
0856 3058 4110 5987 7740 9366
0926 3108 4137 6077 7828 9411
1228 3206 4189 6422 7865 9524
1419 3220 4293 6486 8138 9622
1473 3225 4306 6634 8159 9629
1557 3385 4325 6675 8252 9671
1770 3398 4517 6858 8255 9696
1847 3442 4718 6892 8267
1992 3454 5018 6953 8336

THE GOVERNMENT OF BODOLAND
Results of 09/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 599199
2nd Prize Rs.7000/- 05495
3rd Prize Rs.3500/-
17456 20198 41095 42991 47043
56520 64731 64877 79046 92344
4th Prize Rs.200/-
0044 0379 0817 3386 4499
4799 5999 6322 8071 9275
5th Prize Rs.100/-
0251 0511 3786 4051 5875
7723 7979 8449 8967 8970
6th Prize Rs.50/-
0203 1900 3417 5883 7271 9245
0235 2016 3547 5891 7370 9255
0270 2100 3702 5905 7467 9284
0273 2108 3795 6269 7494 9337
0541 2321 3800 6272 7923 9345
0562 2349 3846 6369 8046 9397
0569 2455 3923 6387 8170 9539
1046 2714 4026 6393 8172 9581
1117 2892 4030 6545 8542 9618
1297 2926 4265 6667 8602 9674
1371 2950 4351 6821 8765 9895
1427 2951 5264 6823 8780 9935
1521 3067 5455 6867 8943 9943
1727 3140 5456 7045 8953 9980
1739 3205 5476 7071 9039 9989
1740 3226 5655 7161 9077
1880 3329 5825 7162 9186

NALLANERAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 671652
2nd Prize Rs.7000/- 64479
3rd Prize Rs.3500/-
00173 15622 28903 34312 39820
50786 52078 54463 55692 98530
4th Prize Rs.200/-
1266 2212 2610 2827 4512
4734 4882 5343 6732 9121
5th Prize Rs.100/-
0109 0210 0439 0727 0800
4777 7976 8559 9005 9958
6th Prize Rs.50/-
0209 1658 2999 4869 6442 8110
0273 1674 3030 4946 6533 8385
0334 1951 3044 4956 6625 8399
0346 1958 3158 5050 6626 8516
0459 1960 3284 5302 6794 8652
0528 2001 3403 5345 6816 8656
0660 2021 3821 5351 6982 8675
0724 2476 3859 5474 6997 8932
1129 2583 3980 5572 7072 8945
1173 2592 3992 5781 7109 9212
1249 2741 4088 5785 7179 9602
1281 2749 4156 5897 7610 9693
1316 2876 4242 5997 7680 9796
1388 2886 4350 6020 7695 9839
1507 2894 4437 6107 7747 9972
1602 2954 4461 6333 7820
1645 2973 4801 6390 7840

KUMARAN SERIES Dr No:15
1st Prize Rs.100000/- 774371
2nd Prize Rs.7000/- 94166
3rd Prize Rs.3500/-
18786 36995 40456 42989 43581
51557 53578 60770 67239 88088
4th Prize Rs.200/-
0323 0947 2805 3254 4826
6258 8266 8694 8948 9999
5th Prize Rs.100/-
0719 0812 0905 2363 3347
5330 6250 8322 8503 8998
6th Prize Rs.50/-
0004 1452 3303 5508 6649 8155
0047 1480 3369 5561 6786 8164
0146 1537 3465 5667 6864 8210
0364 1692 4061 5861 6999 8295
0624 1826 4098 5899 7055 8368
0632 2053 4122 6067 7065 8398
0681 2114 4358 6088 7100 8520
0713 2351 4433 6117 7151 8580
0775 2425 4494 6123 7277 8775
0827 2460 4651 6245 7374 8906
1005 2696 4707 6296 7522 9234
1106 2753 4961 6374 7557 9288
1299 2886 5030 6414 7595 9482
1332 2988 5042 6454 7638 9877
1369 3028 5294 6465 7847 9990
1407 3156 5303 6493 7937
1447 3281 5450 6510 8016

VISHNU SERIES Dr No:15
1st Prize Rs.100000/- 463590
2nd Prize Rs.7000/- 17741
3rd Prize Rs.3500/-
12482 12873 15826 30739 45037
48002 51958 58067 63421 83658
4th Prize Rs.200/-
0070 0184 2049 2340 2615
5882 8424 8444 8790 8879
5th Prize Rs.100/-
0973 1227 1415 2967 6269
6623 6789 7431 8471 8726
6th Prize Rs.50/-
0150 1580 3080 4611 6656 8314
0167 1619 3170 4743 6815 8423
0196 1697 3179 4807 6895 8560
0354 1826 3188 4851 6936 8569
0382 1962 3191 4874 6994 8798
0392 1990 3383 4920 7329 9070
0407 2013 3387 5095 7492 9211
0421 2037 3418 5235 7603 9281
0447 2069 3422 5377 7622 9296
0867 2251 3612 5468 7649 9321
0916 2261 3675 5479 7743 9529
0966 2319 3688 5708 7748 9551
1076 2527 3811 5984 7861 9738
1284 2575 3967 6071 7930 9765
1368 2774 4179 6412 8029 9775
1471 3009 4429 6424 8100
1474 3074 4598 6609 8308

SWARNALAXMI SERIES Dr No:15
1st Prize Rs.100000/- 281927
2nd Prize Rs.7000/- 73544
3rd Prize Rs.3500/-
16849 25704 39797 47824 54023
65912 85730 94672 98641 98804
4th Prize Rs.200/-
1153 1219 3051 3334 3456
4063 5249 7245 8588 8820
5th Prize Rs.100/-
0868 1262 3709 4479 5714
5757 5800 6772 7334 9236
6th Prize Rs.50/-
0018 1425 3092 5372 6641 8317
0168 1724 3737 5488 6748 8341
0304 1930 3758 5725 6870 8653
0440 2307 3963 5751 6876 8660
0449 2351 3967 5836 6967 8822
0506 2356 4012 5869 7098 8924
0599 2463 4135 5870 7130 9148
0687 2480 4197 5913 7292 9237
0711 2507 4226 5945 7323 9298
0731 2613 4476 5973 7391 9319
0774 2693 4493 5993 7474 9363
0961 2704 4947 6260 7478 9484
1028 2717 5017 6367 7624 9580
1031 2868 5032 6384 7871 9682
1201 2937 5248 6446 8044 9840
1278 2942 5322 6541 8049
1376 2972 5359 6561 8061

LION SERIES Dr No:15
1st Prize Rs.100000/- 523743
2nd Prize Rs.7000/- 16348
3rd Prize Rs.3500/-
11778 26570 39982 53062 59871
61456 77649 79895 81446 92642
4th Prize Rs.200/-
0873 1315 3680 3802 4371
5913 6208 6564 7166 9305
5th Prize Rs.100/-
0128 1622 2948 3483 6085
6392 7755 7805 8785 8887
6th Prize Rs.50/-
0025 1179 3398 4950 6698 7941
0063 1420 3441 4965 6788 7946
0165 1520 3497 5038 6800 7959
0244 1636 3580 5078 6822 8157
0297 1736 3723 5160 7060 8271
0328 1912 3769 5254 7213 8293
0378 1932 3811 5472 7215 8424
0448 2279 3851 5677 7230 8485
0450 2394 3879 5689 7272 8779
0511 2547 3960 5690 7388 9105
0548 2551 4383 5724 7416 9167
0804 2764 4408 5887 7503 9327
0973 2814 4415 5946 7527 9418
1004 3060 4614 6326 7729 9729
1050 3067 4696 6405 7799 9917
1078 3166 4761 6557 7857
1101 3281 4851 6578 7929

# ఘనంగా ఆరంభం

>> వ్యాయామం 28వ ఎడిషన్ గా ఈ నెల 18 వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. భారతదేశంతో పాటు ఆస్ట్రేలియా, జపాన్, యుఎస్ దేశాలు పాల్గొంటాయని చెప్పారు. భారతదేశం, యూఎస్ మధ్య ద్వైపాక్షిక వ్యాయామంగా 1992 లో మొట్టమొదటి సారిగా నిర్వహించామని తెలిపారు. హార్బర్ వద్ద సముద్రంలో రెండు విభిన్న దశల్లో ఈ వ్యాయామం నిర్వహిస్తున్నామని మలబార్ 2024 ప్రత్యక్ష ఆయుధ కాల్పులు, సంక్లిష్టమైన ఉపరితలం, వాయు నిరోధక,జలాంతర్గామి వ్యతిరేక యుద్ధ కసరత్తులు, ఉమ్మడి విన్యాసాలను చేస్తారని ఆయన వివరించారు. హైటెంపో ఈ వెంట్‌లో డిస్ట్రాయర్‌లు, ఫ్రిగేట్‌లు, కొర్వెట్‌లు, ఫ్లీట్ సపోర్ట్ షిప్‌లతో పాటు లాంగ్‌రేంజ్ మారిటైమ్ పెట్రోల్ ఎయిర్ క్రాఫ్ట్, జెట్ ఎయిర్ క్రాఫ్ట్, ఇంటిగ్రల్ హెలికాప్టర్లు తోపాటు సబ్‌మెరైన్‌లు పాల్గొంటాయని చెప్పారు. ఇతర దేశాలతో మిత్రత్వం తోపాటు లక్ష్యాలను సాధించడానికి కీలకమైన సినర్జీని ఏర్పాటు చేసుకోవడానికి ఈ శిక్షణ ,ఉమ్మడిగా పనిచేసే సామర్థ్యాన్ని మరెంత మెరుగుపరచడానికి ఈ ఉపయోగపడుతుందని తెలిపారు.
ఈ వ్యాయామంలో అన్ని దేశాలను ఒక చోట చేర్చుతోందని భారత ప్రభుత్వ దృక్పథం తోపాటు భద్రత మెరుగుపడుతుందని తెలియ జేశారు. జనరల్ యోసిహిడే యోషిడా, ఛీఫ్ ఆఫ్ స్టాఫ్, జాయింట్ స్టాఫ్, జపాన్ , అడ్మిరల్ స్టీఫెన్ కోహ్లర్, యుఎస్ పసిఫిక్ కమాండర్, వైస్ అడ్మిరల్ కట్సుషి ఒమాచి, జపాన్ సెల్ఫ్ డిఫెన్స్ ఫ్లీట్ కమాండర్ ఆస్ట్రేలియన్ ఫ్లీట్ తోపాటు నావికదళల కమాండర్‌లు పాల్గొన్నారు.

# ఎపిలో కాంగ్రెస్‌ను పటిష్టం చేద్దాం
## రాహుల్ నాయకత్వంలో మళ్లీ మంచి రోజులు:
## తెలంగాణ పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**తిరుపతి,అక్టోబరు 9ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో కాంగ్రెస్‌పార్టీ ప్రభంజనం మళ్లీ ప్రారంభమైందని, యువనేత,ఎంపి రాహుల్‌గాంధీ నాయకత్వంలో పార్టీకి మంచిరోజులు వస్తున్నాయని తెలంగాణ పిసిసి అధ్యక్షుడు బొమ్మన మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లోనూ కాంగ్రెస్ పార్టీ పటిష్టత చేసేందుకు తనవంతు కృషి, సహకారం అందిస్తామని చెప్పారు. కాబోయే దేశ ప్రధాని రాహుల్‌గాంధీ అని, ఆయన ప్రధాని కాకుండా ఎవరూ ఆపలేరని అన్నారు. తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తిరుమల శ్రీవారి దర్శనానంతరం బుధవారం ఉదయం తిరుపతికి చేరుకున్నారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు బాలగురవంబాబు, తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరచిట్టిబాబు,రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్‌రెడ్డి, బిసిసెల్ మాజీరాష్ట్ర ఉపాధ్యక్షుడు బుల్లెట్‌రవి, చిత్తూరుజిల్లా ఎస్సీ విభాగం మాజీ అధ్యక్షుడు చిత్తూరుశివశంకర్, కాంగ్రెస్ పార్టీ బిసి నాయకులు విచ్చేసి గౌడ్‌కు పుష్పగుచ్ఛాలతో అపూర్వస్వాగతం పలికారు. తిరుపతిలోని ఓ హోటల్‌లో జరిగిన తిరుపతి, చిత్తూరుజిల్లాల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశంలో మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడారు. దేశంలో రాహుల్‌గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌పార్టీకి పూర్వప్రభంజనం వస్తుందన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్‌ను అధికారంలోకి రానీవ్వబోమని,అడ్డుకుంటామన్న వాళ్ళు నేడు తమ ఉనికిని చాటుకోలేకపోతున్నారన్నారు. ఎపిలో కూడా కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి ఆహ్వానిస్తే తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కతో కలసి తానుకూడా కృషి చేస్తానన్నారు. పేద,బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అండఅని, లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తిరుపతిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌడ్‌ను దుశ్శాలువతో సత్కరించారు.

# సిహెచ్‌సిలో ఐవి సూదులు కొరత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 9, ప్రభాతవార్త:** రౌతులపూడి సిహెచ్‌సిలో ఐవి సూదులు కొరత ఉన్నాయని, ప్రైవేట్ మెడికల్ షాపులో కొనుక్కుని తెస్తే సెలైన్ బాటిల్స్ పెడతారని వైద్యులు చెబుతున్నారని పలువురు పేషెంట్లు పేర్కొన్నారు. బయట ఒక్కో షాపు వద్ద ఒక్కొక్క రేటుతో అమ్ముతున్నారని వారు వాపోయారు. ప్రభుత్వ ఆసుపత్రి అని వైద్యం కోసం వస్తే ప్రైవేట్‌లో సూదులు కొనుక్కోవాల్సిన పరిస్థితి ఉందని బహిర్గతంగా వెల్లడిస్తున్నారు. సొమ్ములు లేకుండా వస్తే ఐవి కొనుక్కోలేని పరిస్థితితో వెనుదిరగాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఐవి సూది లేకపోతే సెలైన్ పెట్టే పరిస్థితి లేదు. 30 పడకల ఆసుపత్రికి వచ్చే బడ్జెట్ వల్ల కొరత ఉన్నట్లు హాస్పిటల్ సిబ్బంది తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 10-10-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
సప్తమి మ.12.32,
పూర్వాషాఢ తె.5.40
వర్జ్యం : మ.3.01-4.38
దు.ఉ.10.04-10.51 2) మ.2.48-3.35
శుభసమయం: ఉ.7.30-8.15,
సా.6.45-7.20
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** కాంట్రాక్టులు అతికష్టం మీద దక్కించుకొంటారు. రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారికి కొంత అనుకూలంగా వుండును.

**వృషభం:** బంధువుల నుండి శుభవార్తలు అందుకొంటారు. ఆస్తి వ్యవహారాలలో ఎదురైన చికాకులు కొంతవరకు తీరుతాయి.

**మిథునం:** జీవిత భాగస్వామి సహాయ సహకారాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వస్తులాభాలు.

**కర్కాటకం :** కొంతకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలు కొంతవరకు తీరుతాయి.

**సింహం:** ఆస్తి వ్యవహారాలలో ఎదురైన చికాకులు కొంతవరకు తీరుతాయి. వివాహం ఉద్యోగయత్నాలు కలిసివస్తాయి.

**కన్య :** సన్నిహితుల సహాయంతో ముఖ్యమైన వ్యవహారాలు పూర్తిచేస్తారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

**తుల :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారాలు ప్రారంభిస్తారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**ధనుస్సు:** కొత్త కార్యక్రమాలకు, వ్యాపారాలు ప్రారంభిస్తారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**మకరం:** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**కుంభం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. సంతానం సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు.

**మీనం :** మీలోని ప్రతిభకు గుర్తింపు పొందుతారు. ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



మీడియా సమావేశంలో మంత్రులు అనిత, అనగాని, నారాయణ

# ప్రభుత్వం ఇన్ని పనులు చేస్తే జగన్‌కు కనిపించలేదా?

## మంత్రుల మండిపాటు

**విజయవాడ,.అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాపా నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారని మంత్రులు అనిత, అనగాని సత్యప్రసాద్ నారాయణ విమర్శించారు. వరద సాయంపై అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. సుమారు 110 రోజుల పాలనలో ఎన్ని మంచి పనులు చేశామో తెలుసుకోవాలన్నారు. ఇకనైనా బురద రాజకీయాలు మానుకొని చేస్తున్న మంచి పనులు గుర్తించాలన్నారు. జగన్ పార్టీ అనుకూల ప్రచురణ,ప్రసార మాధ్యమాలు తప్పుడు కథనాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని చెప్పారు. పదేపదే దుష్ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. వరద సాయం కింద మొత్తం ఖర్చయింది. రూ.601 కోట్లు. ఆహారానికి రూ.92.5 కోట్లు, తాగునీటికి రూ.11.2 కోట్లు మెడికల్ కేర్‌కు రూ.4.55 కోట్లు పారిశుధ్యానికి రూ.22.56 కోట్లు ఖర్చయింది. ఎన్టీఆర్ జిల్లాల్లో రూ.139.44 కోట్లు ఖర్చు పెట్టాం.

వరదలతో తీవ్రంగా నష్టపోతే ఆదుకోవాల్సిందిపోయి విమర్శలు చేస్తారా? విపత్తు సమయంలో ఒకవైపు వరద, మరోవైపు వర్షపు నీటితో అతులాకుతమైంది. నాలుగు రోజులు నీళ్లఓనే ఉండటం వల్ల తాగునీటి సరఫరా లేదు. యుద్ధ ప్రాతిపదికన నీళ్లు ఇచ్చాం. ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి కాబట్టే సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు మాకు ఆదేశాలిచ్చారు. పాలు బిస్కెట్లు ఇలా అన్నిరకాల వస్తువులు బాధితులకు వెంటనే అందజేశాం. పారిశుద్ధ్య నిర్వహణ కోసం బయట ప్రాంతాల నుంచి 7 వేల మందిని పలిపించాం.

మున్సిపల్ కార్పొరేషన్ నుంచి 3 వేల మంది పనిచేశారు. మొత్తం 10 వేల మంది నిద్రాహారలు మానుకొని రాత్రింబవళ్లు కష్టపడ్డారు. రోడ్లు, ఇళ్లలో పేరుకున్న బురదను ఫైరింజన్ల ద్వారా శుభ్రం చేయించాం. ప్రభుత్వం ఇన్ని పనులు చేస్తే జగన్‌కు కనిపించలేదా? తేనుకూల మాధ్యమాలు ఉన్నాయని నోటి కొచ్చినట్లు అవాస్తవాలు రాస్తే, ప్రసారం చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అని మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో భర్త మృతి

## మరణవార్త తట్టుకోలేక భార్య ఆత్మహత్య

**విజయవాడ,.అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రేమించి వివాహం చేసుకుని జీవితాంతం తోడుగా ఉంటానన్న భర్త రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తట్టుకోలేక భార్య ఆత్మహత్య చేసుకున్న ఘటన విజయవాడలో చోటుచేసుకుంది. కొన్ని గంటల వ్యవధిలోనే భార్యాభర్తలు మృతి చెందడం స్థానికంగా విషాదం నెలకొంది. ఎన్టీఆర్ జిల్లా అయోధ్యనగర్‌కు చెందిన రాచపూడి నాగరాజు (27) ప్రసాదంపాడులో ఒక హోటల్‌లో టిఫిన్ మాస్టర్‌గా పనిచేస్తున్నాడు. ఉష అనే యువతిని ప్రేమించి నాగరాజు వివాహం చేసుకున్నాడు. అప్పటి నుంచి వీరిద్దరూ అయోధ్యనగర్‌లో నివాసం ఉంటున్నారు. ప్రతిరోజు ద్విచక్రవాహనంపై నాగరాజు ప్రసాదంపాడుకు వెళ్లి ఉద్యోగం చేసి తిరిగి వస్తుంటాడు. ఇదే క్రమంగా మంగళవారం తెల్లవారుజామున ద్విచక్రవాహనంపై వెళుతుండగా వేగంగా వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని భార్య ఉషకు సమాచారం అందించారు. కుటుంబసభ్యులతో హుటాహుటిన బయలుదేరి వచ్చిన ఉష తన భర్త రక్తపుమడుగులో విగతజీవిగా పడి ఉండటంతో కన్నీరుమున్నీరుగా విలపించింది. అనంతరం గుణదల పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుచేసి ఉష తన ఇంటికి వెళ్లిపోయింది. పది నిమిషాలలో వస్తానని వెళ్లిన ఉష ఎంతసేపటికీ రాకపోవడంతో ఆమె తల్లి ఆదిలక్ష్మి ఇంటికి వెళ్లింది. అప్పటికీ ఉష ఫ్యానుకు చీరతో ఉరివేసుకుని వేలాడుతూ కనిపించింది. కొనఊపితో ఉన్న ఆమెను వెంటనే స్థానికుల సహాయంతో 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. ఆమెను పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆమె మృతి చెందినట్లు ధ్రువీకరించారు. దంపతులు ఇద్దరూ ఎంతో అన్యోన్యంగా ఉండేవారని స్థానికులు పేర్కొన్నారు. ఒకరిని విడిచి మరొకరు ఉండలేని పరిస్థితి వారిద్దరి మధ్య నెలకొని ఉండేదని ఆ కుటుంబంతో చనువుగా ఉంటే పొరుగువారు తెలిపారు. భర్త లేకపోవడంతో తాను జీవించి ఉండలేనని భావించిన ఉష ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. గుణదల, అజీత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదుచేసి మృతదేహాలను పోస్టుమార్టంకు పంపించారు.

# అవగాహనతో సమష్టి కృషిగా సమన్వయ సేవలు

## - గరుడసేవ విజయవంతంపై అభినందనలు



**తిరుమల,అక్టోబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం లక్షమంది భక్తులు వస్తున్న తిరుమల కొండపై ఒక్కసారిగా 2.50 లక్షలమందికి సేవలుచేయడం టిటిడికి పెద్ద క్లిష్టమైన సమస్యకాదు....ఆపై వార్షిక బ్రహ్మోత్సవాల వేళ .అయితే టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ శ్రీధర్, తిరుపతి జిల్లా ఎస్పీసుబ్బరాయుడు కొత్తవారు కావడం,బ్రహ్మోత్సవాల పై అనుభవం లేకపోయినా తమకున్న నైపుణ్యంతో మంగళవారం రాత్రి జరిగిన అత్యంత విశిష్టమైన దేవుని గరుడసేవరోజు విచ్చేసిన అశేషభక్తులకు నిరంతరాయంగా ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ, టీ ఇతరత్రా ఆహారపదార్థాలు నిరంతరాయంగా పంపిణీచేయడం మాటలు కాదు. ఇదంతా నెలరోజుల క్రిందట నుండే పోలీసు,శ్రీవారిసేవకులు, విజిలెన్స్,టిటిడిలోని అన్ని విభాగాలు సమన్వయం సమిష్టి కృషితోనే సాధ్యమైంది. అత్యంత ప్రధానమైన గరుడవాహనసేవను విజయ వంతం చేసి భక్తులకు సకల సేవలందించిన టిటిడి అధికారులు,సిబ్బంది, పోలీసు, స్కౌట్స్ గైడ్స్, శ్రీవారిసేవకుల సమిష్టి కృష్టిని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి,టిటిడి జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు,టిటిడి సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఇంజనీరింగ్ విభాగం,వైద్యవిభాగం ఉద్యోగుల, సిబ్బంది సేవలను బుధవారం ప్రత్యేకంగా అభినందించారు. గరుడసేవకు భారీసంఖ్యలో భక్తులు తిరుమలకు తరలిరావడం, మాఢవీధుల్లోని గ్యాలరీల్లో దాదాపు 2.10లక్షలమంది భక్తులు వుండటం, చిన్నపాటి కొరత రానీయకుండా సకల సౌకర్యాలు,సేవలందించి భక్తుల మన్ననలు అందుకోవడం విశేషంగా పేర్కొన్నారు. దాదాపు 13,14గంటలు ఏమాత్రం కష్టమనిపించుకోకుండా ఆలయ మాఢవీధుల్లో చలించకుండా కూర్చున్న భక్తులకు ఉదారత భావంతో అన్నివిభాగాలు సేవలందించి భక్తులు ప్రశాంతంగా గరుడసేవను వీక్షించేలా చూశారు. సకల సౌకర్యాలు కల్పించి,భక్తుల ఆనందానికి కృషిచేసిన ,సేవలందించిన ప్రతి ఒక్క ఉద్యోగి, సిబ్బందిని, అన్ని విభాగాలను పేరుపేరునా టిటిడి ఉన్నతాధికారులు అభినందించడం రానున్న బ్రహ్మోత్సవాలకు స్పూర్తిగా నిలుస్తుందని ఉద్యోగులు తెలిపారు.

# కాళరాత్రి అలంకారంలో జ్ఞాన ప్రసూనాంబ

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 20 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పండగలు సంబరాల్ని నింపుతున్నాయి. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో అమ్మవారు జ్ఞాన ప్రసూనాంబ దేవిగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. బుధవారం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జ్ఞాన ప్రసూనాంబ దేవిని కాళరాత్రి అలంకారం నిర్వహించారు.ఈ అలంకారం భక్తుల్ని ఇట్టే ఆకట్టుకునేటట్లు తీర్చి దిద్దారు. ఇక్కడ వెలసిన దేవేరి శివయ్యకోసం తపస్సు చేసి జ్ఞానాన్ని పొందిందికాబట్టి జ్ఞాన ప్రసూనాంబగా వెలసి భక్తుల మనోరధాన్ని తీర్చుతున్నారు. రాహుకాల సమయంలో దేవి ఆలయాలు మహిళా భక్తులతో కిట కిట లాడాయి.కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయానికి వేకువజాము నుంచి భక్తులు బారులు తీరారు. పట్టణ నలుమూలల నుంచి మహిళలు ముత్యాలమ్మగుడివీధి, పిట్టలవారి సందు మార్గంలోంచి కొండపైకి చేరుకున్నారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. పిండిదీపాలను వెలగించారు. అమ్మవారికి విశేష అలంకారాలు జరిపారు. స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆదేశాలతో ఇఒ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ వచ్చిన భక్తులు దర్శనం చేసుకునేందుకు వీలు కల్పించటమే కాకుండా సకల సదుపాయాలు కల్పించాలన్నారు.ఆలయంలోనే కాకుండా అనుబంధంగా కూడా పలు ఆలయాలు వెలసి ఉన్నాయి. ఇక్కడ దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విశేష అలంకారాలు నిర్వహిస్తున్నారు. పోటీలు పడి అలంకారాలు జరుపుతున్నారు. ఆలలయానికి అనుబంధంగా ముత్యాలమ్మ ఆలయం ఏడు గంగమ్మల ఆలయం అలాగే కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయాలు ఉన్నాయి. పూర్వ కాలం నుంచి దసరా ఉత్సవాలంటే కన కాచలంపై వెలసి దుర్గమ్మ ఆలయమే చుట్టుప క్కల గ్రామాల ప్రజలకు గుర్తింపు.ఇక్కడ 9 రోజులపాటు ఉత్సవాలను నిర్వహిస్తారు.

# లోబావిలోని సత్రాల నిర్వహణ అధ్వాన్నం

## - ఇఒ ఆకస్మిక తనిఖీల్లో బయటపడ్డ బాగోతాలు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 9 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో సిబ్బంది పని తీరు అస్తవ్యస్తంగా మారింది.బుధవారం ఆలయ ఇఒ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ ఆలయానికి



అడ్డదిడ్డంగా పడివున్న వస్తువులు, చెట్టు లేని చోట బోర్డు ఉన్న దృశ్యం

సమీపంలోని లోబావిలో వందల కోట్లు వెచ్చించి నిర్మించిన అతిధి గృహాలకు సంబంధించిన నిర్వహణపై ఆయన తీవ్ర అసంతృప్తి చెందారు.దేవస్థానం నుంచి జీతాలు తీసుకుంటూ బాధ్యతగా విధులు నిర్వహించాల్సిన ఉద్యోగులు విధులకు డుమ్మాకొట్టి ఎక్కడున్నారో అంతుతెలియని స్థితి చోటు చేసుకుంది.శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తుల సౌకర్యార్థం లోబావిలో రూ.16కోట్లతో 125 గదులతో గంగా సదన్,కైలాససదన్‌లు నిర్మించారు.అలాగే టిటిడి రూ.5కోట్లతో చక్కటి డార్మెంటరీలతో కూడిన భవనాలు నిర్మించారు. చక్కటి వాతావరణంలో నిర్మించిన అతిధి గృహాలకు సంబంధించి సరైన ప్రచారం లేక కోట్లు వెచ్చించినా భక్తులకు సదుపాయాలు చేకూరటం లేదు. ఇక్కడకు వెళ్ళాలంటే ట్రాన్స్‌పోర్టు సమస్యగా మారింది. అయితే దేవస్థానం అధికారులు ఈ ప్రాంతాన్ని మరో ప్రపంచంలా తీర్చి దిద్దారు. బుధవారం ఆలయ ఇఒ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ ఎవ్వరికి సమాచారం ఇవ్వక స్కూటిలో తానొక్కడే అతిధి గృహాల వద్దకు వెళ్ళారు.అక్కడ పని చేసే సిబ్బంది లేదు. దాంతో ఇఒకు ఎక్కడలేని ఆగ్రహం వచ్చింది.అక్కడ పని చేసే ఉద్యోగులు ఎవరు? అని ఆరా తీసారు. ఇక్కడ నుంచే ఓ మహిళ ఉద్యోగికి సంబంధించి మెసేజ్ పెట్టారు? మేడమ్ ఎక్కడ? అని.సత్రాల నిర్వహణ బాధ్యత ఎవరిది? ఆవరణను చక్కగా తీర్చి దిద్ది చెత్తాచెదారంతో నిండి ఉండటాన్ని గుర్తించారు.ఇక మూడు సంవత్సరాలుగా నిర్లక్ష్యంగా బెడ్స్ పడేసారు. పనికి రాని వస్తువులు అడ్డదిడ్డంగా పడేసి ఉండటాన్ని గుర్తించిన ఇఒ ఇంజనీరింగ్ అధికారులపై కస్సు బుస్సు అన్నారు. వెంటనే వాటిని వేలం వేసి పరిశుభ్రం చేయాలని ఆదేశించారు.అక్కడ నుంచి నక్షత్ర వనానికి వెళ్ళారు.అక్కడ నిర్వహణ పరమ అధ్వాన్నంగా ఉన్నట్లు గుర్తించారు. ఓ చోట బోర్డు ఉంది కానీ చెట్టు లేదు. దాంతో ఆయన ఇక్కడ ఎవరు పని చేస్తున్నారంటూ సిబ్బందిపై చిర్రుబుర్రు లాడారు. దేవస్థానం సొమ్ములు లక్షలలకు లక్షలు జీతాలు తీసుకుంటూ కనీసం చెట్టను కాపాడలేరా? అంటూ ఆవేదన వ్యక్తం చేసారు. అక్కడ నుంచి గోశాలకు వెళ్ళి పరిశీలించారు. అక్కడ నోరులేని జీవాలకు గడ్డి వేసారు.కానీ నీళ్ల పెట్టలేదు? ఇదేమి చోద్యమంటూ ఆయన తీవ్ర మానసిక వేదనకు గురయ్యారు. కాగా సమీపంలోని నందనవనం,హరితాభివృద్ధి అమలు పరిస్తితిని పరిశీలించారు. ఇక్కడ పని చేయాల్సిన సిబ్బంది ఎక్కడంటూ అందుబాటులో ఉన్న వారిని ప్రశ్నల వర్షంలో ముంచెత్తారు. బాధ్యతలు స్వీకరించిన తరువాత ఇఒ ఒక్క క్షణం కార్యాలయంలో కూర్చొటం లేదు.ప్రతిరోజూ ఆకస్మిక తనిఖీలు, పరిశీలనల పేరుతో గడ గడ లాడిస్తున్నారు.ఏ క్షణంలో ఇఒ ఎక్కడ దర్శన మిస్తారో అని దిన దిన గండంగా విధులు నిర్వహిస్తున్నారు. ఐదేళ్ళలో వ్యవస్థ బాగా దారి తప్పింది. లోబావిలో పని చేసే హరితాభివృద్ధి సిబ్బంది అంతా పలుకుబడితో ఆలయంలో తిష్టవేసారు. అక్రమ సంపాదనలకు అలవాటు పడ్డారు. ఇప్పుడు అధికారి ఖచ్చితంగా వ్యవహారించటంతో సిబ్బందికి మింగుడు పడటం లేదు.



# సరస్వతిమాతగా దుర్గాదేవి అభయం

**తిరుపతి,అక్టోబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** ఎంతో పవిత్రమైన దేవీనవరాత్రుల సందర్భంగా నెల్లూరుజిల్లా లింగసముద్రం మండలం మొగలిచెర్ల దత్తాత్రేయమందిరంలో కొలువుదీరిన దుర్గాదేవి బుధవారం సరస్వతిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. చదువుల తల్లి సరస్వతీదేవిగా అలంకరించిన దత్తాత్రేయమందిరం అర్చకులు ఉదయం నుండి సాయంత్రంవరకు ప్రత్యేక పూజలు, నివేదనలు చేశారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ దంపతులు అమ్మవారికి ప్రత్యేకంగా ప్రసాద వితరణ చేసి భక్తులకు పంచి పెట్టారు. నవరాత్రుల్లో అమ్మవారి అనుగ్రహంతో అందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు.


# బ్రాహ్మణుల సంక్షేమానికి పెద్దపీట మంత్రి సవిత



**విజయవాడ అక్టోబరు 9 ప్రభాత వార్త ప్రతినిధి:** బ్రాహ్మణుల సంక్షేమా నికి సీఎం చంద్ర బాబు నేతృత్వం లోని ఎన్డీయే ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని వారిని ఆర్థికంగా ఆదుకోడానికి చర్యలు చేపట్టిందని రాష్ట్ర బీసీ ఈడబ్ల్యూఎస్ సంక్షేమ చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్ సవిత తెలిపారు. బుధవారం ఆమె విజయవాడలోని గొల్లపూడిలో ఉన్న బ్రాహ్మణ కార్పొరేషన్ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె బ్రాహ్మణ కార్పొరేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏయే పథకాలు అమలు చేస్తున్నారు. వాటి వల్ల ఎంతమందికి లబ్ధి కలుగుతుంది అని మంత్రి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేషన్ పరిధిలో ఉన్న భూములు ఆస్తులు పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలు గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ బ్రాహ్మణుల సంక్షేమానికి మొదటి నుంచి సీఎం చంద్రబాబు పెద్దపీట వేస్తున్నారన్నారు. బ్రాహ్మణుల్లో ఉన్న పేదరిక నిర్మూలనకు బ్రాహ్మణ కార్పొరేషన్‌ను 2014లో సీం చంద్రబాబు ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఎండీ ఎం.మహేశ్వరరెడ్డి జీఎం నాగ సాయి. అసిస్టెంట్ కమిషనర్ సుభద్ర తది తరులు పాల్గొన్నారు.

# వెంకన్న దర్శనంతో మనసు సంతోషం

## తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్,



**తిరుమల,అక్టోబర్ 9 ప్రభాతవార ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకుంటే మనసు ఎంతో హాయిగా ఉంటుందని, బ్రహ్మో త్సవాల సమయంలో స్వామి వారి ఆశీస్సులందు కోవడం మరింతగా ఆనందం కలిగిం చిందని పలువురు ప్రముఖులు తెలిపారు. బుధవారం ఉదయం తిరుమలేశుని తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఎంఎల్‌సి శంబీపూర్‌రాజు, సినీనిర్మాత, దర్శకుడు కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి కుటుంబంతో వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శనం చేసుకున్నారు. దర్శనానంతరం అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు ,శ్రీవారి చిత్రపటం అందజేశారు.

# మాగుంట పార్వతమ్మ ఉత్తరక్రియలు



**నెల్లూరు,అక్టోబరు9 ప్రభాతవార్త-విద్య** ఒంగోలు మాజీ పార్లమెంట్ సభ్యులు మాగుంట సుబ్బరామరెడ్డి సతీమణి, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ ఉత్తర క్రియలను బుధవారం నగరంలోని స్థానికి సరస్వతి నగర్‌లోని మాగుంట స్వగృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పుర ప్రముఖులు, రాజకీయ నాయకులు, వ్యాపార వేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని మాగుంట పార్వతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులైన ఎంపీమాగుంట శ్రీనివాసులురెడ్డి, మాగుంట రాఘవరెడ్డిలను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మాగుంట సుబ్బరామిరెడ్డి సతీమణిగా, ఒంగోలు మాజీ ఎంపీగా, కావలి ఎమ్మెల్యేగా తనంకంటూ ప్రత్యేక స్థానాన్ని పార్వతమ్మ సంపాదించుకుందని కొనియాడారు.

# తిరుమల బ్రహ్మోత్సవాలు

## హనుమంతునిపై 'వేంకటాద్రిరాముడు'



**తిరుమల,అక్టోబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** వార్షిక బ్రహ్మోత్సవాలలో ఆరవరోజు బుధవారం ఉదయం ప్రియదాసభక్తుడైన ఆంజనేయుడిపై వేంకటాద్రిరాముడుగా మలయప్ప ఊరేగి భక్తులకు దర్శనమిచ్చాడు. తిరుమలలో జరుగుతున్న దేవదేవుని బ్రహ్మోత్సవాలలో బుధఉదయం నిత్యకైంకార్యలు పూర్తిచేసుకు న్న తరువాత ఆలయం నుండి మలయప్పస్వామిని వాహనమండపం వద్దకు వేంచేపుచేశారు. ఇక్కడ వేదమంత్రో చ్చరణల నడుమ స్వామివారిని హనుమంత వాహనంపై అధిరోహింపజేశారు. కర్పూరహారతు లిచ్చి ఉదయం 8గంటలకు వాహనం ఆలయవ జాధవీధుల్లో ప్రదక్షణగా బయలుదేరింది. స్వామి వారి వాహనముందు భక్తులు ఆదపమొక్కుల వాడా....గోవిందా...వేంకటరమణ గోవిందా అంటూ నామస్మరణలతో తన్మయత్వం పొందారు. హనుమంతుడు భగవత్‌భక్తులలో అగ్రగణ్యుడు. ఆంజనేయుడు వేంకటాద్రిరాముని మూపునవహించి తిరువీధులలో దర్శనమివ్వడం భక్తకోటికి ఆనందంకలిగించింది.అంజనీసుతుడు తనను సేవించే భక్తులకు ఆత్మోన్నతి ప్రసాదిస్తున్నాడు. ఈ వాహనసేవలో పెద్ద జీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ గోపాలకృష్ణారావు, సిఎం పేషీ కార్యదర్శి ఎవి రాజమౌళి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, సివిఎస్ఒ శ్రీధర్, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం,

## 'స్వర్ణ' రథంపై 'శేషాద్రివాసుడు'



**తిరుమల,అక్టోబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలకొండల్లో సప్తగిరుల్లో కొలువైన శ్రీనివాసుడు బుధవారం సాయంత్రం స్వర్ణమయమైన మహోన్నత రథం అధిరోహించి భక్తులను కటాక్షించాడు. తిరుమలలో జరుగుతున్న శ్రీవేంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో ఆరవరోజు బుధవారం సాయంత్రం బంగారుదేవుడు శ్రీదేవిభూదేవిసమేతుడై బంగారురథంపై భక్తులకు దర్శనమిచ్చాడు. సంధ్యా సమయంలో చల్లటిగాలులు వీస్తుండగా స్వర్ణ రథోత్సం ఒక విశిష్టమైన వాహనం. స్వర్ణమయమైన రథం ఆలయం వద్దనుండి బయలుదేరింది. సాయంత్రం 4గంటలకు శ్రీదేవిభూదేవిమలయప్పస్వామివారిని అర్చకులు విశేషాభరణాలతో అలంకరించారు. విశేషించి దాసభక్తుల నృత్యాలు ఆకర్షణీయంగా కనువిందుచేశాయి. ఈ స్వర్ణరథోత్సవంలో కల్యాణకట్టమిరాశీదారులు సమర్పించిన ఒక సువర్ణ ఛత్రాన్ని తొలుత రథంపై అలంకరించారు. భగవంతుడు శైల్య,సుగ్రీవ, మేఘ,పుష్ప, పలహాకా అనే నాలుగు గుర్రాలు పూన్చిన రథమెక్కి విహరించాడు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## 'గజవాహనం' పై గజరాజరక్షకుడు



**తిరుమల,అక్టోబర్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** శక్తివంతమైన గజాన్ని వాహనంగా చేసుకుని గజేంద్రమోక్షకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరుడు బుధవారం ఊరేగాడు. ఏడు కొండల స్వామికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్స వాలలో ఆరవరోజు బుధవారం రాత్రి గజవా హనంపై మలయప్పస్వామి భక్తులకు దర్శన మిచ్చాడు. ఆలయ మాఢవీధుల్లో ప్రదక్షణగా వచ్చి భక్తుల నుండి కర్పూర హారతు లందుకున్నారు. రాజుల పట్టాబిషేక సమయంలో గజాధిష్టితులను చేసి ఊరేగిస్తారు. ఈ వాహన సేవలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరు మామిళ్ళ వెంకయ్య చౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల వేళ దసరా సెలవులతో కొండపై భక్తుల కిటకిట



**తిరుమల,అక్టోబర్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** దసరా సెలవులు...పెరటాసిమాసం ఆపై బ్రహ్మోత్సవాలుతో బుధవారం తిరుమల కొండ భక్తులతో కిటకిటలాడుతోంది. గత వారంరోజులనుండే తిరుమలలోభక్తులరద్దీ విపరీతంగా పెరిగింది. దసరా సెలవులు కొనసాగుతుండటంతోబాటు బ్రహ్మోత్సవాల్లో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అశేషంగా వస్తున్నారు. రద్దీ పెరగడంతో వైకుంఠం-2లో 35కంపార్టుమెంట్లలో నిండిపోయి సర్వదర్శనానికి భక్తులు20గంటలు నిరీక్షిస్తున్నారు. ఆలయం వెలుపల క్యూలైన్లలో భక్తులకు నిరంతరాయంగా శ్రీవారిసేవకులుఅన్నప్రసాదాలు, టీ,మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. సాయంత్రంవరకు 47వేలమంది భక్తులు మహాలఘులో దర్శనం చేసుకున్నారు.

## శ్రీవారి ఆశీస్సులందరిపై కలగాలి

### -హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణ



**తిరుమల,అక్టోబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరిపై కలగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణరావు ,సిఎం పేషీ కార్యదర్శి ఏవి రాజమౌళి తెలిపారు. బుధవారం ఉదయం కుటుంబంతో కలసి వీరు వేర్వేరుగా విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ మహద్వారం వద్ద టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,అర్చకులు స్వాగతం పలికారు. ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి స్వామివారి తీర్థప్రసాదాలు బహుకరించారు. ఆలయంలోపల భక్తిభావంతోనే జస్టీస్ దంపతులు కనిపించారు.టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

వార్త

అన్నీ మన మేలుకోసమే అని తలిస్తే, ఎలాంటి క్లిష్టపరిస్థితి కూడా మనసును కలత పెట్టలేదు.

-జెఫర్సన్

# చిత్తశుద్ధి లేని చట్టాలు దేనికి?

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు చట్టాల మీద చట్టాలు తెస్తున్నా, కఠిన శిక్షలు తప్పవని ప్రకటనలు, హెచ్చరికలు చేస్తున్నా అవేమీ ఆశించిన ఫలితాలు సాధించలేకపోతున్నాయి. ఆటపాటలు, చదువు సంధ్యలతో ఆనందంగా గడపవలసిన లక్షలాది మంది బాలల జీవితాలు కళ్లముందే బుగ్గిపాలు అవుతున్నాయి. పాలకుల మాటలు నీటిమూటలవుతున్నాయి. పాత చట్టాలకు మరింత పదును పెట్టి పకడ్బందీగా సరికొత్త చట్టాలు తీసుకువచ్చామని పాలకులు చెప్పుకుంటున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఏదో ఒక మార్గంలో, రూపంలో ఈవ్యవస్థ కొనసాగుతూనే ఉంది. అన్నింటికన్నా ముఖ్యంగా ఏళ్లతరబడి మగ్గుతున్న బాలకార్మికులను ఈ కూపం నుంచి బయటకు తీసుకువచ్చినా వారికిప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయి. క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ వాస్తవ విషయాలను పరిగణనలోకి తీసుకొని నిర్దిష్ట చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. ఇది అధికారుల అందరికి తెలిసినా కాగితాల మీద ఏదో రాసుకొని కాలం గడుపుతున్నారు. అందుకే చట్టాలు, శిక్షలు కాగితాలకే పరిమితం కావడంతో బాలకార్మిక వ్యవస్థ నిరాటంకంగా కొనసాగుతున్నది. ఇటీవల కాలంలో పెరుగుతున్నదని కూడా చెప్పొచ్చు. ముఖ్యంగా కరోనా సమయంలో దేశవ్యాప్తంగా లక్షలాది మంది బాలబాలికలు పాఠశాలలకు దూరమైపోయారు. తిరిగి వారిని బడిబాట పట్టించేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు ఏవీ ఫలించలేదు. దాదాపు కోటిమందికి పైగా దేశవ్యాప్తంగా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు చదువులకు స్వస్తిచెప్పి కార్మికులుగా మారిపోయారు. నేటికీ అలాగే కొనసాగుతున్నారు. దీంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలనే లక్ష్యం కనుచూపుమేరలోకన్పించడం లేదు. వాస్తవంగా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి అప్పటి ప్రధాని జవహార్‌లాల్‌నెహ్రూ మొదలు రాష్ట్రపతులు రాజేంద్రప్రసాద్,అబ్దుల్‌కలాం తదితరులు ఎందరో బాలల పట్ల అత్యంత ప్రేమాభిమానాలు చూపినవారే. ఈబాలలే భావిభారత పౌరులని, వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆశించినవారే. ఆ దిశలో ఎన్నో కార్యక్రమాలు, మరెన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రోత్సహించినవారే. అంతెందుకు రాజ్యాంగంలోని 24వ అధికరణం బాలకార్మిక వ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. బాలబాలికలను వ్యక్తులు కానీ, సంస్థలు కానీ పనిలో పెట్టుకోకూడదని నిర్దేశిస్తున్నది. రాజ్యాంగంలోని 39 (ఇ)అధికరణం కూడా అదే విషయాన్ని స్పష్టంగా పేర్కొంటున్నది. లేత వయసులో ఉన్న పిల్లలను వారివయసుకు మించిన పనిలో పెట్టకూడదని రాజ్యాంగ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ ఆర్థిక అవసరాల నిమిత్తం పిల్లలను వయసుకు మించిన భారం అప్పగించకూడదని రాజ్యాంగ నిబంధనలు ఘోషిస్తున్నాయి. మరొకపక్క ప్రమాదాలకు అవకాశం ఉన్న పరిశ్రమలు, గనులు వంటి ప్రదేశాల్లో బాలకార్మికులను నియమించరాదని మరొక చట్టాన్ని కూడా తీసుకువచ్చారు. రాజ్యాంగ నిర్దేశాలు, చట్టాలున్నా అంతగా ఫలితం లేకపోవడంతో బాలకార్మిక వ్యవస్థలో మార్పులు లేకపోగా మరింత పెరుగుతుండడంతో 1986లో 13 గుర్తులకు సంబంధించి యాభైఏడు రకాల పన్నులను చిన్నపిల్లలతో చేయించకూడదని మరొక చట్టాన్ని తీసుకువచ్చారు. చట్టానికి విరుద్ధంగా బాలకార్మికులను పనిలో నియమించుకునేవారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరికలు జారీచేశారు. అయినా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. 1994లో ఈ విషయంలో ఆందోళన చెందిన కేంద్రప్రభుత్వం ముఖ్యంగా అప్పటి ప్రధాని పివి నరసింహారావు పటిష్టమైన చర్యలకు ఆదేశించారు. రెండువేల నాటికి బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించగలమని ప్రకటించారు. అది కూడా కాగితాలకే పరిమితమయ్యాయి. రోజురోజుకు పెరిగిపోతున్న బాలకార్మికుల సంఖ్యను, పరిస్థితులను చూసి ఆందోళన చెందిన అత్యున్నత న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది. దీనితో కేంద్రప్రభుత్వం ఉన్నచట్టాలతో బాలకార్మిక వ్యవస్థ నిషేధాన్ని పకడ్బందీగా అమలుచేయడం సాధ్యం కాదని భావించి కొత్తచట్టాన్ని అమలులోకి తీసుకువచ్చారు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా ఇళ్లలో పనిచేస్తున్న లక్షలాది మంది బాలకార్మికుల భవిష్యత్తుకు భరోసా కల్పించింది. వారికి అక్షరాలు నేర్పించి చైతన్యవంతులను చేయాలనే దిశలో నడుం బిగించింది. ఈచట్టం ప్రకారం ఇళ్లలోనూ, హోటళ్లలో, రెస్టారెంట్లు, బారులు తదితర చోట పనిచేసే బాలకార్మికులందరికి విముక్తి కలిగించి ప్రత్యామ్నాయం చూపాలని నిర్దేశించారు. ఇందుకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని చట్టానికి వ్యతిరేకంగా బాలలను పనిలో నియమించుకున్నవారిపై క్రిమినల్ కేసులు పెట్టి జైలు శిక్ష కూడా విధించే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు ప్రకటించారు. అప్పట్లో హడావుడి, హంగామా చూసి కొంత మార్పు వస్తుందని ఆశించారు. ఇళ్లల్లో, హోటళ్ల తదితర వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో పనిచేస్తున్న బాలకార్మికులను బయటకు తీసుకువచ్చి వారికి విముక్తి కల్పిస్తున్నట్లు ప్రకటించారు. కానీ ప్రత్యామ్నాయం చూపించడంలో విఫలం కావడంతో తిరిగివారు పాతబాటే పట్టారు. రానురాను బాలకార్మిక వ్యవస్థ పెరుగుతున్నదనే చెప్పొచ్చు. ఇందుకు మూలకారణం ఆ కుటుంబాలను పట్టిపీడిస్తున్న దారిద్ర్యమే. ఆ కోణంలో ఆలోచిస్తే కొంతలో కొంతవరకైనా సమస్యకు పరిష్కారం లభిస్తుంది. అంతేకానీ మూలాలను వదిలి చట్టాలు తెచ్చుకుంటూ ప్రకటనలు చేయడమంటే మనలను మనం మోసం చేసుకోవడమే.

దిగజారడం ప్రారంభించనేకూడదు. ఒక్కసారి దిగజారితే ఇక దానికంతే ఉండదు.

హెచ్.లాంగ్‌ఫెలో



జీవితానికి అర్థం తెలుసుకుంటే మానసిక అశాంతి ఉండదు. కాంతి ప్రవేశిస్తే చీకటి నశించినట్లే.

మార్షల్



## ప్రజావాక్కు



### గుర్తింపు ఇవ్వాలి

సింగరేణి సంస్థలో పారిశ్రామిక సంబంధాలు, కార్మికుల అశాంతిని దూరం చేసేందుకు మొట్టమొదటి సారిగా 1998 గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికలు నిర్వహించింది. అప్పటి నుంచి నేటివరకు ఆరుసార్లు ఎన్నికలు జరిగాయి. మూడుసార్లు ఎఐటీయూసి,ఒకసారి ఐఎన్టీయుసి, రెండు సార్లు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గెలిచింది. ఏడవసారి గత సంవత్సరం డిసెంబర్ 27న జరిగిన ఎన్నికల్లో ఏఐటీయూసి మెజారిటీ ఓట్లతో, ఐఎన్టీయుసి ఆరు డివిజన్లలో గెలిచింది. కానీ గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఎనిమిది నెలల గడిచినను అటు కేంద్రకార్మిక శాఖ,సింగరేణి యాజమాన్యం తర్జనభర్జనలు చేస్తూ కాలయాపన చేశారు. చిట్టచివరకు మొన్న గుర్తింపు పత్రాలను కేంద్ర కార్మికశాఖ అధికారుల సమక్షంలో ఇచ్చారు.

-ఎ.వేణు మాధవ్, హైదరాబాద్

### గ్రామాలను అభివృద్ధి చేయాలి

అనంతపురం జిల్లాలోని ఉరవకొండ అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఇక్కడ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉన్నది. ఇక్కడ ఉన్న అరబిక్ హైస్కూల్ ప్రాంగణం పూర్తిగా అపరిశుభ్రంగా తయారైంది. ఈ పరిసర ప్రాంతమంతా కుక్కలు, పందుల ఆవాస కేంద్రంగా మారింది. దశబ్దం గడుసుతన్నా ఉరవకొండ అభివృద్ధి మాత్రం శూన్యం. ఈ ప్రాంత శాసనసభ్యుడు ఇక్కడ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి. ఊరిని పరిశుభ్రంగా మార్చాలి. పర్యాటకంగా కూడా ఈ ప్రాంతాన్నిఅభివృద్ధి చేయాలి. ఈ ఊరికి పలు ప్రాంతాల నుంచి విరివిగా బస్సులను నడపాలి.

-సాగర్, ఉరవకొండ

### విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు సరఫరా చేయాలి

తెలంగాణ రాష్ట్రంలోనిఎస్సీ,ఎస్టీ బిసి మైనారిటీ వికలాంగుల సంక్షేమ శాఖ బాలికల గురుకులాల, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు గురుకులాలలో, హాస్టల్లో తినడానికి నాణ్యమైన ప్లేట్లు, గ్లాసులు సరఫరా చేయాలి. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మధ్యాహ్నం భోజనంచేయడానికి గాను ప్రభుత్వం ప్రతి విద్యార్థికి, టీచింగ్ స్టాఫ్ అందరికీ ప్లేట్‌లు, గ్లాసులు సరఫరా చేయాలి. స్వచ్ఛంద సంస్థల సహకారం కూడా తీసువాలి.

-ఆర్. రవీందర్, జనగాం

### ఆసరాగా ఆయుష్మాన్ భారత్

డెబ్భైయేళ్లు ఆ పైబడిన వృద్ధుల ఆరోగ్య సంక్షేమానికి పెద్దపీట వేస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆదాయంతో నిమిత్తం లేకుండా వృద్ధులందరికి ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్యయోజన కింద రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య బీమాకు కేంద్ర కేబినెట్ అంగీకారం తెలిపింది. అర్హులైన లబ్ధిదారులకు త్వరలో కొత్త కార్డులు మంజూరు చేసారు. వృద్ధులు ప్రైవేట్ ఆరోగ్య బీమా పాలసీలు, ఈఎస్ఐ పథకంలో ఉన్నా ఈ పథకంవర్తిస్తుంది. వృద్ధులకు రక్తపోటు, మధుమేహం, కీళ్ల నొప్పులు, మతిమరుపు సమస్యలు సాధారణం.ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్సకు దూరంగా ఉంటున్న ఎందరో వృద్ధులకు ఈ పథకం అండగా నిలవనుంది. ఈ పథకం ప్రభుత్వ రంగంలో అమలవుతున్న అతిపెద్ద ఆరోగ్యబీమా పథకమని కేంద్రం తెలిపింది. ఈ పథకం అమలులో జాప్యం తగదు.

-సి. చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

### శాపంగా మారిన హైడ్రా

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం హైడ్రాపేరుతో పేదల ఇండ్లు కూల్చడం అన్యాయం. వారు రూపాయి రూపాయి పోగు చేసుకున్న డబ్బుతో ఇల్లు నిర్మించుకుంటే, మరికొందరు అప్పులు చేసి ఇల్లు నిర్మించుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చడం సరైన నిర్ణయం కాదు. ఇండ్లు కూల్చి వారికి పునరావాసం కల్పించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. బడాబాబులకు నోటీసులు ఇస్తున్నారు. పేదలవి మాత్రం నోటీసులు ఇవ్వకుండా కూల్చుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఇండ్లు కోల్పోయిన వారిని ఆదుకోవాలి. ఏ ప్రభుత్వమైన పేదల సంక్షేమానికి కృషి చేయాలి.

-ఎం. సురేష్, నాగర్‌కర్నూల్‌జిల్లా

### బదలీలపై షరతులు తగవు

ఎపి రాష్ట్రంలో సచివాలయం, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని కార్యదర్శులుతమజిల్లాలో తమ అభ్యర్థన బదలీలను సమర్పించడానికి అనుమతించబడ్డాయి. అయితే చాలా జిల్లాల్లో వాయిదా వేయబడినట్లుగా కాకుండా తక్షణ సహాయ ఏర్పాట్లు అవసరం. అయితే అలాంటి సిబ్బందిలో చాలా మంది తమ స్థానిక జిల్లాలకు దూరంగా తమ ఎంపిక చేసిన ప్రదేశాలలో ప్రాధాన్యతాక్రమంలో బదలీల కోసం ప్రత్యేక కారణాలతో ఒంటరిగా ఉంటున్నారు. కాబట్టి అంతర్‌జిల్లా బదలీలను కూడా అనుమతిం నట్లయితే అది వారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

-టి. యోగి, నల్గొండ జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ప్రజాస్వామ్య పటిష్టతకు దామాషా ఎన్నికలే పరిష్కారం!

***జమిలి ఎన్నికల వల్ల పలు సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశముంది. పార్లమెంట్ లేదా అసెంబ్లీకి ఎన్నికైన ప్రజాప్రతినిధి వెంటనే మరణిస్తే ఏమి చేస్తారు? అధికార పార్టీ మధ్యలో మెజారిటీ కోల్పోయి ప్రభుత్వం కూలిపోతే ప్రత్యామ్నాయమేమిటి? అటువంటి ప్రత్యామ్నాయం ప్రజాస్వామ్యయుతమవుతుందా? రాజ్యాంగ బద్ధమవుతుందా? 2026, 2027లో జరగాల్సిన కొన్ని రాష్ట్రాల అసెంబ్లీల భవితవ్యం ఏమిటి? మనదేశ ప్రజాస్వామ్య పటిష్టతకు అవసరమైన పరిష్కారాలను అన్ని రాజకీయ పార్టీలు కలసికట్టుగా ఆలోచించి అందుకు తగిన కార్యాచరణ రూపొందించి దానికి చట్టబద్ధత కల్పించాలి. ఎన్నికల సంస్కరణలను తక్షణమే చేపట్టి దామాషా ఎన్నికల పద్ధతిని ప్రవేశపెట్టాలి.***



వి.వి.కె.సురేష్

ఏ ప్రజాస్వామ్యంలోనైనా ఎన్నికలను ప్రజలు ఒక పెద్ద పండుగగా భావిస్తారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ విశిష్టమైనది, అత్యంత విలక్షణమైనది. కోట్లాదిమంది ఓటర్లు తమకున్నఅత్యంత విలువైన,రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన ఓటుహక్కును వినియోగించుకునే గొప్ప సందర్భమది. అనేక వైఫల్యాలు, వ్యవస్థాగత లోపాలున్నప్పటికీ మన పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచ దేశాల ప్రశంసలనందుకుంది. ఒకే దేశం, ఒకే సంస్కృతి,ఒకే పన్ను అంటూ నిరంతరం ప్రచారం చేసే అధికార బి.జె.పి. ఇప్పుడు ఒకే ఎన్నిక నినాదంతో జమిలి ఎన్నికలకు సన్నద్ధమవుతోంది. బి.జె.పి. తన ఎన్నికల ప్రణాళికలో కూడా ఈ అంశాన్ని పేర్కొన్నది. కేంద్ర మంత్రివర్గం ఇటీవల జమిలి ఎన్నికలకు ఆమోదాన్ని తెలిపింది. దేశంలో సవివరమైన చర్చలు జరగకుండానే మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పడిన ఉన్నతస్థాయి కమిటీ చేసిన సూచనలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. జమిలి ఎన్నికలను పూర్తిగా సమర్థించేవారే కమిటీలో ఉన్నప్పుడు అది నిపుణుల కమిటీ ఎలా అవుతుంది? మొదటి దశలో లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు, రెండవ దశలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి సగానికి పైగా రాష్ట్రాల శాసనసభలు తమ అంగీకారం తెలియజేయాలి. జమిలి ఎన్నికలు ఆచరణ సాధ్యంకాదని, అధికార కేంద్రీకరణకు మార్గాన్ని సుగమం చేయటమేనని, మనదేశ సమాఖ్య వ్యవస్థ, రాజ్యాంగమౌలిక సూత్రాలపైన దాడి చేయటమేనని ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఈ అంశంపై దేశవ్యాప్తంగా తీవ్రమైన చర్చ జరుగుతోంది. దేశంలో తరచూ ఎక్కడోక్కడ జరుగుతున్న ఎన్నికల వల్ల అభివృద్ధికి ఆటంకమేర్పడుతుందనేది ఒక అభిప్రాయం. ప్రపంచంలోనే మన ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతోందని, దీనికి మన జి.డి.పి. గణాంకాలే రుజువని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు. కోట్లాదిమందిని పేదరికం నుండి బయటపడేశామని, అనేక అభివృద్ధి పథకాలు అమలు చేయటం వల్లనే ఇది సాధ్యపడిందని పదే పదే ప్రధానమంత్రి స్వయంగా అంటున్నారు. ఐదు ట్రిలియన్ డాలర్ల జి.డి.పి.తో త్వరలో అమెరికా, చైనాతర్వాతమూడవ స్థానంలోకి మన ఆర్థిక వ్యవస్థ చేరుకుంటుందని కేంద్ర ఆర్థికమంత్రి తన బడ్జెట్ ప్రసంగంలోనూ చెప్పారు. దేశ ఆర్థిక ప్రగతికి సంబంధించిన గణాంకాలతో ప్రతిపక్షాలతో పాటు అనేకమంది ఆర్థికవేత్తలు కూడా విభేదిస్తున్నారు. అది వేరే రకమైన చర్చ. మరి ప్రభుత్వం చెబుతున్న లెక్కలు నిజంగా సరైనవనుకుంటే అభివృద్ధికి తరచూ జరిగే ఎన్నికలు ఎలా ఆటంకమవుతాయి? జమిలి ఎన్నికల ప్రస్తావన దేశం ముందున్న మౌలిక సవాళ్ల నుంచి ప్రక్కదారి పట్టించేందుకే అన్న చందాన ఉంది. కోట్లాదిమంది ప్రజల కొనుగోలు శక్తి పడిపోయింది. దేశంలో ఉపాధి కొరత చరిత్రలో ఎన్నడూ లేని స్థాయికి చేరుకుంది. అధిక ధరలు ప్రజల ఆదాయాల్ని హరిస్తున్నాయి. విద్య,ఆరోగ్యం ఖర్చులు పెనుభారమయ్యాయి. తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించక దేశ రైతాంగం అల్లాడుతున్నారు. రోడ్లపైకి కుటుంబాలతో వచ్చి అన్నదాతలు దీర్ఘకాలంగా పోరాడుతున్నారు. జి.ఎస్.టి. భారం వల్ల చిన్న, మధ్యతరహా పరిశ్రమలు లక్షల సంఖ్యలో మూతపడుతున్నాయి. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సి.ఎం.ఐ.ఇ.) నివేదిక ఉపాధి సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. సాఫ్ట్‌వేర్ రంగంలోను ఉపాధి పరిస్థితి క్లిష్టతరంగా మారింది. పలు కంపెనీలు ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఉద్యోగుల వేతనాలను నియంత్రిస్తున్నాయి. ముఖ్యమైన ఇటువంటి సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాల్సి ఉంది. అందువల్ల అభివృద్ధికి తీవ్రఅవరోధం లేదా అసలు కారణం స్పష్టమైన ఆర్థిక విధానాల నమూనా కొరవడటమే కాని, ఎన్నికలు ఎంతమాత్రం కాదు. ఇక రెండవ వాదన జమిలి ఎన్నికల ప్రభుత్వ ఖర్చు



తగ్గిపోతుందని. ఈ వాదనను సరిగ్గా విశేషిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. 2023-24 సంవత్సరానికి ఎన్నికల కోసం కేంద్రం కేటాయించింది కేవలం రూ. 466 కోట్లుమాత్రమే. పైగా అది ఎన్నికల సంవత్సరం కాబట్టి. అదే 2022-23 సంవత్సరానికి కేటాయించినది రూ. 320కోట్లు మాత్రమే. రాష్ట్రాలు కూడా ఎన్నికల ఖర్చును భరిస్తాయి. అసలు దేశంలోని శతకోటీశ్వరులు, సంపన్నులపై 0.01 శాతంఅదనంగా పన్ను విధిస్తే ఎన్నికల ఖర్చుతోపాటు ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయం సమకూరుతుంది. నేటికీ కోట్లాదిమంది పేదలున్న దేశంలో ఎన్నికల నిర్వహణ కోసం ప్రభుత్వం చేసే ఖర్చువల్ల ప్రజలకు అనేక రూపాల్లో మేలు చేకూరుతుంది. జమిలి ఎన్నికల వల్ల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి పెద్ద సంఖ్యలో ఇ.వి.ఎం.లను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. లక్షలాదిమంది ఎన్నికల సిబ్బందిని, రక్షణ సిబ్బందిని కేటాయించాలి. వారి శిక్షణకోసం కూడా ఖర్చు పెట్టాలి. అందువల్ల ఖర్చు విషయంలో ప్రభుత్వం చేస్తున్న వాదనలు వాస్తవ విరుద్ధంగా ఉన్నాయి. ఎన్నికలు తరచూ జరగటం వల్ల ఇప్పటి వరకు విధానపర నిర్ణయాలు చేయటంలో ఏనాడూ ఆటంకమేర్పడలేదు. ప్రజల ప్రయోజనాలకు, వారి స్వేచ్ఛకు జమిలి ఎన్నికలు విఘాతమే. ప్రభుత్వాల దూకుడుకు, ప్రజావ్యతిరేక నిర్ణయాలకు కళ్లెం వేసేది ప్రజలు మాత్రమే. మధ్యమధ్యలో జరిగే ఎన్నికల వల్ల అధికారంలో ఉన్న వారికి చెక్‌పెట్టి నియంత్రించేది ప్రజలే. మొత్తం అన్ని ఎన్నికలు ఒకేసారి జరిగితే ప్రజలు తమ స్వేచ్ఛను కోల్పోవటమే. పైగా బడా కార్పొరేట్ వర్గాల దోపిడీకి ఐదేళ్ల పాటు స్వేచ్ఛనివ్వటమే. సామాన్యులకు మాత్రం ఇక్కట్లు తప్పవు. జమిలి ఎన్నికల వల్ల పలు సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశముంది. పార్లమెంట్ లేదా అసెంబ్లీకి ఎన్నికైన ప్రజాప్రతినిధి వెంటనే మరణిస్తే ఏమి చేస్తారు? అధికార పార్టీ మధ్యలో మెజారిటీ కోల్పోయి ప్రభుత్వం కూలిపోతే ప్రత్యామ్నాయమేమిటి? అటువంటి ప్రత్యామ్నాయం ప్రజాస్వామ్యయుతమవుతుందా? రాజ్యాంగబద్ధమవుతుందా? 2026, 2027లో జరగాల్సిన కొన్ని రాష్ట్రాల అసెంబ్లీల భవితవ్యం ఏమిటి? మనదేశ ప్రజాస్వామ్య పటిష్టతకు అవసరమైన పరిష్కారాలను అన్ని రాజకీయ పార్టీలు కలసికట్టుగా ఆలోచించి అందుకు తగిన కార్యాచరణ రూపొందించి దానికి చట్టబద్ధత కల్పించాలి. ఎన్నికల సంస్కరణలను తక్షణమే చేపట్టి దామాషా ఎన్నికలపద్ధతిని ప్రవేశపెట్టాలి. పార్టీల మ్యానిఫెస్టోలను, వారి విధానాలను సమగ్రంగా విశ్లేషించుకుని రాజకీయ పార్టీలకు ప్రజలు ఓటు వేయటం న్యాయసమ్మతమైన, ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్య ప్రక్రియ.ప్రస్తుత పద్ధతిలో రాజకీయ పార్టీలకు లభించిన ఓట్లశాతం, ఆయా పార్టీలు గెలిచిన సీట్లకు ఉన్న తేడా అసంబద్ధంగా ఉంటోంది. ఎన్నో సందర్భాల్లో ఇది రుజువైంది. అనేక దేశాల్లో దామాషా ఎన్నికల విధానం అమలవుతోంది. పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని తక్షణమే మార్చాలి. 10వ షెడ్యూల్‌ను సవరించి 1985లో ఫిరాయింపుల చట్టాన్ని చేశారు.దాదాపు ప్రధాన రాజకీయ పార్టీలన్నీ అవకాశవాదంగా మారిపోయాయి. ఎలాగో పార్టీ టికెట్ దక్కించుకుని ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలోకి అకస్మాత్తుగా జొరబడటం, కనీస విలువలను పాటించకపోవటం నేటి రాజకీయ వ్యవస్థలో నున్న పెద్ద బలహీనత. పార్టీ కోసం దశాబ్దాలుగా కష్టపడి త్యాగాలు చేసిన సొంతపార్టీ వారిని విస్మరించటం, నిర్లక్ష్యం చేయటం క్షమించరానిది. ఫిరాయింపుల ఫలితంగా ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలే పలు రాష్ట్రాలలో మారిపోయాయి. దీనికి చట్ట సవరణల ద్వారా అడ్డుకట్ట వేయాలి.పార్లమెంట్, రాష్ట్రాల అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు కచ్చితమైన షెడ్యూలు విడుదల చేయాలి.చట్టసభల సమావేశాలు తక్కువ రోజులు జరుగుతున్నాయి.కనీసం 100 రోజులుజరగాలి. 17వ లోక్‌సభ సమావేశాలు చరిత్రలో లేని విధంగా అతి తక్కువ రోజులు జరిగాయి. పార్లమెంట్ స్టాండింగ్, సెలెక్ట్ కమిటీలకు ప్రాధాన్యత లేకుండా పోయింది.అత్యంత ముఖ్యమైన బిల్లులపై అర్థవంతమైన చర్చలు జరగటంలేదు. దీన్ని అధిగమించాలి. చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యం అత్యంత తక్కువగా ఉంది. మహిళా రిజర్వేషన్ చట్టరూపం దాల్చింది. నేటికీ అమల్లోకి రాలేదు. అన్ని రాజకీయ పార్టీలు చట్టసభల్లోను, తమ పార్టీలకు సంబంధించిన వేర్వేరు కమిటీల్లోను మహిళలకు సరైన అవకాశాలను కల్పించాలి. అప్పుడే మన ప్రజాస్వామ్య వ్యవస్థ పురోగమిస్తుంది. ఈనేపథ్యంలో జమిలి ఎన్నికల ప్రక్రియను అమలు చేసే ఆలోచనను విరమించి ప్రజాస్వామ్య పటిష్టతకు, పరిరక్షణకు అవసరమైన అన్ని మార్పులను మన రాజకీయ వ్యవస్థ చేపట్టాలి. అధికార బి.జె.పి. దీనికి ముందుగా చొరవ చూపాలి. ●

# స్థిరమైన విద్యుత్ భవిష్యత్తుకు గ్రీన్ హైడ్రోజనే కీలకం

**డా.సునీల్ కుమార్ పోతన**

గ్రీన్ హైడ్రోజన్ అనేది పునరుత్పాదక విద్యుత్‌ను ఉపయోగించి నీటి విద్యుద్విశ్లేషణ ద్వారా ఉత్పత్తి చేయబడిన హైడ్రోజన్. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సహజ వాయువు నుండి సృష్టించిన హైడ్రోజన్ ఉత్పత్తి విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి భారతదేశం కట్టుబడి ఉంది. ఆగస్టు 2024 నాటికి భారతదేశం ఇప్పటికే 152 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్‌ని వ్యవస్థాపించింది.భారతదేశం 2030నాటికి ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీనికి 100 బిలియన్ల డాలర్ల పెట్టుబడి అవసరం.ఈ ప్రయత్నంలో ఆరులక్షల ఉద్యోగాలను సృష్టించడం,రూ. 8లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షిస్తుంది. 2023లో నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌ను ప్రారంభించింది.2070 నాటికి శూన్య కర్బన ఉద్గారాలను సాధించే దిశగా లక్ష్యాన్ని ఏర్పాటుచేసుకుంది.గ్రీన్ హైడ్రోజన్ రంగంలో పరిశ్రమ వృద్ధిని ప్రేరేపిస్తుంది. మిషన్ ఇన్నోవేషన్‌ను నడిపిస్తుంది. మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. భారతదేశం నాలుగు జనవరి 2023న నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌ను ప్రారంభించింది.మిషన్ భారతదేశంలో గ్రీన్‌హైడ్రోజన్ పర్యావరణ వ్యవస్థను స్థాపించడం లక్ష్యంగా పెట్టుకుంది. డిమాండ్, సప్లయ్‌ను ఏకీకృతం చేయడం, విన్యూత, సరసమైన పరిష్కారాల కోసం ఎనేబుల్ పాలసీ, రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్‌లను రూపొందించింది. 'నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్' ద్వారా గ్రీన్‌హైడ్రోజన్ రంగంలో పరిశోధన, అభివృద్ధిపై భారతదేశం గణనీయమైన ప్రాధాన్యతనిచ్చింది. పునరుత్పాదక ఇంధన వనరుల నుండి తీసుకోబడిన గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి నిల్వ, వినియోగాన్ని అభివృద్ధి చేయడంలో పరిశోధన, అభివృద్ధి కీలక పాత్ర పోషిస్తుంది. దేశంలో బలమైన గ్రీన్ హైడ్రోజన్ పర్యావరణ వ్యవస్థను స్థాపించడానికి సాంకేతిక అభివృద్ధిని ప్రోత్సహించడం ఈ మిషన్ లక్ష్యం. కేంద్రీకృత గ్రీన్‌హైడ్రోజన్ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది.గ్రీన్ హైడ్రోజన్ సహకారం, ఆవిష్కరణ, విజ్ఞానభాగస్వామ్యాన్ని పెంపొందించడం, దానిని స్వచ్ఛమైన, స్థిరమైన విద్యుత్ వనరుగా స్వీకరించడాన్ని ప్రోత్సహించడం లక్ష్యంతో 2024 సెప్టెంబరు 11 నుంచి 13వరకు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో గ్రీన్ హైడ్రోజన్ 2024పై అంతర్జాతీయ సమావేశం నిర్వహించింది. మూడు రోజుల మెగా ఈవెంట్‌లో ప్లీనరీ చర్చలు, నిపుణుల ప్యానెల్ చర్చలు, గ్రీన్ హైడ్రోజన్ పర్యావరణ వ్యవస్థను స్థాపించడం, గ్రీన్ హైడ్రోజన్ ద్వారా డీకార్బనైజేషన్ కోసం ప్రపంచ లక్ష్యాలను చేరుకోవడానికి ఒక విధానాన్ని ఉత్ప్రేరకపరిచే సాంకేతిక చర్చలు జరిగాయి. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో భారతదేశం గణనీయమైన పురోగతినిసాధిస్తోంది. పైలట్ ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయి. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ భాగస్వామిగా ఉంది. భారత ప్రభుత్వం 412,000 మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యం, మూడు గిగావాట్ల ఎలక్ట్రోలైజర్ తయారీ సామర్థ్యం సాధించాలనే లక్ష్యంతో వివిధ ప్రాజెక్టులకు అనుమతులు ఇస్తోంది. భారతదేశ ఆర్థికవ్యవస్థ వృద్ధి చెందుతుంది. 2030 నాటికి విద్యుత్ డిమాండ్ 35 శాతం పెరుగుతుందని అంచనా. దేశం అభివృద్ధి చెందుతున్నందున రవాణా, సిమెంట్, ఉక్కువంటి రంగాల్లో అధిక అవసరాలు ఉంటాయి. ఇదొక సవాలు. స్థిరమైన విద్యుత్ భవిష్యత్తుకు మారడానికి గ్రీన్ హైడ్రోజన్ కీలకం. ●

# మన రైతుకు 'ప్రపంచ గిరాకీ' పెంచాలి..



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

ప్రపంచ వాణిజ్యసంస్థ ఆశయాలలో ముఖ్యమైనవి విదేశీ వాణిజ్యం ద్వారా ప్రపంచ దేశాల ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం ఉద్యోగ కల్పనచేయడం ప్రజల ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా అమ్ముకునేటట్లు లాభాలను ఆర్జించేటట్లు దిశానిర్దేశం చేయడం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో మన పాలకులు ప్రపంచ దేశాల ఆకలి తీర్చుతున్న భారత రైతుల ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్లో అమ్మి లాభాలు పొందే విధంగా కార్యాచరణ చేపట్టాలి. మన ప్రధానమంత్రి ప్రపంచం వసుదైక కుటుంబంగాభావించాలని ఆకలి రహిత ప్రపంచంగా ఆహార ధాన్యాలు సరఫరా చేసుకోవాలని ప్రకటించారు. ప్రస్తుతం మన రైతులు ప్రధానమంత్రి మాటను నిలపెట్టుకుంటున్నారు. మన రైతులు 150 దేశాలకు బియ్యం ఎగుమతి చేస్తూ 50 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమలకు కూడా ఆర్డర్లు అందుకున్నారు. బియ్యం ఎగుమతుల శాతం 109కి పెరిగింది. 2013-14లో 292 కోట్ల డాలర్ల విలువ చేసే బియ్యం ఎగుమతుల నుంచి 2021-22 నాటికి 611కోట్ల డాలర్ల విలువ చేసే బియ్యం ఎగుమతి చేశాం. గోధుమలు ఎగుమతుల విలువ 2020-21లో 567 మిలియన్ డాలర్ల నుంచి 2021-22 నాటికి 2.2 బిలియన్ డాలర్లకు పెరిగింది. 2020-21లో వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల విలువ 210093.40 కోట్లు కాగా దిగుమతుల విలువ 141448.05 కోట్లుగా ఉన్నది. ఎగుమతులు దిగుమతుల నిష్పత్తి 1:0.67గా ఉంది. దిగుమతుల నిష్పత్తి 0.67గా ఉన్నదంటే మనం ఎక్కువగా నూనెగింజలు వంటనూనెలు పప్పులు మొదలైనవి మనదేశంలో ఉత్పత్తులను పెంచుకోలేకపోవడం వలన జరిగింది. దీనిని గమనించి ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపడితే పప్పులు, నూనెగింజలు తదితర వాటిని మన రైతులు ఉత్పత్తి చేసుకోగలరు.వారికి కావాల్సిందల్లా పెట్టుబడి సహాయం, మార్కెటింగ్ సౌకర్యాల కల్పన మాత్రమే. 2021-22లో బియ్యం ఎగుమతుల విలువ 9.65 బిలియన్ డాలర్లు.ఇది 2020-21కన్నా 9.25 శాతం ఎక్కువ. అదే విధంగా గోధుమల ఎగుమతుల విలువ 2020-21లో 567 మిలియన్ డాలర్ల నుంచి 2021-22లో 2.2 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఈవిధంగా వరి గోధుమకాకుండా ఎగుమతుల కోసం 50 రకాల ఉత్పత్తులను మ్యాట్రిక్స్ రూపొందించాం. దీనివలన మన రైతులు రకరకాల వ్యవసాయ ఉత్పత్తులను చేసి ఎగుమతులు చేసుకోగలరు. ప్రపంచంలో



మనదేశానికి ఉన్నది కేవలం 2.4శాతం భూభాగం,నాలుగు శాతం నీటి వనరులు మాత్రమే. 1/3 సాగుభూమికి మాత్రమే నీటిపారుదల ఉన్నది. 89శాతం వ్యవసాయం భూగర్భ జలాలపై ఆధారపడి ఉన్నది కేవలం ఆరు శాతం మాత్రమే. వర్షపు నీటి నిల్వ చేసుకోగలుగుతున్నాం. 30శాతం నదీ జలాలు సముద్రం పాలవుతున్నాయి. అయినప్పటికీ నేడు 1/4 వంతు ప్రపంచ జనాభాకు మన రైతులు ఆహారాన్ని అందించగలిగే స్థితిలో ఉన్నారు.చిరుధాన్యాలు,పాలు,జూట్ ఉత్పత్తులలో ప్రపంచంలో ప్రథమ స్థానంలోనూ వరి, గోధుమ చక్కెర, పత్తి వేరుశనగ ఉత్పత్తులలో ద్వితీయ స్థానంలో మనదేశం ఉన్నది. 1950-51లో 50 మిలియన్ టన్నులు మాత్రమే వ్యవసాయ ఉత్పత్తులు ఉండగా నేడు 316.06 మిలియన్ టన్నులకు ఉత్పత్తులు చేరినాయి. 1950లో మన దేశజనాభా 35కోట్లు కాగా నేడు140 కోట్లకు పెరిగింది. ఆనాడు అనగా ఓడల నుంచి ఆహార ధాన్యాలు వస్తేనే ఇక్కడ మనకు వంట చేసుకునే వాళ్లు. నేడు విదేశాలకు మన ఆహార ధాన్యాలు ఓడల నిండా ఎగుమతి చేసి ప్రపంచంలో సుమారు 150 దేశాలకు కడుపునిండా మన రైతు అన్నం పెట్టగలుగుతున్నాడు. అన్నదాతను ఆదుకుంటే దేశ పురోగతి అధికమవుతుంది. జీవన సౌదర్యం ఆహారం సంపూర్ణంతోనే ఉంటుంది. అలాంటి సుఖసంతోషాలు అందించే రైతు అప్పుల బాధతో ప్రకృతి వైపరీత్యాలతో పండించిన పంటకు మద్దతు ధర లేక అల్లాడిపోకుండా చూడడం ప్రభుత్వాల బాధ్యత. పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వాలు సమకూర్చి వనరులకు సమానంగా రైతులకు కూడా ఇచ్చినప్పుడే దేశం ప్రపంచానికి అన్నం పెట్టేస్థాయిలో ఉంటుంది. ఆహారోత్పత్తులను గణనీయంగా పెంచేవే సబ్సిడీలు, రుణమాఫీ, వ్యవసాయ శాస్త్ర సాంకేతిక అభివృద్ధి నీటిపారుదల సౌకర్యాలు కల్పన దేశ ఆర్థికఅభివృద్ధికి సోపానాలు. 2021-22లో 50.21 బిలియన్ డాలర్ల విలువగల వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతి చేశాం. కరోనా మహమ్మారి ఉన్నప్పటికీ ఎగుమతుల పెరుగుదల 20శాతంగా ఉంది. చైనా లాంటి దేశాలు వివిధ దేశాల్లోపెట్టుబడులు పెట్టి లాభాలు పొంది వారి ఆర్థిక అభివృద్ధి సాధించుకున్నారు. మన పాలకులు మాత్రం మేము వ్యాపారంచేసే వాళ్లుకాదంటారు. మనం కూడా ప్రపంచ వాణిజ్య సంస్థ ద్వారా మన ఆహార ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా అమ్ముకోగలిగితే దేశం రైతులు కూడా బాగుపడతారు. ప్రపంచ రాజకీయాలను శాసించేది ప్రపంచ వాణిజ్యమే. అలాంటి విదేశీ వాణిజ్యాన్నిమన పాలకులు రూపొందించి వ్యవసాయ ఉత్పత్తులను విదేశీ మార్కెట్లలో అమ్ముకునే విధంగా రైతుల ఆదాయం పెరిగే విధంగా ప్రపంచ వాణిజ్య సంస్థ నొప్పించి కష్టపడి పండించిన పంటను ప్రపంచ దేశాలలో ముందు ఉండే విధంగా రైతులకు అవకాశాలు కల్పించాలి. కానీ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించకూడదు. ఆహార భద్రత మనదేశంలోనే కాకుండా ప్రపంచ దేశాలలో కూడా కాపాడే బాధ్యత ప్రధానమంత్రి భావించినట్లుగా ప్రపంచమంతా ఒకే కుటుంబంగా వసుదైక కుటుంబంగా ప్రపంచ శాంతి కోసం మనం ముందుండి ఆహార ధాన్యాల ఉత్పత్తిలో అగ్రగామిగా ఉండాలి. ●

# విద్వేషాలను రెచ్చగొడుతున్న కాంగ్రెస్

## మహారాష్ట్రలో ప్రధాని మోడీ






**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** హర్యానా ఎన్నికల జోష్‌తో రానున్న జార్ఖండ్‌మహారాష్ట్ర ఎన్నికల్లోకూడా కాంగ్రెస్ పార్టీకి గట్టిగుణపాఠం చెప్పాలని బిజెపి నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా ప్రధాని మోడీ ఇప్పటినుంచే కాంగ్రెస్‌పై విమర్శనాస్త్రాలు సంధించడం షురూచేసారు. అత్యంత బాధ్యతా రాహిత్యమైన పార్టీ అని విద్వేషాలను ప్రచారం చేసే పార్టీగాను ఆరోపించారు. ముస్లింలలో భయాందోళనలను రెచ్చగొడుతున్నదని దీని ద్వారా మైనార్టీ వర్గాల ఓట్లను రాబట్టుకోవాలని కుట్రలుచేస్తోందని అన్నారు. బిజెపి హర్యానా ఎన్నికల్లో గెలిచిందని మహారాష్ట్రలో కూడా అంతకుమించిన విజయం సాధిస్తామని ప్రధాని పేర్కొన్నారు. మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారాన్ని బుధవారంనుంచే షురూచేసిన మోడీ హిందీ హార్ట్‌లాండ్ రాష్ట్రంలో బిజెపి హ్యాట్రిక్ విజయం సాధించిందని, దేశ ప్రజల ధోరణిని బట్టే పార్టీ ముందుకువెళుతుందన్నారు. ఎన్నికలకు వస్తున్న మహారాష్ట్రలో భారీ ప్రాజెక్టులను మోడీ ప్రారంభించారు. మహారాష్ట్రలో బిజెపి అజిత్‌పవార్ ఎన్సీపీ, షిండేశివసేనతో పొత్తులు నడుపుతున్న సంగతి తెలిసిందే. ఈసందర్భంగానే ప్రధాని తన ఎన్నికల ప్రచారంలోభాగంగా కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. విద్వేష రాజకీయాలు నడుపుతున్నదని దేశాన్ని విచ్ఛిన్నంచేసే కుట్రలు చేస్తోందని ప్రధాని మండిపడ్డారు.

మనం మొత్తం ఈ దుస్థితినుంచి ప్రమాదంనుంచి అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. మహారాష్ట్ర ప్రజలు మరోసారి సమైక్యంగా నిలిచి బిజెపికే ఓటువేస్తారని, మహాయుతి ప్రభుత్వాన్ని గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ ఏడాదిలోనే మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాలు ఎన్నికలకు వస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ హర్యానా ఎన్నికల్లో అధ్వాన్నమైన పనితీరుచూపించడంతో శివసేన థాకరే ఛీఫ్ ఉద్ధవ్‌థాకరేనుంచి తీవ్ర స్థాయి విమర్శలు ఎదుర్కొంది. మహారాష్ట్ర ఎన్నికలకోసం థాకరే శివసేన అటు శరద్‌పవార్ ఎన్సీపీ, కాంగ్రెస్‌లతో చర్చలుజరపాల్సిన తరుణంలో థాకరే వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి.

హర్యానా, జమ్ముకాశ్మీర్ ఎన్నికల ఫలితాలు ఈ చర్చల్లో మొత్తంప్రభావితం చేయవచ్చని అంచనా. దీనికితగినట్లుగానే ప్రధానమంత్రి కూడా ఇప్పటినుంచే విమర్శలు షురూచేసారు. దళితుల్లో అవాస్తవాలను ప్రచారంచేస్తున్నారని దుయ్యబట్టారు. దళితులనుంచి రిజర్వేషన్లు లాక్కొని వారిఓటుబ్యాంకుకు పంపిణీచేసేందుకు నిర్ణయించారన్నారు. కాంగ్రెస్ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు పరుగులుపెడుతోం దని, దళితుల్లో అవాస్తవాలనుప్రచారంచేస్తోందని అన్నారు. ఈపరిస్థితులను ముందుగా గమనించే హర్యానా దళితులు బిజెపికే మద్దతుపలికారన్నారు. గత సార్వత్రిక ఎన్నికలనుంచీ కూడా ప్రధానిమోడీ కాంగ్రెస్‌పార్టీని దళితుల రిజర్వేషన్లపరంగా విమర్శలు సంధిస్తూనే వచ్చారు. ఇపుడు మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలకు కూడా ఇదే అస్త్రంప్రయోగిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో రిజర్వేషన్లపరిమితిని బలహీనవర్గాలకు దళితులు వంటి వారికి పెంచాలని నిర్ణయించిందని, సుప్రీంకోర్టు 50శాతం పరిమితిని కూడా అధిగమిస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ హామీపైనే బిజెపి విమర్శలు ఎక్కుపెట్టింది. ఈ హామీ ముస్లిమ్ లీగ్ ఇంప్రింట్‌గా ఆ వర్గాలకు న్యాయంచేసేందుకేనని అన్నారు. అలాగే హర్యానా ఎన్నికల్లో రైతులను కూడా భయాందోళనలకు గురిచేసిందని, పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఇతర రాష్ట్రాలనుంచి కూడా రైతులనుచేరదీసి కేంద్ర వ్యవసాయ చట్టాలపై ఆందోళనలకు రెచ్చగొట్టిందని, ఎంఎస్‌పికి చట్టబద్ధత ఇస్తామనిప్రకటించినా ప్రభుత్వంపై అవాస్తవాలు చెప్పిందన్నారు. ఇపుడు హర్యానారైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని, 24 పంటలకు కనీస మద్దతుధరలు ప్రకటించామని గుర్తుచేసారు. కాంగ్రెస్ పార్టీతో పాటుద ఆని అర్బన్ నక్సల్ మిత్రుల విషపూరిత వలలో పడొద్దంటూ మోడీ తన ప్రచారంలో పదే పదే విజ్ఞప్తిచేయడంచూస్తే ఎన్నికలకు ఓటర్లను సమాయత్తంచేస్తున్నట్లేననిపించింది.



# ఇజ్రాయెల్ అమ్ముల పొదిలో మరో అధునాతన అస్త్రం

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** యుద్ధ రంగంలో శత్రుదేశాలను దెబ్బతీసేందుకు ఎప్పటి కప్పుడు కొత్త అస్త్రాలు వాడుతున్న ఇజ్రాయిల్ తాజాగా మరో అధునాతన ఆయుధాన్ని రూపొందించింది. డ్రోన్లు, క్షిపణులను కాంతి వేగంతో కూల్చివేయగల సామర్థ్యం కలిగిన ఈ ఆయుధం పేరు లైట్ భీం లేజర్ ఇంటర్ సెప్షన్ సిస్టం. చూసేందుకు బడా ఫంక్షన్లలో ఆకాశంలో భారీ కాంతితో కనిపించే లైట్ల మాదిరిగా వుండే లైట్ భీం లేజర్ ఇంటర్ సెప్షన్ సిస్టం తమ దేశంపై దూసుకువచ్చే డ్రోన్లతో పాటు క్షిపణులను క్షణాల వ్యవధిలో దారి మళ్లించి జనావాసాలకు దూరంగా గల ప్రాంతాలలో కూల్చి వేస్తోంది. వాస్తవానికి ఈ ఆయుధం 2025 చివరి నాటికి అందు బాటులోకి రావాల్సి వున్నా పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తలు, హమాస్, హిజ్‌బుల్లా, హౌతి ఉగ్రవాద సంస్థల దాడుల నేపథ్యంలో ఈ ఏడాది ఆగస్టు నెలలోనే ఈ కొత్త ఆయుధాన్ని ఇజ్రాయిల్ అందుబాటులోకి తెచ్చినట్లుగా తెలుస్తోంది. ఇజ్రాయిల్‌పై ఇరాన్ రెండు నెలల క్రితం వాడినడ్రోన్లను, తాజాగా ప్రయోగించిన క్షిపణులను ఇజ్రాయిల్ ఇదే ఆయుధంతో కూల్చినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ ఆయుధాన్ని మరికొన్ని రోజుల్లో అమెరికాలోని వాషింగ్‌టన్ డిసిలో ప్రదర్శించేందుకు దీనిని అభివృద్ధి చేసిన ఇజ్రాయిల్‌కు చెందిన రఫేల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టం సన్నాహాలు చేయసాగింది.

పశ్చిమాసియా దేశమైన ఇజ్రాయిల్‌కు పొరుగు దేశాలతో నిత్యం గొడవలుండడం తెలిసిందే. పొరుగునే వుండే ఏ దేశంతోనూ ఇజ్రాయిల్‌కు సఖ్యత లేక పోవడం విదితమే. ఈ క్రమంలోనే ఇజ్రా యిల్‌పై ఉగ్రవాదసంస్థలతో పాటు నేరుగా సరిహద్దులు లేని ఇరాన్ కూడా తొలిసారిగా క్షిపణులను ప్రయోగించింది. ఇజ్రాయిల్‌పై ఇప్పటి వరకు హమాస్, హిజ్‌బుల్లా, హౌతి ఉగ్రవాద సంస్థలు డ్రోన్లతో పాటు క్షిపణులను వాడి దాడులు చేస్తుండగా దీనికి ప్రతీగా ఇజ్రాయిల్ వాటి స్థావరాలను లక్ష్యం చేసు కుని వైమానిక దాడులకు పాల్పడుతోంది. ఈ మూడు ఉగ్రవాద సంస్థల స్థావరాలు పాలస్తీనాలోని గాజా, లెబనాన్, యెమన్‌లలో వుండగా వాటిపై ఇజ్రాయిల్ వరుసగా దాడులకు పాల్పడుతుండడం పలు గల్ఫ్ దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. ఇదే సమయంలో ఇరాన్‌కు అతిథిగా వచ్చిన పలువురు నేతలను ఉగ్రవాదులుగా ముద్రవేస్తూ ఇజ్రాయిల్ రహస్య ఆపరేషన్ల ద్వారా అంతమొందిం చింది. దీంతో ఇరాన్ క్షిపణులతో ఇజ్రాయిల్‌పై దాడులకు దిగింది. ఈ క్షిపణుల వల్ల ఇజ్రాయిల్‌కు కొంతమేర ఆస్తి నష్టం జరిగినా ప్రాణ నష్టం జరగలేదని వార్తలు వచ్చాయి. ఇరాన్ ప్రయోగించిన క్షిప ణులను ఇజ్రాయిల్‌లోని ఐరం డోం రక్షించిందని అందరు అనుకున్నారు. కానీ వాస్తవానికి ఈ క్షిపణు లను విజయవంతంగా కూల్చివేసింది లైట్ భీం లేజర్ ఇంటర్ సెప్షన్ సిస్టంగా తాజాగా వెల్లడయ్యింది. శత్రు దేశాలను దెబ్బ తీసేందుకు ఇజ్రా యిల్ ఇప్పటికే యాంటి డ్రోన్ ట్యాంక్‌ను వాడుతుండగా దీనికి తోడుగా లైట్ భీం లేజర్ ఇంటర్ సెప్షన్ సిస్టం అందుబాటులోకి వచ్చింది. ఈ కొత్త ఆయుధ శక్తిసామర్థ్యాలను ఇజ్రాయిల్ రక్షణ విభాగం ఏడాదిక్రితమే పరీక్షించి అంతా సవ్యంగా వుందని నిర్ధారణకు వచ్చినట్లుగా తెలుస్తోంది.



## హరికేన్‌లో చిక్కుకున్న పరిశోధక విమానం

**ఫ్లోరిడా(యుఎస్), అక్టోబరు 9:** అమెరికాలోని ఫ్లోరిడా హరికేన్ మిల్టన్ ప్రభావంతో కునారిల్లుతోంది. అయితే నేషనల్ ఓ షియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ సంస్థకు చెందిన ఒక పరిశోధక విమానం ప్రమాదవశాత్తూ హరికేన్‌లోకి దూసుకువెళ్లింది. ఈ విడియోను ఎన్‌ఓఎఎ సోషల్‌మీడియాలో వైరల్‌చేసింది. హరికేన్ ప్రభావితప్రాంతంలో భారీ వర్షంకురుస్తుంటే అదే సమయంలో మిస్ పిగ్గీ లఖీడ్ డబ్ల్యుపి 3డి ఓరియన్‌ఎయిర్‌క్రాఫ్ట్ ప్రమాదవశాత్తూ హకేన్ లోకి దూసుకుపోయింది. ఈ ఘటన సమయంలో విమానంలో నలుగురు పరిశోధకులు ఉన్నట్లు ఎన్‌ఓఎఎ వెల్లడించింది. తుపాను ధాటికి విమానం తీవ్ర కుదుపులకు గురవడంతో వస్తువులన్నీ చెల్లాచెదురుగా పడిపోయాయి. పరిశోధకులు తీవ్రంగా శ్రమించి విమానాన్ని మరోవైపు తీసుకెళ్లడంతో సురక్షితంగా బయటపడ్డారు. ఈ విడియో ఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఎయిర్‌క్రాఫ్ట్ ఆపరేషన్స్ సెంటర్‌పబ్లిక్ అఫైర్స్ స్పెషలిస్టుజోనాథన్ షానన్‌మాట్లాడుతూ మా నోవా డబ్ల్యుపి 3డి ఓరియన్ విమానం దాదాపు 50 ఏళ్లుగా తుపాన్లను తట్టుకుంటూ ప్రయాణిస్తోందన్నారు. కాగా హరికేన్ మిల్టన్‌ప్రభావంతో ఫ్లోరిడాలో గంటకు 290 కిలోమీటర్ల వేగంతోప్రచండ గాలులు వీస్తున్నాయి. దీనిని ఇప్పటికే కేటగిరి ఐదుగా ప్రకటించిన అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని పౌరులకు సూచించారు. తుపానుపై అధ్యక్షుడు జోబైడెన్ మాట్లాడుతూ వందేళ్లలో అమెరికాఎదుర్కొన్న అత్యంత ప్రమాదకర తుపాన్లలో ఇదీ ఒకటి కావచ్చని భావిస్తున్నామన్నారు.

## ఏకపక్షంగా ఐదుగురు ఎమ్మెల్యేలను నామినేట్ చేస్తే

# సుప్రీంకోర్టుకు వెళ్లక తప్పదు: ఒమర్ అబ్దుల్లా


**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** ఎన్నికలు ముగిసిన తర్వాత జమ్ముకాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెస్ కూటమి పగ్గాలుచేపడుతున్న తరుణంలో కాబోయే ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా కేంద్రం నామినేట్‌చేసే ఐదుగురు ఎమ్మెల్యేలపై ఫోకస్ పెంచారు. ఈ నామినేషన్లలో పక్షపాతం చోటుచేసుకుంటే అనవసరమైన రాజకీయ వివాదానికి బీజం వేసినవారవుతారని అటు కేంద్రాన్ని ఇటు లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను హెచ్చరించారు. జమ్ముకాశ్మీర్ పాలనా నిబంధనలప్రకారంచూస్తే లెఫ్టినెంట్ గవర్నర్‌కే ఐదుగురు ఎమ్మెల్యేలను నామినేట్‌చేసే అధికారాలున్నాయి. ప్రస్తుతం 90 మంది ఎమ్మెల్యేలున్నారు. ఈఐదుగురు నామినీలు బిజెపినుంచే వచ్చేవారయితే అసెంబ్లీ బలం మొత్తం 95కు పెరుగుతుంది. మెజార్టీ మార్కు 46 నుంచి 48కి పెరుగుతుంది.

ఈ ఐదుగురు ఎమ్మెల్యేలను నామినేట్ చేసినంత మాత్రాన ప్రభుత్వాన్ని మార్చలేరని, అందువల్ల ఈ నామినేషన్లతో ఉప యోగం ఏమిటని మీరు అనవసరంగా ఐదుగురు ఎమ్మెల్యేలను ప్రతిపక్షంలో కూర్చోడంకోసం నియమిస్తున్నారని అబ్దుల్లా ఎద్దేవాచేసారు. బిజెపి 29 మంది ఎమ్మెల్యేలను గెలుచుకోగా ఎన్సీ కాంగ్రెస్‌కూటమికి మెజార్టీ మార్కుకు ఒకే ఒక్క సీటు తేడాతో ఉంది. స్వతంత్ర అభ్యర్థులు ఇపుడు మాతో మాట్లాడుతున్నారని, వారుకూడా మాతో కలుస్తారని దీనితో మా ఆధిక్యం మరింత పెరుగుతుందని అబ్దుల్లా పేర్కొన్నారు. నామినేషన్లు



చేసేందుకు ముందుకువెళితే మేం న్యాయ పోరాటం చేస్తామని, మేం మళ్లీ సుప్రీంకోర్టుకు వెళ్లాల్సి ఉంటుందని, నియామకాలపై అప్పీలు చేస్తామని హెచ్చరించారు. కేంద్రంతో జమ్ముకాశ్మీర్ సంబంధాలు మరింతగా దెబ్బతినే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. ఇరువైపులా పరస్పర సహకారం ఈ కీలక సమయంలో అవసరమవుతుందని, నామినేషన్లు అంటూ జరిగితే పాలన మొదలయిన మొదటి రోజునుంచే వివాదాలుప్రారంభం అవుతాయని ఒమర్ స్పష్టంచేసారు. 370వ అధికరణం రద్దయినతర్వాత జరిగిన ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ పార్టీలు కూటమిగా ఏర్పడి మొత్తం 90 స్థానాల్లో 49 స్థానాలు గెలిచాయి. అబ్దుల్లా అయితే బుద్గాం, గండేర్‌బాల్ రెండు స్థానాలనుంచి మెజార్టీతో గెలిచారు. 42 స్థానాలు నేషనల్ కాన్ఫరెన్స్, ఆరుస్థానాలు కాంగ్రెస్‌కు వచ్చాయి. అలయన్స్ 46 స్థానాల మెజార్టీ మార్కును దాటింది. బిజెపి 29 స్థానాలు గెలిచింది. 2014లో 25 స్థానాలనుంచి కొంతమేర మెరుగుపడింది. అయితే పాలనకు ఎంతమాత్రం ఈస్థానాలు సరిపోవు. సిపిఎం ఒక స్థానం పిడిపి మూడు స్థానాలు గెలిచింది. 2014లో 28 స్థానాలు గెలిస్తే ఇపుడు కేవలం మూడింటికే పరిమితం అయింది. సిపిఎం మహ్మద్ యూసుఫ్ తరిగామి కుల్గామ్‌లో ప్రముఖ వ్యక్తి. నేషనల్ కాన్ఫరెన్స్ మరోసారి జమ్ముకాశ్మీర్‌లో పాలనపగ్గాలు చేపడుతోంది. రాజకీయంగా సున్నిత వాతావరణం నెలకొన్న జమ్ముకాశ్మీర్‌లో ఇపుడు ఏ ప్రభుత్వం ఏర్పడినా సవాళ్లతో కూడుకునే ఉంటుంది. బిజెపి అభ్యర్థులను నామినేట్ చేయాలని భావించినా తమను సంప్రదించకుండా ఎలాంటి కార్యాచరణ చేపట్టినా స్థానిక నాయకత్వం నిర్మూలించేందుకు కుట్రలుచేస్తే టెన్షన్లు మళ్లీప్రారంభం అవుతాయని, ముందు ప్రభుత్వం ఏర్పాటుకానీయాలని, వారిని సలహాలు ఇచ్చేందుకు సహకరించాలని, ఆ ప్రాతిపదికన మాత్రమే ఎల్జీ నామినేట్ చేయాలని ఆయన కోరారు. నేషనల్ కాన్ఫ రెన్స్‌కు ఉపాధ్యక్షుడుకూడా అయిన ఒమర్ అబ్దుల్లా కేంద్రంతో మంచి సంబంధాలే కోరుకుంటున్నామని అయితే అందుకే కేంద్ర సహకారం కూడా అవసరమని అన్నారు. జమ్ముకాశ్మీర్‌ప్రాంతంలో ఎన్నో సంక్లిష్టమైన సమస్యలున్నాయని, కేంద్రంతో మంచిసంబంధాలనే కోరుకుంటున్నామని ఢిల్లీ నాయకత్వంతో వివాదాస్పదం కావడం జమ్ముకాశ్మీర్ నాయకత్వానికి ఎంతమాత్రం ఇష్టంలేదని అన్నారు.

## పుతిన్‌కు ట్రంప్ సీక్రెట్ ఫోన్‌కాల్స్ ఉత్తిదే: క్రెమ్లిన్



**వాషింగ్టన్, అక్టోబర్ 9:** అమెరికా అధ్యక్ష పదవి నుంచి దిగిపోయిన తర్వాత డొనాల్డ్ ట్రంప్ అత్యంత రహస్యంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో టచ్‌లో ఉన్నట్లు ఓ ప్రముఖ జర్నలిస్టు తన పుస్తకంలో వెల్లడించడం సంచనంగా మారింది ఈ కథనాలపై తాజాగా రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ స్పందించింది. వాటిల్లో ఎలాంటి వాస్తవం లేదు అని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ వెల్లడించారు. వార్ పేరుతో జర్నలిస్ట్ బాబ్ వుడ్‌వర్డ్ రాసిన పుస్తకం అక్టోబర్ 15న విడుదల కానుంది. ఈ లోపే ఇందులోని కొన్ని ముఖ్యాంశాలను అమెరికా మీడియా సంస్థలు తమ కథనాల్లో ప్రచురించాయి. ఈ యేడాది ఆరంభంలో ట్రంప్ తన ఫ్లోరిడా ఎస్టేట్ నుంచి పుతిన్‌తో అత్యంత రహస్యంగా ఫోన్‌కాల్ మాట్లాడినట్లు జాబ్ తన పుస్తకంలో వెల్లడించారు. ఆ సమయంలో గదిలో ఎవరూ ఉండవద్దని తన వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించినట్లు పేర్కొన్నారు. 2021లో ట్రంప్ అధ్యక్షపదవి నుంచి దిగిపోయిన నాటి నుంచి వీరిద్దరూ కనీసం 7 సార్లు రహస్యంగా మాట్లాడుకున్నట్లు రచయిత తన పుస్తకంలో తెలిపారు. అంతేగాక అధ్య క్షుడిగా ఉన్న సమయంలో ట్రంప్, పుతిన్‌కు సీక్రెట్‌గా కొవిడ్ కిట్లను పంపినట్లు వెల్లడించారు. 2020లో కొవిడ్ మహమ్మారి వ్యాప్తి మొదలైన సమయంలో టెస్టు కిట్ల కొరత విపరీతంగా ఉన్న సంగతి తెలిసిందే.

ఆ సమయంలో పుతిన్ వ్యక్తిగత వినియోగం కోసం కొన్ని కొవిడ్ కేర్ టెస్టు కిట్లను గిఫ్ట్‌గా పంపించారని జాబ్ పేర్కొన్నారు. అయితే వీటిని పంపించిన విషయాన్ని రహస్యంగా ఉంచాలంటూ పుతిన్ నాడు ట్రంప్‌నుకోరినట్లు తెలిపారు. ఆవిషయం బయటకుచెబితే ఇబ్బం దులు ఎదుర్కోవాల్సి ఉంటుందని రష్యా అధినేత చెప్పినట్లు పుస్తకంలో ప్రస్తావించారు. అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఈ విషయాలు చర్చనీయాంశంగా మారాయి. అయితే ట్రంప్, పుతిన్‌లమధ్య బంధం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. గతంలోనూ పలు మార్లు రష్యా అధినేతను ఈ రిపబ్లికన్ నేత బహిరంగంగానే ప్రశంసించిన సందర్భాలున్నాయి.

## కాంగ్రెస్ గ్రాఫ్ క్షీణతపై విరుచుకు పడుతున్న మిత్రపక్షాలు

### యుపి ఎన్నికలపై హర్యానా ప్రభావం



**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** హర్యానా ఎన్నికల్లోను, జమ్ముకాశ్మీర్‌లో కూడా కాంగ్రెస్ పార్టీ పేలవమైన ఫలితాలు సాధించడంతో ఆప్రభావం ఇపుడు ఇండియా కూటమి పార్టీలపై పడింది. ఇప్పటికే శివసేన థాకరే పార్టీ కాంగ్రెస్‌పై విరుచుకు పడుతోంది. మితిమీరిన విశ్వాసం అహంకారమే ఓటమికి కారణమయిందని థాకరే నేతలు పేర్కొంటున్నారు. ఇక ఉత్తరప్రదేశ్‌లో జరిగే పది అసెంబ్లీ స్థానాలకు జరిగే ఉప ఎన్నికల్లో కూడా ఇపుడు ఈ ఓటమి ప్రభావం సమాజ్‌వాది, కాంగ్రెస్ పార్టీలమధ్య పోరును రాజేస్తోంది. అఖిలేష్ యాదవ్‌పార్టీ కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ఇండియా కూటమిలో అత్యంత క్రియాశీలకంగా ఉంది. పదిస్థానాల్లో ఆరుస్థానాలకు అభ్యర్థులను కూడా ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ పదిస్థానాల్లో ఐదు కావాలని కోరుతోంది. దీనిపై ఎస్పీ విముఖంగా ఉంది. రెండుపార్టీల పనితీరు ఏప్రిల్ జూన్‌నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో చూపిన పనితీరుకు ఆధారంగానే టికెట్ల కేటాయింపు ఉంటుందని చెపుతున్నారు. మొత్తం 62 స్థానాలకు పోటీచేస్తే ఎస్పీ 37 స్థానాలు గెలిచింది. కాంగ్రెస్ పార్టీ 17 స్థానాల్లో పోటీచేస్తే ఆరుస్థానాల్లో గెలిచింది. దీనితో కాంగ్రెస్ పార్టీకి 109 స్థానాలువచ్చాయి. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్పీ కంటే కాంగ్రెస్‌కు తక్కువ వచ్చాయి. ఇపుడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి మూడు స్థానాలు మాత్రమే ఇస్తామని చెపుతోంది. కాంగ్రెస్ పార్టీ మొత్తం ఈ ఆరుపేర్లను ప్రకటించడంపై అభ్యంతరాలువ్యక్తంచేసింది. పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మాట్లాడుతూ మాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని ఇండియా కూటమి సమన్వయ కమిటీలో కూడా ఎలాంటి చర్చలు లేవని కమిటీ తీసుకున్న నిర్ణయాలకు తాము బద్ధులై పని చేస్తామని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో తామేమీ మితిమీరిన విశ్వాసంతో లేమని సంస్థాగతంగా మరింత పటిష్టతను కోరుకుంటున్నామని అన్నారు. ఉప ఎన్నికలకు సన్నాహకాలు ఆరంభం అయ్యాయని, కూటమి అవకాశాలు ఇప్పటికీ సజీవంగానే ఉన్నాయని పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి అన్నారు. ఎన్నికల సంఘం ఇంకా నోటిఫికేషన్ వెలువరించకముందే ఆరుగురు అభ్యర్థులను ప్రకటించిందని ఆయన పేర్కొన్నారు. హర్యానాలో కూడా రెండుపార్టీలు సీట్ల పంపకంపై చర్చలుజరిపాయి. కాంగ్రెస్ పార్టీ అరవింద్ కేజ్రీవాల్‌తో సీట్ల పంపకాలపై వెనుకడుగు వేసింది. అయితే ఎలాంటి ఒప్పందాలు జరగలేదు. ఇపుడు యుపిలో జరిగే ఈ పదిస్థానాల ఉపఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి లిట్మస్ టెస్ట్‌గా మారుతున్నాయి. ఇక రానున్న కాలంలో మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్నందున ఈరెండు పార్టీల ప్రభావం కూడా ఎక్కువ చూపిస్తుందని పరిశీ లకుల అంచనా.

అయితే ఈసందర్భంగానే మధ్యప్రదేశ్ ఎన్నికల్లో సీట్ల పంపకంలో వ్యతిరేకించిన కాంగ్రెస్ ఈసారి కూడా తమతో కలిసి రాకపోవచ్చని అఖిలేష్ యాదవ్ అన్నారు. హర్యానాలో చేసినట్లుగానే కొనసాగితే మధ్యప్రదేశ్‌లో తమ సొంత అభ్యర్థులను పోటీకి దింపుతామని అన్నారు. ఛత్తీస్‌ఘర్, రాజస్థాన్‌ల తరహాలోనే వ్యవహరిస్తే కాంగ్రెస్ పార్టీ మధ్యప్రదేశ్‌లో కూడా ఓటమి చవిచూస్తుందని యాదవ్ జోస్యం చెపుతున్నారు. బెంగాల్‌సీఎం మమతా బెనర్జీ కూడా కాంగ్రెస్ పార్టీపై విమర్శలదాడిచేస్తున్నారు. సీట్ల పంపిణీ వివాదాలే కాంగ్రెస్‌తో పొత్తులకు దూరంచేసాయి. సార్వత్రిక ఎన్నికలనుంచి ఈవివాదం కొనసాగుతూనే ఉంది. గతంలోకూడా పనితీరు అధ్వాన్నంగా మారడంతో ఇపుడు రాష్ట్రంలో ఉన్న 42 స్థానాల్లో కేవలం రెండు స్థానాలకు మించి భవిష్యత్తులోఅంగీకరించకపోవచ్చని చెపుతున్నారు.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఒంటరి పోటీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అంచనాలు తల్లకిందులు కావడంపై ఆపార్టీలో అంతర్మథనం ప్రారంభం అయింది. అటు ఇండియా కూటమి పక్షాలు సైతం కూటమిలో కొనసాగడంపట్ల పునరాలోచనలోపడ్డాయి. దేశరాజధానిలో మరికొన్ని నెలల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీచేయనున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ నిర్ణయం ప్రకటించింది. కాంగ్రెస్ అతివిశ్వాసం మితిమీరిపోయిందని విమర్శలుచేసింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగా పోటీచేస్తుంది. అతివిశ్వాసంతో ఉన్న కాంగ్రెస్, అహంకార పూరిత బిజెపిపై పోటీచేసే సామర్థ్యం మాకుందని ఆప్‌ప్రతినిధి ప్రియాంక కక్కర్ పేర్కొన్నారు. తనభాగస్వామ్య పక్షాలను హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్ పట్టించుకోలేదని వారికి అతివిశ్వాసం మరింతగా పెరిగిపోవడంతోనే ఓటమి చవి చూడాల్సి వచ్చిందని ఆరోపించింది. ఢిల్లీలో పదేళ్లుగా ఒక్క అసెంబ్లీస ఈటు గెలవని కాంగ్రెస్‌కు ఇటీవల లోక్‌సభలో మూడు సీట్లు ఇచ్చామని అయినప్పటికీ హర్యానా ఎన్నికల్లో మిత్రపక్షాలకు తోడుగా నిలవలేదని ఆప్ విమర్శలుచేసింది.

హర్యానా ఎన్నికల్లో పొత్తుకోసం ఇండియా కూటమిచేసిన ప్రయత్నాలన్నింటినీ కాంగ్రెస్ పెడచెవినపెట్టిందని మండిపడింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు ముందు సీట్లక ఏటాయింపులపరంగా కాంగ్రెస్ ఆప్‌లమధ్య చర్చలు విఫలం అయ్యాయి.

దీనితో రెండు పార్టీలు స్వతంత్రంగాపోటీచేసి ఓటమి చవిచూసాయి. మెజార్టీ మార్కుకు కాంగ్రెస్ దూరం కాగా ఆప్ అసలు ఖాతాయే తెరవలేదు. దీనితో హ్యాట్రిక్ విజయం బిజెపి సొంతంచేసుకుంది.

## హర్యానాలో బిజెపికే జై కొడుతున్న స్వతంత్ర ఎమ్మెల్యేలు

**చండీఘర్, అక్టోబరు 9:** దేశంలోనే అత్యంత సంపన్నురాలైన మహిళగా రికార్డులకెక్కిన పారిశ్రామికవేత్త సావిత్రి జిందాల్‌తోపాటు మరో ఇద్దరు స్వతంత్ర ఎమ్మెల్యేలు రాష్ట్రంలో బిజెపికే మద్దతు పలికేందుకు సిద్ధం అయ్యారు. కేంద్ర మంత్రి ధర్మేంప్రప్రధాన్; త్రిపుర మాజీ సీఎం బిప్లబ్‌దేబ్‌ను కలిసి చర్చలు జరిపినతర్వాత సావిత్రితోపాటు మరో ఇద్దరు స్వతంత్ర ఎమ్మెల్యేలు ఇప్పటికీ బిజెపికే మద్దతివ్వాలని నిర్ణయించుకున్నారు.

దీనితో రాష్ట్రంలో బిజెపికి సంఖ్యాబలంగా మద్దతు 51కి పెరిగింది. ఆమెకు ఎంతో పట్టున్న హిసార్ నియోజకవర్గంనుంచే ఆమె స్వతంత్ర అభ్యర్థిగా గెలిచారు. బిజెపికి చెందిన కమల్ గుప్తాపై ఆమె గెలిచారు. 74 ఏళ్ల సావిత్రి జందాల్ భూపీందర్ హుడా ప్రభుత్వంలో కూడాపనిచేసారు.

ఆమె కుమారుడు బిజెపిలోకి చేరడంతో ఆమెసైతం కాంగ్రెస్ పార్టీనుంచి వైదొలిగారు. అంతకు ముందు బుధవారం స్వతంత్ర ఎమ్మెల్యేలు దేవేందర్ కద్యాన్, రాజేష్ జూన్‌లు కేంద్ర మంత్రి ధర్మేంద్రప్రధాన్ నివాసంలో ఆయన్ను కలిసి చర్చలు జరిపిన తర్వాత బిజెపిలో చేరుతున్నట్లుప్రకటించారు. రాష్ట్ర



బిజెపి చీఫ్ మోహన్‌లాల్ బదోలి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జపాన్ పార్లమెంటును రద్దుచేసిన ప్రధాని ఇషిబా

**టోక్యో, అక్టోబరు 9:** జపాన్‌ప్రధానమంత్రి షిగేరు ఇషిబా పార్లమెంటును రద్దుచేసారు. ఈనెల 27వ తేదీనే ఎన్నికల నిర్వహణకుగాను ముందుగా పార్లమెంటును రద్దుచేస్తున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం ఆయనకున్న హనీమూన్ పాపులారిటీని ఈ ఎన్నికల్లో సొమ్ముచేసుకునేందుకు ఆయన ప్రయత్నంచేస్తున్నారు. పార్టీ విజయానికి అనుగుణంగానే ఇషిబా లిబరల్ డెమొక్రటిక్ పార్టీ జపాన్‌లో దశాబ్దాలతరబడి పాలనపగ్గాలు చేపట్టింది. అయితే తరచూ నాయకత్వ మార్పులు మాత్రం జరిగాయి. ఇటీవలే షిగేరు ఇషిబా కూడా ప్రధాని అభ్యర్థిగా ఎంపికయ్యారు.

దీనితోనే ఎన్నికల ద్వారా తన నాయకత్వాన్ని మరింత పటిష్టంచేసుకునేందుకు పార్లమెంటును రద్దుచేసి ఎన్నికలకు పిలుపునిచ్చారు. జపాన్ భౌగోళిక స్వరూపంలో ఎదురవుతున్న సంక్షోభం నివారణ, రక్షణరంగంలో వ్యయం పెంపుదలపై ఇషిబా ప్రత్యేక దృష్టిసారించి దేశప్రజలను ఆకర్షించారు.

ఈ ఎన్నికలు నిష్పాక్షికంగా నిజాయితీతో ఎదుర్కొంటామని, ప్రజల విశ్వాసం పొందుతామని ఇషిబా బుధవారం మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. జపాన్ చక్రవరినత రాజముద్రతో ఉన్న ప్రధాని లేఖను పార్లమెంటు స్పీకర్ సభలో చదివి వినిపించారు. సభలో ప్రజాప్రతినిధులు బాన్‌జాయ్ అంటూ పెద్దగా నినాదాలు చేసినప్పటికీ స్పీకర్ ఆ లేఖను చదివివనిపించారు. ఇషిబాకు ముందున్న ప్రధాని ఫుమియో కిషిడాకు ప్రజామోదం తగ్గింది. నిధుల కుంభకోణంలో ఇరుక్కోవడంతోప్రజల్లో అసంతృప్తిపెరిగింది. దీనికితోడు ధరలను నియంత్రించలేకపోయారన్న అపవాదును ఎదుర్కొన్నారు. ఇషిబా కేబినెట్ ఆమోదం రేటింగ్స్ 45 నుంచి 50శాతంవరకూ ఉన్నట్లు తేలింది. అదే కిషిడాకు చివరినెలలో 20 నుంచి 30శాతం ఆమోదం లభించింది.

కాన్‌స్టిట్యూషనల్ డెమొక్రటిక్‌పార్టీ అధిపతి యోషిహికో నోడా మాట్లాడుతూ నిధుల కుంభకోణంనుంచి తప్పించుకునేందుకే ఈ ఎన్నికల ప్రహసనాన్ని తెరపైకి తెచ్చారన్నారు. దీన్నిబట్టిచూస్తే దేశ రాజకీయాలు ఎప్పటికీ మారవని, అలాగే సవరణ కూడా ఉండదని నోడా అన్నారు.

కుంభకోణాల్లో ఉన్నవారిని ఎన్నికల్లో పోటీకి అర్హత ఉండదని ఇషిబా ఇప్పటికే ప్రకటించారు. దీన్నిబట్టిచూస్తే కిషిదా మళ్లీపోటీచేసే అవకాశం లేదని తెలుస్తోంది. చైనాను కౌంటర్ చేసేందుకుగాను ఇషిబా కొత్తగా నాటో తరహాలో ప్రాంతీయ సైనికకూటమిని ఏర్పాటుచేసేందుకు కృషిచేస్తామని చెప్పారు. దీనిపై రాజకీయ పండితులు కూడా మూలకుపడిన సీటో ఒప్పందాన్ని తెరపైకి తీసుకురావడమేనని చెపుతున్నారు. జపాన్‌జనాభా పరంగా సంక్షోభం ఎదుర్కొంటున్నది. వృద్ధుల జనాభా పెరుగుతుంటే అందుకు అనుగుణంగా కొత్త జననాలు తగ్గిపోయాయి. దీనితోనే ఇషిబా ఇదొక అత్యయిక స్థితిని తలపిస్తున్నదని చెప్పారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

జిల్లాలోని అన్నిరైతు బజార్లు మరియు అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రాలలో

టమాటాలు, వంటనూనె మరియు ఉల్లిపాయలు సరసమైన ధరలకు అమ్మకం

| క్రమ సంఖ్య | సరుకు వివరములు | అమ్మకపు ధర |
|---|---|---|
| 01 | టమాటాలు | రూ. 50/- కేజీ ఒక్కంటికి |
| 02 | ఉల్లిపాయలు | |
| | ఎ) కర్నూల్ రకం | రూ. 32/- కిలో ఒక్కంటికి |
| | బి) మహారాష్ట్ర రకం | రూ. 47/- కిలో ఒక్కంటికి |
| 03 | వంట నూనెలు (బ్రాండెడ్) | |
| | ఎ) పామాయిల్ (850 గ్రా॥ ప్యా) | రూ. 119/- |
| | బి) సన్‌ఫ్లవర్ (910 గ్రా॥ ప్యా) | రూ. 127/- |


## సరస్వతి అలంకారంలో విశేష పూజలు - భారీ అన్న ప్రసాద వితరణ.



ఆగిరిపల్లి అక్టోబర్ 9 ప్రభాతవార్త. : ఆగిరిపల్లి మండల పరిధిలో శరన్నవరాత్రుల సందర్భంగా బుధవారం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకొని సరస్వతి అలంకారంతో విశేష పూజలు నిర్వహించారు. స్థానిక యాదవుల మండపం వద్ద గల అమ్మవారి వద్ద భారీ అన్న ప్రసాద వితరణను యాదవ సంఘం వారు భక్తులు నిర్వహించారు. స్థానిక రుద్రభూమి వద్ద గల కనకదుర్గ ఆలయంలో మెట్ల కోనేరు వద్ద గల బాలా త్రిపుర సుందరి సమేత ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో, శ్రీ శోభనాద్రి లక్ష్మీనరసింహ వేద శాస్త్ర పాఠశాలలో సరస్వతి అలంకారంలో విశేష పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని వడ్లమాను కనకదుర్గ ఆలయంలో కలవ పువ్వులతో అమ్మవారి అలంకరణ విశేషంగా ఆకర్షించింది. మండల పరిధిలోని వట్టి గుడిపాడు సెంటర్లో రామాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సరస్వతి అలంకారంలో ప్రత్యేక పూజలు అక్షరాభ్యాసాలునిర్వహించారు. తోటపల్లిలో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. విద్యార్థులు పుస్తకాలకు పూజలు చేసి పుస్తకాలు పెన్నులు పంచడం జరిగింది. ఈ కార్యక్రమాలు భక్తులకు సంఖ్యలో పాల్గొన్నారు.



# ఏలూరు... గుడ్ గవర్నెన్స్

- రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన ఏలూరు జిల్లా
- అవిరళ కృషికి దక్కిన గుర్తింపు
- పిజిఆర్ఎస్ లో అందిన వినతుల్లో 98.50 ఆడిట్ పూర్తి...



ప్రభాతవార్త....ఏలూరు, అక్టోబరు, 9: రాష్ట్ర స్థాయిలో ప్రతి జిల్లా నుండి పరిష్కరించిన పిజిఆర్ఎస్ అర్జీల ఆడిట్ లో అనగా ఫిర్యాదుదారుల సంతృప్తి స్థాయిని తెలుసుకోవడంలో రాష్ట్రంలో ఏలూరు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లాలో పిజిఆర్ఎస్ లో అందిన అర్జీల్లో 2939 పరిష్కరించిన వాటిల్లో 2895 అర్జీలకు సంబంధించి పిర్యాదుదారుల సంతృప్తిస్థాయిని తెలుసుకోవడం



జరిగింది. పరిష్కార తీరును క్షేత్రస్థాయిలో ఆడిట్ నిర్వహించి 98.50 శాతంతో ఏలూరు జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రజల నుంచి స్వీకరించబడిన వినతుల పరిష్కార నిమిత్తం సంబంధిత అధికారికి పిజిఆర్ఎస్ ఆన్ లైన్ పోర్టల్ ద్వారా పంపడం జరుగుచున్నది. సంబంధిత అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించి పిర్యాదుదారుని సంప్రదించి నాణ్యమైన పరిష్కార నిమిత్తం పిర్యాదుదారుని సంతృప్తి అంతిమ ధ్యేయంగా సదరు పిర్యాదుదారుని అనుమతితో ముంగించడం జరుగుచున్నది. పరిష్కరించిన పిజిఆర్ఎస్ అర్జీల నాణ్యత పరిశీలన నిమిత్తం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వారి ఆదేశాలతో జిల్లాలో అత్యధికంగా పిర్యాదులు అందుతున్న రెవిన్యూ, పంచాయితీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ, పోలీసు శాఖ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, వ్యవసాయశాఖ, మరియు ఇతర శాఖలకు చెందిన తర్ఫీదు పొందిన ఉద్యోగులను పిజిఆర్ ఎస్ ఆడిట్ నిమిత్తం నియమించారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల ప్రకారం వారి సూచనలు, మార్గదర్శకాల ప్రకారం సదరు ఆడిట్ టీమ్ వారు సంబంధిత శాఖల నుంచి పరిష్కరించిన పిర్యాదులను క్షుణంగా పరిశీలించి పిర్యాదుదారుడు సంతృప్తిస్థాయిని తెలుసుకొని సంబంధిత పిర్యాదుదారుని ఫోన్ లో సంప్రదించి అర్జీదారు సంతృప్తిస్థాయిని తెలుసుకోవడం జరుగుచున్నది. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి నేతృత్వంలో ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ(మీకోసం) ద్వారా అర్జీల పరిష్కారంలో జిల్లా యంత్రాంగం సమర్ధవంతంగా పనిచేస్తుందనడానికి ఇదొక నిదర్శనం. ఈ సందర్భంగా పిజిఆర్ఎస్ నోడల్ అధికారి, ఏలూరు డిఎల్ డివో లక్ష్మిని మరియు సంబంధిత సిబ్బందిని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అభినందించారు.

## మద్యం షాపుల దరఖాస్తుల గడువును అక్టోబరు 11 వరకు పొడిగించిన అబ్కారీ శాఖ.

### - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




భీమవరం అక్టోబర్ 9 ప్రభాతవార్త : విభిన్న వర్గాల నుండి అందిన వినతుల మేరకు మద్యం షాపుల కోసం నిర్దేశించిన దరఖాస్తుల సమర్పణ గడువును ప్రభుత్వం అక్టోబరు 11 వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. అన్ లైన్ తో సహా అన్ని విధానాలలో 11వ తేదీ రాత్రి 7.00 గంటలలోపు దరఖాస్తులు స్వీకరణ గడువు ముగుస్తుందన్నారు. అక్టోబరు 12, 13 తేదీలలో దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి, 14వ తేదీ మద్యం షాపుల కోసం లాటరీ తీస్తారని తెలిపారు. అదే రోజు కేటాయింపు ప్రకియను పూర్తి చేస్తామని, అక్టోబరు 16 వ తేదీ నుండి నూతన మద్యం విధానాన్ని అనుసరించి ప్రవేటు మద్యం షాపులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. జిల్లాలోని 175 మద్యం షాపులకు బుధవారం సాయంత్రం నాటికి సుమారు 3,200 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. కాబట్టి ప్రతి దరఖాస్తుదారునికి లాటరీ నిర్వహించే ప్రదేశం, సమయం వివరాలు వారి మొబైల్ కు ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేయాల్సి ఉంటుందని కలెక్టర్ సూచించారు. మద్యం దుకాణాలకు లాటరీ నిర్వహణ నిబంధనల మేరకు పటిష్టవంతంగా పారదర్శకంగా నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఎక్సైజ్ అధికారులకు సూచించారు.

## ముగ్గురిని పొట్టన పెట్టుకున్న పందెంకోడి

### కోడికి ఈత నేర్పుతూ ఒకే కుటుంబంలో తండ్రి ఇద్దరు కుమారుల దుర్మరణం - దసరా రోజుల్లో గ్రామంలో విషాదం


ఏలూరు. ప్రభాతవార్త : దసరా సెలవులు ఆ ఇంట్లో విషాదాన్నే నింపాయి.చదువుకునే పిల్లలు సరదాగా కోడిపుంజుకు ఈత నేర్పుదామని కాలువలు దిగి కొట్టుకుపోయారు. వారిని రక్షించబోయి తండ్రి చనిపోయాడు.ఏలూరు జిల్లా పెదవేగి మండలం కవ్వగుంట గ్రామంలో బుధవారం ఈ విషాద సంఘటన చోటు చేసుకుంది. పందెం కోళ్ళు బలం పుంజుకోవడం కోసం నీళ్లలో ఈతను కూడా నేర్పుతారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన శెట్టిపల్లి వెంకటేశ్వరరావు అతని కుమారులు ఇద్దరు మణికంఠ సాయికుమార్ కోడి పుంజును తీసుకుని పోలవరం కుడి కాలువలో దిగారు. కాలువ ఫుల్ గా ఉండడంతో వారు నీళ్లలో కొట్టుకుపోయారు. కోడి పారిపోబోతుండగా దానిని పట్టుకునేందుకు లోతైన నీళ్లలోకి వెళ్లిపోవడంతో వారు తీవ్ర ప్రమాదానికి గురయ్యారు. అది గమనించిన తండ్రి వెంకటేశ్వరరావు వారి వెనుకే వెళ్లడంతో అతను కూడా ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది. మృతదేహాల కోసం గాలించగా వెంకటేశ్వరరావు మణికంఠ






మృతదేహాలు దొరికాయి. మరో కుమారుడు సాయికుమార్ మృతదేహం కోసం గాలిస్తున్నారు. పెదవేగి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భగత్ సింగ్ విజ్ఞాన కేంద్ర సేవలు భేష్



ప్రభాతవార్త నరసాపురం :నరసాపురం అక్టోబర్ 9 మీరా స్మారక గ్రంథాలయం భగత్ సింగ్ సేవా విజ్ఞాన కేంద్రం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయ మైనవని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ గోపీచంద్ వైన్ కాలేజ్ మాజీ ప్రిన్సిపల్ పొన్నాడ సుబ్రహ్మణ్యం ఇరువురు కొనియాడారు స్థానిక మీరా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ఇరువురు చేతులతో పచ్చ రిబ్బన్ను కత్తిరించి ప్రారంభించారు ఈ సందర్భంగా గోపీచంద్ సుబ్రహ్మణ్యంలు మాట్లాడుతూ గ్రంథాలయ విజ్ఞాన కేంద్రం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషను పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విధంగా బుక్స్ మరియు రీడింగ్ హాల్ తో పాటు ఉచిత కంప్యూటర్ శిక్షణ ప్రారంభించడం గ్రంథాలయ నిర్వహణ కమిటీ మంచి సేవా దృక్పథంతో దాతల సహకారంతో చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొని ఆడారు నిత్యం ఈ గ్రంథాలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న మంచి సేవా కార్యక్రమాల వల్ల విద్యార్థులకు విజ్ఞానాన్ని మహిళలకు ఉపాధి అవకాశాల్ని అందిస్తూ మరియు కంప్యూటర్ నైపుణ్యా శిక్షణ అందజేయటం మంచి పరిణామం అన్నారు ఇలాంటి మంచి సేవా కార్యక్రమాలకు స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కాలేజ్ నుండి సహకారం అందిస్తామన్నారు అనంతరం గ్రంథాలయ నిర్వహణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కవురు పెద్దిరాజు ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ ఈ గ్రంథాలయం ప్రారంభం నుండే విజ్ఞానాన్ని అందిస్తూ బుక్స్ ని అందుబాటులో ఉంచామన్నారు దీనిని మరింత అభివృద్ధి చేసి విజ్ఞాన సేవా కార్యక్రమాలను చేపట్టామన్నారు నిత్యం జాతీయ నాయకులు మహనీయుల వర్ధంతులు జయంతులు కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థి యువకుల్లో దేశభక్తి భావాలను పెంపొందిస్తున్నామన్నారు సంక్రాంతి ఉగాది సందర్భంగా సాంస్కృతిక క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు దాతల సహకారంతో ఉచిత కుట్టు శిక్షణ



కేంద్రాన్ని గతంలో ప్రారంభించమన్నారు ప్రస్తుతం స్వర్ణాంధ్ర విద్యాసంస్థల సౌజన్యంతో ఉచిత కంప్యూటర్ శిక్షణను ప్రారంభించామన్నారు విజ్ఞాన కేంద్రం నిర్వహణకు పొన్నాడ సుబ్రహ్మణ్యం వారి శ్రీమతి పద్మావతి గారు ఆర్థిక సహకారాన్ని విలువైన బుక్స్ ని అందజేశారన్నారు ఈ యొక్క ఉచిత కంప్యూటర్ శిక్షణకు టీచరుగా ఉమెన్స్ కాలేజ్ అధ్యాపకులు గుత్తులు సాగర్ శిక్షణ ఇస్తున్నారు అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో కుట్టు శిక్షణా టీచర్ ఝాన్సీ విజ్ఞాన కేంద్ర నిర్వహణ కమిటీ సభ్యులు కవురు నరసింహస్వామి నోములకొండ తెలగం శెట్టి సత్యనారాయణ గుబ్బల చిన్ని పొగాకు నారాయణరావు కడలి రవి గుబ్బల వెంకటేశ్వరరావు ఎండి జాన్ సిర్రా నాని బాబు తదితరులు పాల్గొన్నారు

## తణుకు ఏరియా మద్యం టెండర్లకు అనూహ్య స్పందన


### -బుధవారం 5.30 గంటలకు 10.64 కోట్ల ఆదాయం.



తణుకు ( ప్రభాతవార్త) :మద్యం టెండర్లకు దరఖాస్తులు స్వీకరణ బుధవారమే ఆఖరి రోజని ముందుగా ప్రకటించిన నేపథ్యంలో ఆశవహుల తాకిడి అనూహ్యంగా పెరిగింది. తణుకు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల 33 మద్యం షాపులకు సంబంధించి 5.45 నిమిషాల వరకూ అందిన సమాచారం మేరకు తణుకు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అప్లికేషన్ ఫీజు రూపంలో 532 దరఖాస్తుదారుల నుంచి 10 కోట్ల 64 లక్షల రూపాయలు ఆదాయం రావడం జరిగింది. ప్రారంభ దశలో దరఖాస్తు దారులు తాకిడి మందగించడంతో ప్రభుత్వం అనుకున్న లక్ష్యానికి చేరలేదని కారణంతో దరఖాస్తుల స్వీకరణ ఈనెల 11వ తేదీ వరకు పెరిగిన సందర్భంగా దరఖాస్తుదారులు మరింతగా పెరిగే అవకాశం ఉందని అధికారులు అందిన వేస్తున్నారు.

## శ్రీ కనకదుర్గ అమ్మవారికి ఎమ్మెల్యే పితాని దంపతులు ప్రత్యేక పూజలు

పెనుమంట్ర-ప్రభాతవార్త : మండల కేంద్రం పెనుమంట్రలో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారిని దేవీ శరన్నవరాత్రులలో భాగంగా ఏడవ రోజు అమ్మవారు మూలా నక్షత్రం సరస్వతీ దేవి అలంకారం కావడంతో ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అనంతలక్ష్మీ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ అధికారులు ఎమ్మెల్యే దంపతులకు పూర్ణకుంభంతో మంగళ వాయిద్యాలు వేద పండితుల వేద గోష మధ్య ఘన స్వాగతం పలికారు. అమ్మవారికి నూతన వస్త్రాలు సమర్పించారు. కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం పెనుమంట్ర భవాని దీక్ష శిబిరాన్ని సందర్శించారు. గురు భవాని గంటా వీర వెంకట సత్యనారాయణ (వాసు) ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విద్యార్థిని విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేశారు ఈ సందర్భంగా పితాని సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలని సూచించారు. భక్తి ముక్తికి మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో



తెలుగుదేశం పార్టీ నాయకులు వెలగల బుల్లి రామిరెడ్డి, గంట వీర వెంకట సత్యనారాయణ, నరాలశెట్టి వెంకటేష్, వరికుటి సాయి కిషోర్, పాల్గొన్నారు.



విధి ఒక విషవలయం రోడ్డుక మహా నరకం.... ప్రభాతవార్త నరసాపురం



నరసాపురం మార్కెట్లో బుధవారం సరస్వతీ దేవికి పూజలు చేసిన మహిళలు. ప్రభాతవార్త నర్సాపురం



## ఫిర్యాదులు పరిష్కారంలో సమన్వయంతో పని చేయాలి - జెసి రాహుల్ కుమార్ రెడ్డి

పోడూరు,అక్టోబర్ 09, ప్రభాతవార్త: ప్రజా ఫిర్యాదులు పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం పోడూరు తహసిల్దారు కార్యాలయంలో జరిగిన "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక " మండల కో-ఆర్డినేషన్ మీటింగ్ కు జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రజా సేవ చేయడం అదృష్టంగా భావించాలన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎన్నో వ్యయ ప్రయాసలతో వస్తారని తెలిపారు. కనుక అధికారులు అందరూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అంకిత భావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## నిండు ప్రాణాన్ని బలి తీసిన సెల్ ఫోన్



చాట్రాయి, అక్టోబర్ 9, ప్రభాతవార్త : ఒక నిండు ప్రాణాన్ని సెల్ ఫోన్ బలి తీసుకున్న సంఘటన చాట్రాయి మండలం బూరుగు గూడెం గ్రామంలో బుధవారం జరిగింది. యువకుడికి వివాహమై ఆరు నెలల లోపే అనంత లోకాలకు వెళ్లిపోవడంతో బూరుగు గూడెం గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. బురుగు గూడెం గ్రామానికి చెందిన ములగాల సత్యనారాయణ కుమారుడు రామకృష్ణ(25) పొలంలోకి కాలువ గట్టు పైనుండి సెల్ఫోన్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రహదారిలో గొయ్యి రావటంతో ఒక్కసారిగా గోతులో పడటంతో రామకృష్ణ కాలువలో పడిపోయాడు. కాలవలో నీరు పుష్కలంగా ఉండటంతో ఊపిరి ఆడక పోవడంతో కాలవలో పడిన కొద్దిసేపటికి రామకృష్ణ మృతి చెందినట్టు తెలుస్తోంది. రామకృష్ణ కాలవలో పడిన విషయం తల్లిదండ్రులకు కుటుంబీకులకు తెలియడంతో రామకృష్ణ కోసం కాలువలో గాలింపు చేయగా మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని చూసి కుటుంబీకులు బోరున విలపించారు. చేతికి వచ్చిన కొడుకు కళ్ళముందే మృతి చెందటాన్ని తండ్రి సత్యనారాయణ గుండెలు బాదుకుంటూ బోరున విలపించారు.రామకృష్ణ భార్య,తల్లి కుటుంబీకులు మృతదేహం వద్దకు వచ్చి లబోదిబో అంటూ సోకాలు పెట్టారు.

**సెల్ ఫోను ఎంత పని చేసింది?**

సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపొద్దు అంటూ పోలీసులు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ప్రజల్లో ఎక్కడచైతన్య వచ్చిన దాఖలాలు లేవు. సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతాయని పోలీసులు కళ్లకు కట్టినట్టుగా కథనాలు ప్రచారం చేస్తున్నప్పటికీ యువత ఏమాత్రం మారడం లేదనటంలో ఎటువంటి సందేహం లేదు.ఒక నిండు ప్రాణం సెల్ ఫోన్ వల్ల మృతి చెందడంతో ఆ కుటుంబ పరిస్థితి ఈ విధంగా ఇబ్బందులకు గురవుతుందో చెప్పనలవి కాకుండా ఉంది.

## 100 రోజుల్లో నిర్ధేశించిన ఇళ్ల నిర్మాణాల లక్ష్యాలు పూర్తిచేయాలి...
### - జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.



ప్రభాతవార్త ఏలూరు, అక్టోబరు, 9: జిల్లాలో 100 రోజుల్లో నిర్ధేశించన ఇళ్ల నిర్మాణాల లక్ష్యాలు ఖచ్చితంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలో ఇళ్ల నిర్మాణాల 100 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రగతిపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా గృహనిర్మాణ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా రోజుకు కనీసం 54 ఇళ్లు నిర్మాణాలు పూర్తిచేయాలని స్పష్టం చేశారు. అదే విధంగా స్టేజ్ కన్వర్షన్ సంబంధించి బేస్ మెంట్ లెవల్, రూఫ్ లెవల్ తదితర స్థాయిల్లో పురోగతి ఉండాలన్నారు. యన్.టి.ఆర్. రూరల్ హౌసింగ్ కు సంబంధించి ఆయా ఇళ్ల పరిశీలన వారం రోజుల్లో పూర్తిచేయాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణ అన్ని అంశాల్లోను జిల్లాను ముందంజలో ఉంచాలని సూచించారు. సమావేశంలో హౌసింగ్ పిడి జి. సత్యనారాయణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటర్లను చేర్పించండి -తోట సీతారామలక్ష్మి.

భీమవరం అక్టోబర్ 9 ప్రభాతవార్త : భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ విస్తృతస్థాయి సమావేశం భీమవరంలోని నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ టిడిపి రాష్ట్ర పాలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మీ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ త్వరలో ప్రారంభించబోవు తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు పునరుద్ధరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మార్చి 2025లో జరుగు ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల శాసనమండలి సభ్యుల ఎన్నికకు డిగ్రీ పూర్తి చేసినటువంటి వారిని ఓటరుగా నమోదు నవంబర్ 26వ తేదీలోపుగా చేర్పించాలని తెలిపారు. టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ టిడిపి సభ్యత్వ నమోదులో క్లస్టర్,యూనిట్,బూత్ ఇన్చార్జిలు కీలక పాత్ర వహించి అత్యధిక శాతం సభ్యత్వాలు చేయించాలని కోరారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ టిడిపి సభ్యత్వ నమోదు పట్టభద్రుల ఓటర్ నమోదులో ప్రతి ఒక్క కార్యకర్త పాల్గొన్నారు.



## సరస్వతి దేవి రూపంలో శ్రీ కామాక్షి అమ్మవారు దర్శనం



పెనుమంట్ర, అక్టోబర్-09, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరులో వేంచేసియున్న శ్రీ కంచి కామాక్షి దేవి అమ్మవారు దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని బుధవారం మూలా నక్షత్రం సందర్భంగా చదువుల తల్లి సరస్వతిగా భక్తులను అనుగ్రహించినారు. తెల్లని కలువలతో అలంకార భూషితురాలై శ్వేతాంబరాలతో హంస వాహినిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కొండవేటి వంశీకృష్ణ బృంద ఆధ్వర్యంలో 100 మందికి పైగా విద్యార్థినీ విద్యార్థులతో సరస్వతీ పూజలు చేయించడం జరిగినది. పూజలో పాల్గొన్న విద్యార్థులకు సరస్వతీ మాత చిత్రపటాలను ప్రణయ్ ట్యూషన్ సెంటర్ వారు అందించారు. దాతలు మేడపాటి ఫణీంద్ర రెడ్డి,విష్ణు శ్రీ, లిషిత, సతీష్ రెడ్డి, కావ్య, సత్తి శ్యాంప్రసాద్ రెడ్డి, కృష్ణవేణి, కోయి సురేష్, కడలి సత్యనారాయణ,(సత్యనారాయణ కూల్డ్రింక్స్ )సిహెచ్ మనోజ్ కుమార్, భాస్కర శర్మ, గొలుగురి సత్య సాయి నాగేశ్వర్రెడ్డి, ధనలక్ష్మి,సత్య సూర్య నారాయణ రెడ్డి, సత్తి వీర్రెడ్డి, బేతిరెడ్డి లీలా కృష్ణారెడ్డి అండ్ ఫ్రెండ్స్ తదితరులు విద్యాసామగ్రిని అందించారు. అనంతరం భక్తులకు అమ్మవారి ప్రసాదాన్ని కర్రి అచ్యుత రామారెడ్డి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, పంచ గ్రామ విశ్వబ్రాహ్మణ సోదరులు, భక్తజనులు తదితరులు పాల్గొన్నారు.

## భట్లమగుటూరులో పొలం-పిలుస్తోంది కార్యక్రమం



పెనుమంట్ర-ప్రభాతవార్త : మండలంలోని భట్లమగుటూరు గ్రామంలో పొలం-పిలుస్తోంది కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సంధ్బంగా మండల వ్యవసాయ అధికారిని ఏ జోషిలా మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో ఎం టి యు-1318 రకంలో ఎక్కువగా బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు గుర్తించడం జరిగిందని అన్నారు. అయితే ఈ తెగులు చిరుజల్లులు పడటం వల్ల ఒక చేను నుండి వేరొక చేనుకి ఈ వ్యాధి వ్యాప్తి జరుగుతుందని అన్నారు. అందుచేత వీలైతే తెగులు సోకిన పొలం నుండి నీటిని మురుగు బోదుల ద్వారా బయటికి పంపాలే తప్ప చేను నుండి చేను ద్వారా నీటిని పంపే విధంగా చూడకూడదని అన్నారు. ఈ విషయంలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం వరి పంట చిరు పొట్ట దశలో ఉన్నది కాబట్టి తప్పకుండా 20 నుండి 25 కేజీల ఎంఒపి, పొటాష్ ఎరువును వేయాలని తెలిపారు. అయితే ఈ బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు గుర్తించిన వరి చేలలో యూరియాని తాత్కాలికంగా ఆపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది అధిక సంఖ్యలో రైతులు కౌలు రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు పై శిక్షణ తరగతులు



పెనుమంట్ర-ప్రభాతవార్త : పెనుమంట్ర మండల పరిషత్ కార్యాయంలో ధాన్యం కొనుగోలు పై వ్యవసాయ సహాయకులు, హెల్పర్లకు, రైస్ మిల్లర్స్ ప్రతినిధులకు, కస్టోడియన్ ఆఫీసర్స్, సొసైటీ సీఈఓలకు పౌరసరఫరాల వారి ఆధ్వర్యంలో బుధవారం శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ వై రవికుమార్, మండల వ్యవసాయ అధికారి జోషిలా మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ లో ధాన్యం సేకరణ నిమిత్తం నియమించేటటువంటి సిబ్బంది అందరూ కూడా ఈ శిక్షణా తరగతులు పూర్తిగా శిక్షణ తీసుకుని ధాన్యం కొనుగోలులో ఏ విధమైన ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. అలాగే వరి పంట మద్దతు ధర క్వింటాళ్లకు గ్రేడ్ ఏ రకానికి రూ. 2320/- మరియు సాధారణ కామన్ రకానికి రూ. 2300/- గా ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు.

## ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించండి
### - వ్యవసాయ అధికారి శివశంకర్




చాగ్రాయి, అక్టోబర్9, ప్రభాతవార్త : రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులను పొందాలని మండల వ్యవసాయ అధికారి శివశంకర్ చెప్పారు. మండలంలోని కొత్తగూడెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొలాలను పరిశీలించి అనంతరం రైతు సేవా కేంద్రం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు కాంప్లెక్స్ చెరువులకు స్వస్తి పలకాలని సూటి ఎరువుల వల్ల కలిగే ప్రయోజనాలను గురించి ఆయన వివరించారు. చిగుళ్ల ఉద్రిక్తను తగ్గించడంతోపాటు పురుగుల తీవ్రతను తగ్గించుకునేందుకు తగు సస్యరక్షణ పద్ధతులు గురించి ఆయన చెప్పారు. యాజమాన్య పద్ధతులు పై రైతులకు అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందనితెలిపారు. పురుగు మందులకు ఎరువులకు ఎక్కువగా ఖర్చు లేకుండా ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి సారించాలని ఆయన తెలివి చెప్పారు. క్షేత్రస్థాయి పరిశీలనగా రైతులకు మొక్కలకు బలాన్ని ఇచ్చే కషాయం,మరియు నిమ్మకాయ రసంతో కలిపి ఏ విధంగా తయారు చేయాలో పొలంలోనే డెమో ప్రదర్శించి కళ్ళకు కట్టినట్లు చూపించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, కొత్తగూడెం మాజీ సర్పంచ్ చల్లగుళ్ళ రాజారత్నం , శేఖర్, పలువురు రైతులు పాల్గొన్నారు.

## శివాత్మానందాశ్రమంలో శ్రీ లలితా యజ్ఞం




కాళ్ల అక్టోబర్ 8,(ప్రభాతవార్త) : మండల కేంద్రమైన కాళ్ల శివాత్మానంద ఆశ్రమంలో 71వ శరన్నవరాత్ర వార్షిక మహోత్సవాలు సందర్భంగా శ్రీ లలిత యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 1000 మంది భక్తులచే శ్రీ చక్ర మెరువులచే శ్రీ రాజరాజేశ్వరి దేవికి సహస్ర కుంకుమార్చన నిర్వహించారు. యజ్ఞంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. లోక కళ్యాణార్థం పూర్వం మునులు, రాజులు యజ్ఞ యాగాలు చేసేవారన్నారు. ప్రతి సంవత్సరం శరన్నవరాత్రుల సమయంలో ఆశ్రమం నందు శ్రీ లలిత యజ్ఞం చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ ఏడాది రంగ రంగ వైభవంగా శ్రీ లలిత యజ్ఞం నిర్వహించడం జరిగిందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో యజ్ఞంలో పాల్గొన్నారు.

## కాలువలో పడి గల్లంతైన భవానీ భక్తుడి మృతదేహం లభ్యం

తణుకు ( ప్రభాత వార్త): ప్రమాదవశాత్తూ కాలువలో పడి గల్లంతైన తణుకు మండలం తేతలి గ్రామానికి చెందిన భవానీ భక్తుడు కాజా దుర్గాప్రసాద్ (23) మృతదేహాన్ని బుధవారం గుర్తించారు. భవానీ మాల ధరించిన దుర్గాప్రసాద్ మంగళవారం రాత్రి స్నానం చేసేందుకు కాల్వలోకి దిగాడు. అయితే నీటి ప్రవాహం ఉధృతంగా ఉండటంతో గమనించని దుర్గాప్రసాద్ కొట్టుకుపోయాడు. పోలీసులు, ఫైర్ సిబ్బందితోపాటు స్థానికులు దుర్గాప్రసాద్ ఆచూకీ కోసం గాలించారు. అయితే బుధవారం మధ్యాహ్నం పైడిపర్రు వంతెన వద్ద మృతదేహం లభ్యమైంది. స్థానికంగా కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్న దుర్గాప్రసాద్ మూడు నెలల క్రితం ప్రేమవివాహం చేసుకుని తల్లిదండ్రులతో కలిసి జీవిస్తున్నాడు. మృతదేహానికి తణుకు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. స్థానిక ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణతోపాటు గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు చుంచుల వెంకటేశ్వరరావు రూ. 10 వేలు చొప్పున దుర్గాప్రసాద్ కుటుంబ సభ్యులకు తక్షణ ఆర్థిక సాయంకింద అందజేశారు. తణుకు రూరల్ ఎస్సై జీఎస్వీ మూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామాభివృద్ధి ప్రణాళికలో ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలి

అత్తిలి - అక్టోబర్ 9( ప్రభాత వార్త ):పంచాయతీలు తయారు చేసే అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళిక తయారుచేయటం లో పంచాయతీ ప్రజా ప్రతినిధులు పూర్తిగా భాగస్వాములు ఐనప్పుడే సమగ్ర ప్రణాళిక రూపుదిద్దుకోగలదని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ బి. రమణ అన్నారు. అత్తిలి మండల పరిషత్ కార్యాలయం లో పంచాయతీ రాజ్ వార్షిక ప్రణాళిక తయారుపై ఉప సర్పంచులు , గ్రామానికి ఇద్దరేసి వార్డు సభ్యులకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని రమణ ప్రారంభించారు. ప్రతీ పంచాయతీ ఒక అంశంపై ప్రత్యేక దృష్టిపెట్టి దానికోసం 25 శాతం ఖర్చుచేసేలా ప్రణాళిక ఉండాలన్నారు. వృద్ధులు , వికలాంగులు , పిల్లలకోసం అమలుచేసే పథకాలపై కూడా దృష్టిపెట్టాలన్నారు. ప్రతీ పథకంలో ఇతర శాఖలనుకూడా భాగస్వామ్యం చేయాలని కోరారు. ప్రజాప్రతినిధులు పునశ్చరణ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పారిశుధ్యం , మంచినీరు తదితర 9 అంశాలను తెలియజేయాలని అధికారులను కోరారు. తొలి రోజు శిక్షణ లో సాధారణ పరిపాలనా విధానం , పంచాయతీ సమావేశం , గ్రామ సభలు , అధికారాలు , చెల్లింపుల విధివిధానాలు , కార్యదర్శి అధికారాలు , విధులు , ఘన వ్యర్థాల నిర్వహణ , పంచాయతీ రాజ్ చట్టం, సొంత ఆదాయ వనరులు, త్రాగునీటి సరఫరా , వీధి దీపాల నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. అత్తిలి ఎంపిపి సుంకర నాగేశ్వరరావు , ఎంపిడిఓ పి . శ్యాముయ్యల్ , విస్తరణాధికారి శ్రీనివాస్ రిసోర్స్ పర్సన్లు , పాల్గొన్నారు.



## పాముకాటుకు చిన్నారి మృతి



గ్రామానికి చెందిన విస్సంపల్లి రవికుమార్ జయమ్మల కుమార్తె లౌక్య(9) నిద్ర లేచి కాల కృత్యాలు తీర్చుకునే సమయంలో పాము కాటు వేయడంతో చిన్నారి భయంతో కేకలు పెట్టింది. తల్లిదండ్రులు బయటికి వచ్చేసరికి పాము అక్కడి నుండి వెళ్ళిపోతుండటంతో పాముని చంపారు. చిన్నారి లౌక్యకు వైద్య సేవలు అందించేందుకు తీసుకు వెళ్లేందుకు ప్రయత్నించగా చిన్నారి మృతి చెందినట్లు తల్లిదండ్రులు తెలియజేస్తున్నారు.

## వృత్తి నైపుణ్య పెంపొందించుకోండి...



ఉండి. అక్టోబర్9. ప్రభాత వార్త : ఐటిఐ విద్యార్థులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉద్యోగ అవకాశాలను అందుపుచ్చుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కనుమూరు రఘురాం కృష్ణంరాజు పిలుపునిచ్చారు. ఉండి ఐటిఐ కళాశాలలో వివిధ కోర్సులలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఉత్తీర్ణత పత్రాలను రఘురాం కృష్ణంరాజు చేతుల మీదుగా బుధవారం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరాజు అధ్యక్షత వహించారు. ఈ సభను ఉద్దేశించి రఘురా కృష్ణంరాజు మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభ ప్రదర్శించాలన్నారు. వృత్తినైపుణ్యం పెంపొందించుకొని ఉద్యోగ అవకాశాలను అందుపుచ్చుకోవాలన్నారు. ఐటిఐ విద్యార్థులకు చక్కని సదా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఎక్కడో సుదూర ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పొందే కంటే మన ప్రాంతంలోనూ మన ఏరియాలోను ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆలోచన ప్రతి విద్యార్థికి ఉండాలన్నారు. మీరు జీవితంలో ఉన్నత స్థితికి వెళ్ళినప్పుడు మీరు చదువుకున్న కళాశాలకు ఇతోతికంగా సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో సెల్ఫోన్ మెకానిజం బాగా ఉందని దానిని కూడా ఒక కోర్స్ కింద పెట్టి విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వాలని కళాశాల యాజమాన్యానికి సూచించారు.

### శ్రీ సరస్వతిదేవిగా జగదాంబ అమ్మవారు దర్శనం



జీలుగుమిల్లి-ప్రభాతవార్త : మండల కేంద్రం జీలుగుమిల్లిలో వేంచేసి ఉన్న శ్రీ జగదాంబ అమ్మవారి ఆలయంలో దేవి నవరాత్రుల్లో ఏడవరోజు బుధవారం సరస్వతి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో చిన్నారులకు పాఠ్య పుస్తకాలను, పెన్నులు ఆలయ కమిటీ సభ్యులు కోలాధర్మరాజు ఆధ్వర్యంలో అందజేశారు. చిన్నారులకు ఆలయ అర్చకులు చిరంజీవి శర్మ ఆధ్వర్యంలో సరస్వతీ పూజ కార్యక్రమం నిర్వహించి అక్షర అక్షభ్యాసాన్ని చిన్నారులతో చేయించారు. చిన్నారులు తల్లిదండ్రులు చిన్నారులతో ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొండపల్లి ప్రసాద్ కమిటీ, కుందేటి సత్యనారాయణ, కోరుకొండ రామకృష్ణ,లక్ష్మీపతి, కలపాల శ్రీను,ఆలయ అర్చకులు పురిగళ్ళ దుర్గాప్రసాద్, కక్కిరాల మురళి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాళ్ళకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సరస్వతి దేవి అలంకరణలో లక్ష్మీదేవి



కాళ్ల అక్టోబర్ 9, (ప్రభాతవార్త): మండలంలోని కాళ్ళకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో లక్ష్మీశరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. లక్ష్మీదేవిని సరస్వతీ దేవిగా అలంకరించారు. అమ్మవారికి శ్రీ చక్ర అభిషేకం, కలశ స్థాపన, మండపారాధన కార్యక్రమములు గావించి, సామూహిక సహస్రనామ కుంకుమ పూజలు నిర్వహించారు. విద్యార్థులు సరస్వతి దేవి పూజ చేశారు. బాల బాలికలకు దేవస్థా నం వారు పుస్తకాలు పెన్నులు బహుకరించారు. భక్తులచే అష్టోత్తర శతనామార్చన ఆలయ ప్రదక్షణ తీర్థ ప్రసాద వినియోగం ఘనంగా జరిగినవి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. అరుణ్ కుమార్ తగు ఏర్పాట్లు చేశారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా



ప్రభాతవార్త కొయ్యలగూడెం అక్టోబర్ 9 : గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తా అని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కే. కిరణ్ కుమార్ సర్పంచ్ లకు తెలిపారు. కొయ్యలగూడెం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎంపీడీవో గా నూతన బాధ్యతలు చేపట్టిన కే కిషోర్ కుమార్ ను , మండలంలో ఉన్న వివిధ గ్రామ పంచాయతీల సర్పంచ్ లు బుధవారం కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సర్పంచ్ లతో మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసే దిశగా సర్పంచులు పనిచేయాలని, ఎప్పటికప్పుడు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, వేసవికాలంలో గ్రామాల ప్రజలకు మంచినీటి కొరత లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజవరం గ్రామపంచాయతీ సర్పంచ్ ఏలేటి చిన్న తుక్కయ్య, దిప్పకాయలపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ సున్నం శాంతకుమారి, బోడిగుడెం గ్రామపంచాయతీ సర్పంచ్ కడకట్ల గడ్డియ్య, అచ్చుతాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ మద్దిపాటి నాగమణి, గ్రామపంచాయతీ సర్పంచ్ లింగిశెట్టి అనంతలక్ష్మి, కన్నాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప్పల పద్మావతి, ముప్పిడి చినబాబు, మద్దిపాటి మాధవ, ఉప్పల కృష్ణ, లింగిశెట్టి శ్రీనివాస్, సున్నం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుకు అధికారులు సిద్ధం కావాలి,
### జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



పోడూరు, అక్టోబర్ 09,ప్రభాత వార్త :ధాన్యం కొనుగోలు ఏర్పాట్లకు అధికారులు సంసిద్ధత కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధికారులకు తెలిపారు. బుధవారం పెనుగొండ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం నందు ఖరీఫ్ సీజన్ ధాన్యము కొనుగోలు ఏర్పాట్లపై రెవిన్యూ, వ్యవసాయ శాఖలు, పరపతి సంఘాలు, రైస్ మిల్లర్స్ తో మండల స్థాయిలో అవగాహన కార్యక్రమం ఆయన నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్-2024-25 రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయుటకు అధికారులు అన్ని విధాలుగా సంసిద్ధత కావాలని అన్నారు. రైతులు వద్దనుండి ధాన్యం కొనుగోలుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లను ముందుగానే చేసుకోవాలన్నారు. దీనికి సంబంధించిన గన్ని బ్యాగ్స్ ను మిల్లర్ నుండి ముందుగా సేకరించుకుని రైతు సేవా కేంద్రాలకి చేర్చి భద్రపరుచు. కోవాలన్నారు. రైస్ మిల్లర్స్ అందరూ రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే తీసుకోవాలని వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని రైస్ మిల్లర్స్ కు సూచించారు. మిల్లర్లు ఎటువంటి ఆటంకాలు రైతులును పెట్టకుండా ధాన్యం తేమ పరీక్షను కరెక్టుగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ జి.అనితాకుమారి, మండల వ్యవసాయ అధికారి పి.స్పందన, ఎం.ఎల్.ఓ కె.రాధాకృష్ణ, ఎంపీడీవో పి సూర్యనారాయణ మూర్తి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వ్యవసాయ ఆధునిక విధానాన్ని రైతులు అలవర్చుకోవాలి




ప్రభాతవార్త కొయ్యలగూడెం అక్టోబర్ 9: పంట పొలాలకు డ్రోన్ ద్వారా ఎరువులు, పురుగు మందులు పిచికారి విధానాన్ని రైతులు అలవర్చుకోవాలని , మండల వ్యవసాయ శాఖ అధికారి చెన్నకేశవులు రైతులకు సూచించారు. మండలంలో సరిపల్లి కన్నాపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి చెన్నకేశవులు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు సూచించే పలు విధానాలను ప్రతి రైతు పాటించాలని ఆయన తెలిపారు. సేంద్రియ వ్యవసాయం గురించి హబ్ మేనేజర్ సోమశేఖర్ రైతులకు వివరించారు. పాడి పశువులు, గొర్రెల పెంపకం, పశుసంవర్ధక శాఖ లో ఉన్న స్కీములు గురించి పశువుల డాక్టర్ బి .ఆర్ .శ్రీనివాస్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కన్నాపురం సర్పంచ్ ఉప్పల పద్మకృష్ణ, ఎంపీటీసీ బాజీ, రైతు సోదరులు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## భీమవరం సుందరీకరణకు నడుం బిగించాలి:జె.సి. రాహుల్ కుమార్ రెడ్డి



భీమవరం అక్టోబర్ 9ప్రభాతవార్త : భీమవరం సుందరీకరణకు మున్సిపల్ అధికారులు నిరంతర కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు భీమవరం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ టి రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశం నందు జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు భీమవరం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి భీమవరం మున్సిపల్ కమిషనర్, వివిధ విభాగాల అధికారులు, ఇంజనీర్లతో సమావేశమై భీమవరం సుందరీకరణపై సుదీర్ఘంగా సమీక్షించారు. తొలుత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నమూనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భీమవరంను జిల్లా ప్రధాన కేంద్రం స్థాయికి తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికారులు నిరంతర కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ త్రినాధరావు, శానిటరీ అధికారి, ఎలక్ట్రికల్ ఇంజనీర్లు, వివిధ విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పవన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫ్రీజర్ బాక్స్ బహూకరణ




ప్రభాతవార్త కొయ్యలగూడెం అక్టోబర్ 9 :మానవతా దృక్పథంతో ఫ్రీజర్ బాక్సును అందజేయడం ఆశించదగ్గ విషయమని కన్నాపురం గ్రామ ప్రజలు తెలిపారు. మండలంలో కన్నాపురం గ్రామంలో ఎవరైనా చనిపోతే ఫ్రీజర్ బాక్స్ లో పెట్టడానికి, ఫ్రీజర్ బాక్స్ లేక అనేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రామానికి చెందిన ఈడుపుగంటి మనోహర్ చౌదరి , ఇంటర్నేషనల్ కమ్మ సంఘం ఫౌండేషన్ చైర్మన్ హైదరాబాద్ వారితో మాట్లాడడంతో వెంటనే కమ్మ సంఘం ఇంటర్నేషనల్ వారు సానుకూలంగా స్పందించి, విజయవాడ పవన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మైనేని సాయిబాబు ద్వారా ఉచితముగా ఫ్రీజర్ బాక్సులు కన్నాపురం గ్రామానికి అందజేశారు. కన్నాపురం గ్రామంలో ఉన్న ప్రజలంతా సాయిబాబు కు కృతజ్ఞతలు తెలిపారు. జీవన ఉపాధి కోసం ఇతర దేశాలలో ఉద్యోగ, ఉపాధి చేసుకుంటున్నా, వారి బంధువులు ఎవరైనా చనిపోతే , చనిపోయిన వ్యక్తిని రెండు రోజులు ఉంచడానికి ఇతర గ్రామాలకు వెళ్లి ఫ్రీజర్ బాక్స్ తీసుకువచ్చే వారిని, గ్రామానికి ఫ్రీజర్ బాక్స్ ఉండటం వల్ల ఇబ్బంది లేకుండా ఉంటుందని, ఇంటర్నేషనల్ కమ్మ సంఘం, పెళ్లి పిలుపుల సేవా సంఘం ఫౌండేషన్ చైర్మన్ పుల్లగుల్ల మధు పేర్కొన్నారు. ఇంతటి మంచి కార్యక్రమాన్ని చేయడానికి ముందుకు వచ్చిన ఈడుపుగంటి కంటి మనోహర్ చౌదరి గ్రామస్తులు అభినందించారు.


### ప్రభాతవార్తకు విలేకరులు కావలెను

తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో విలేకరులుగా పని చేయుటకు ఈదిగువ సెంటర్లలో అనుభవం ఆసక్తి ఉన్నవారు ప్రభాతవార్త విలేకరిగా పనిచేయుటకు కావలెను. ఏలూరు, తాడేపల్లిగూడెం, ఆచంట , పెనుగొండ, పెదవేగి, భీమడోలు, గణపవరం , ఆకివీడు,పోలవరం, చింతలపూడి, లింగపాలెం, మొగల్తూరు, బుట్టాయిగూడెం , దెందులూరు, పెంటపాడు, కామవరపు కోట మండలాలుకు పట్టణాలకు. ఖాళీగా ఉన్న సెంటర్లలో పనిచేయుటకు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కాంటాక్ట్ నెంబర్: 9440374577

# ఈ నెల 18న 'లవ్ రెడ్డి'

గీతాన్స్ ప్రొడక్షన్స్, సెహెరి స్టూడియో, ఎమ్జీఆర్ ఫిలిమ్స్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం లవ్ రెడ్డి. అంజన్ రామచంద్ర, శ్రావణి రెడ్డి హీరో హీరోయిన్లుగా నటస్తున్నారు. కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా స్వచ్ఛమైన ప్రేమకథగా నూతన దర్శకుడు స్మరన్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ప్రొడ్యూసర్స్ సునంద బి.రెడ్డి, రవీందర్ జి, మదన్ గోపాల్ రెడ్డి, నాగరాజ్ బీరప్ప, ప్రభంజన్ రెడ్డి, నవీన్ రెడ్డి లవ్ రెడ్డి చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సుమ, సుస్మిత, హరీష్, బాబు, రవి కిరణ్, జకరియా సహా నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. మైత్రీ మూవీ డిస్ట్రి



బ్యూటర్స్ ద్వారా లవ్ రెడ్డి సినిమా అక్టోబర్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. లవ్ రెడ్డి సినిమా నుంచి సెకండ్ సింగిల్ ప్రాణంకన్నా..లిరికల్ సాంగ్ రిలీజ్‌చేశారు. ప్రముఖగాయకుడు కైలా ఖేర్ పాడిన ఈ హార్ట్ బ్రేకింగ్ ఎమోషనల్ సాంగ్ మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుంటోంది. ప్రిన్స్, హెన్రీ కంపోజ్ చేసిన ఈ పాటకు కృష్ణ కాంత్ లిరిక్స్ అందించారు. ప్రాణంకన్నా ప్రేమించినా..ఆ ప్రేమనేతెంచావుగా.. అంటూ ప్రేమికుడి బాధను వ్యక్తం చేస్తూ సాగు తుందీ పాట. ప్రాణంకన్నా..పాటకు లవ్‌రెడ్డి మూవీ లో ఎంతో ఇంపార్టెన్స్ ఉండనుంది.

# 'వేట్టయన్ ది హంటర్' టైటిల్‌పై వివరణ

సూపర్ స్టార్ రజనీకాంత్ టైటిల్ పాత్రలో నటించిన చిత్రం వేట్టయన్–ది హంటర్. దసరా సందర్భంగా అక్టోబర్ 10న రిలీజ్ అవుతుంది. టిజె. జ్ఞానవేల్ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత సంస్థ లైకా ప్రొడక్షన్స్ సంస్థ బ్యానర్‌పై సుభాస్కరన్ ఈ సినిమాను నిర్మించారు. సురేష్ ప్రొడక్షన్స్‌తో కలిసి ఏసియన్ సునీల్, దిల్ రాజు ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఇక ఈ సినిమాను సీడెడ్ ఏరియాలో శ్రీ లక్ష్మీ మూవీస్ రిలీజ్ చేస్తోంది. ఈ క్రమంలో బుధవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో నిర్మాత సురేష్ బాబు మాట్లాడుతూ, వేట్టయన్ ది హంటర్ సినిమాను నేను, ఏసియన్ సునీల్, దిల్ రాజు కలిసి తెలుగులో రిలీజ్ చేస్తున్నాం. ఈ మూవీ మెయిన్ టైటిల్ ది హంటర్. అన్ని భాషల్లోనూ వేట్టయన్ ది హంటర్ అని రిలీజ్ చేస్తున్నారు. హంటర్ అనేదే ఈ చిత్రంలోని మెయిన్ పాయింట్. ఈ చిత్రంలో రజనీ కాంత్, అమితాబ్, ఫాహద్, రానా, మంజు వారియర్ ఇలా భారీ తారాగణం కనిపిస్తుంది. టిజె జ్ఞానవేల్ సెన్సిబుల్ డైరెక్టర్. ఇందులో రజనీకాంత్ కొత్తగా కనిపిస్తారని అనిరుధ్ కూడా చెబుతున్నారు. డబ్బింగ్ చిత్రాలంటే ఒకప్పుడు చిన్న చూపు ఉండేది. కానీ ఇప్పుడు అన్ని చిత్రాలు అన్ని భాషల్లోకి వెళ్తోంది. మనం అన్ని భాషల చిత్రాలను ఎంకరేజ్ చేస్తున్నాం. అందరూ సినిమాలను థియేటర్‌లకు వచ్చి చూడాలనే అనుకుంటున్నాం అన్నారు. దిల్ రాజు మాట్లాడుతూ, లైకా ప్రొడక్షన్స్‌లో వచ్చిన ఈ చిత్రాన్ని మేం ముగ్గురం కలిసి రిలీజ్ చేస్తున్నాం. తెలుగులో వేటగాడు అనే టైటిల్‌ను పెట్టాలని అనుకున్నారు. కానీ ఆ టైటిల్ వేరే వాళ్లకి ఆల్రెడీ ఉంది. తమిళంలోనూ ఒకప్పుడు కేవలం తమిళ టైటిల్స్ మాత్రమే పెట్టాలని అనుకున్నారు. కానీ ఇప్పుడు అంతా మారిపోతోంది. సినిమా గ్లోబల్‌గా ఎదిగింది. వేరే భాషల్లో అనువాద టైటిల్స్ దొరికితే పెడుతున్నారు. లేదంటే ఒకే టైటిల్‌ను అన్ని భాషల్లోనూ రిలీజ్ చేస్తున్నారు. ఒకే టైటిల్‌తో ఉంటే చాలా బెనిఫిట్స్ ఉంటాయి. ఏ టైటిల్ పెట్టినా కూడా సినిమా



బాగుంటేనే ఆడియెన్స్ చూస్తారు అన్నారు. రానా దగ్గుబాటి మాట్లాడుతూ, సినిమా అనే దానికి భాష లేదు.. హద్దుల్లేవు. కథను బట్టి ఈ చిత్రం ఎక్కడికైనా వెళ్లొచ్చు. ఇప్పటి వరకు రజినీకాంత్ చేసిన అన్ని సినిమాల్లోకెల్లా వేట్టయన్ చాలా భిన్నంగా ఉంటుంది. ఈచిత్రం భారీ తారాగణం తో వస్తోంది. రజినీకాంత్, అమితాబ్, ఫాహద్, మంజు వారియర్ ఇలా అన్ని పాత్రలు అద్భుతంగా ఉంటాయి.



# చందూమొండేటి,అభిషేక్ అగర్వాల్‌లకు నేషనల్ అవార్డ్

70వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సవం అట్టహాసంగా జరిగింది. ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా కార్తికేయ 2 జాతీయ అవార్డ్ గెలుపొందిన విషయం విదితమే. బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. 2022కి గానూ ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా నేషనల్ అవార్డ్ గెలుచుకుంది. ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో జాతీయ అవార్డుల ప్రదానోత్సం జరిగింది. కార్తికేయ 2 డైరెక్టర్ చందూ మొండేటి, నిర్మాత అభిషేక్ అగర్వాల్ రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతలు మీదుగా జాతీయ అవార్డును స్వీకరించారు.

# 'జిగ్రా' ప్రీ రిలీజ్ ఈవెంట్

ఆలియా భట్, వేదాంగ్ రైనా ప్రధాన పాత్రల్లో నటించిన జిగ్రా చిత్రం అక్టోబర్ 11న రిలీజ్ కాబోతోంది. జిగ్రా చిత్రాన్ని తెలుగులో ఏసియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ద్వారా రానా విడుదల చేస్తున్నారు. పాన్ ఇండియా డైరెక్టర్ ఎస్.ఎస్.రాజమౌళి, గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్‌లు విడుదల చేసిన జిగ్రా తెలుగు ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంది. ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్, రానా దగ్గుబాటి, సమంతలు ముఖ్య అథితులుగా విచ్చేశారు. త్రివిక్రమ్, సమంత చేతల మీదుగా బిగ్ టిక్కెట్ లాంచ్ చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఆలియా భట్ మాట్లాడుతూ, నేను మెసెజ్ చేసిన వెంటనే వచ్చిన త్రివిక్రమ్‌కి థాంక్స్. మీరు మాట్లాడిన ప్రతీ మాట గుండెల్ని తాకింది. ఆన్ స్క్రీన్‌లో సమంత రియల్ హీరో. సమంత తన నటనతో సినిమా పరిశ్రమలో నిలబడ్డారు. సమంతకు, నాకు సరిపోయే కథను త్రివిక్రమ్ రాస్తే బాగుంటుందనిపిస్తోంది. త్రివిక్రమ్ మాట్లాడుతూ నాకు ఇష్టమైన ఇద్దరు హీరోయిన్లు ఆలియా, సమంత ఇక్కడే ఉన్నారు. రజనీకాంత్‌కి అన్ని భాషల్లో ఫ్యాన్స్ ఉన్నారు. ఆ తర్వాత సమంతకే ఉన్నానిపిస్తుంది. జిగ్రా ట్రైలర్ చూస్తే, థియేటర్‌కు వచ్చి సినిమా చూడు అని పిలిచినట్లుగా అనిపించింది. జిగ్రా కోసం ఆలియా ఎంత కష్టపడ్డారో ట్రైలర్ చూస్తే అర్థం అవుతోంది. ఈ మూవీ కోసం ఫిజికల్‌గానూ కష్టపడ్డారు. కొన్ని సార్లు ట్రైలర్ చూస్తేనే సినిమా సూపర్ హిట్ అని చెప్పొచ్చు అన్నారు సమంత మాట్లాడుతూ,



ఆలియా నటన అంటే నాకు చాలా ఇష్టం. హీరోయిన్లుగా మాపై కొంత బాధ్యత ఉంటుంది. అమ్మాయిలు వారి జీవితాలకు వాళ్లే హీరోలు అని చెప్పేందుకు అప్పుడప్పుడు ఇలాంటి కథలు చెప్పాల్సి వస్తుంది. ఆలియా ఒకవైపు నటిస్తూనే, మరోవైపు సినిమాలు నిర్మిస్తూ ఉన్నారు. రాహుల్‌తో 15యేళ్ల బంధం,త్రివిక్రమ్‌తో మూడు చిత్రాలు చేశాను. సురేష్ ప్రొడక్షన్స్ నుంచి నాకు మంచి చిత్రాలు వచ్చాయి. వీళ్లంతా నా జిగ్రాలు అన్నారు. రానా మాట్లాడుతూ బాహుబలి కోసం ధర్మ ప్రొడక్షన్ ముందడుగు వేసింది. ఆలియా సేన జిగ్రాతో మరింత ఎక్కవ అవ్వాలని కోరుకుంటున్నాను. సమంతతో ఓ బేబీ చేశాం. వాసన్ బాలాకు ఆల్ ది బెస్ట్ అన్నారు. రాహుల్‌రవీంద్రన్ మాట్లాడుతూ, సమంత, ఆలియా వంటి నటీనటులు ఉండడం అదృష్టం. ఈ కథకు ఓకే చెప్పే టైంలో సమంతతోనే ఉన్నాను. నా జీవితంలో మంచి జరిగే ప్రతీ సందర్భంలో సమంత ఉంటుంది. ఆలియా భట్ అద్భుతమైన నటి. ఆమెతో నటించడం ఆనందంగా ఉంది అన్నారు. వేదాంగ్ రైనా మాట్లాడుతూ ఇక్కడకు రావడం ఇదే మొదటి సారి. తెలుగు ఆడియెన్స్ ఎంతో గొప్పగా స్వాగతిస్తున్నారు. జిగ్రాతో సిల్వర్ స్క్రీన్ మీదకు ఎంట్రీ ఇస్తున్నాను. అలియా నాకు ఎంతగానో సపోర్ట్‌గా నిలిచారు.



రష్మిక మందన్న నయా లుక్

మాచో స్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల ఫస్ట్ కొలాబరేషన్‌లో వస్తున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ విశ్వం. కావ్యా థాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ హై బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్‌పై టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. దోనేపూడి చక్రపాణి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో సినిమాపై హ్యుజ్ బజ్ క్రియేట్ చేశాయి. దసరా కానుకగా అక్టోబర్ 11న సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో గోపీచంద్ విలేకరుల సమావేశంలో విశ్వం మూవీ విశేసాలను పంచుకున్నారు.

**శ్రీనువైట్ల ఈ కథ నేరేట్ చేసినప్పుడు మీ ఇనిషియల్ ఫీలింగ్ ఏమిటి?**

శ్రీనువైట్లతో సినిమా చేయాలని చాలా బ్యాక్ అనుకున్నాం. గతంలో ఓ రెండు లైన్స్ చెప్పారు. అవి బావున్నాయి. తర్వాత విశ్వం కథ లైన్‌గా చెప్పారు. పాయిం ట్, గ్రాఫ్‌గా చాలా బావుంది. ఇందులో అన్నీ చక్కగా కుదురుతాయనిపించింది. తర్వాత అన్నీ తన స్టయిల్‌కి తగ్గట్టుగా చేసుకోవడానికి ఆయన ఏడు నెలలు సమయం తీసుకొని విశ్వం కథని ఫాం చేరు. **విశ్వం షూటింగ్‌లో మిమ్మల్ని ఎక్సయిట్ చేసిన ఎలిమెంట్స్ ఏమిటి?** శ్రీనువైట్లతో వర్క్ చేయడం ఎక్సైటింగ్ అనిపించింది. 24 అవర్స్ ఆయన సినిమా తప్పితే వేరేది ఆలోచించరు. ఆయనికి సహజంగా కోపం రాదు. ఒక ఆర్టిస్ట్‌కి కంఫర్ట్ జోన్ ఇచ్చి కావాల్సిన పర్ఫార్మెన్స్‌ని రాబట్టుకోవడంలో ఆయన మాస్టర్. ఆఫ్టర్ లౌక్యం తర్వాత అంత మంచి ఎంటరైట్‌మెంట్ విశ్వంలో కుదిరింది.

# ఎంటర్‌టైన్‌మెంట్ మూవీ 'విశ్వం' హీరో గోపీచంద్

**ఇందులో ట్రైన్ ఎపిసోడ్ హైలెట్‌గా ఉంటుందని విన్నాం?** శ్రీను వైట్ల వెంకీ సినిమాలో పాపులర్ ట్రైన్ ఎపిసోడ్ ఉంది కాబట్టి డెఫినెట్‌గా ఆయన నుంచి మరో ట్రైన్ ఎపిసోడ్ వస్తుందంటే కంపారిజన్ ఉంటుంఇ. అయితే అది వేరే జోనర్. ఇది వేరే జోనర్. అయితే ఈ కంపేరిజన్‌కి విశ్వం ట్రైన్ సీక్వెన్స్ రీచ్ అవుతుంది.



**విశ్వం యాక్షన్ ఎలా ఉంటుంది?**

యాక్షన్ డిజైన్ రవివర్మ చేశారు. ఒక స్లీక్ యాక్షన్‌గా చేద్దామని అనుకున్నారు. ఇందులో యాక్షన్ చాలా ఇంపాక్ట్ ఫుల్‌గా ఉంటుంది. ఇందులో పాప చుట్టూ కథ ఉంటుందా? బేసిక్‌గా ఇది హీరో స్టోరీ. పాపది కూడా వన్ ఆఫ్ ది మెయిన్ క్యారెక్టర్. పాపకి ఏడేళ్లు ఉంటాయి. కానీ పెర్ఫార్మెన్స్ చాలా అద్భుతంగా చేసింది. ఆపెర్ఫామెన్స్ చూసిషాక్ అయ్యాను. ఆ పాప కూడా ఈ సినిమాకి చాలా ప్లస్.

**యాక్షన్ కామెడీ రెండు డిఫరెంట్ జోనర్స్ కదా..ఆ రెండిని ఎలా బ్లెండ్ చేశారు?**

శ్రీను వైట్ల సినిమాల్లో కామెడీతో పాటు యాక్షన్ కూడా చాలా అద్భుతంగా బ్లెండ్ అయి ఉంటుంది. ఆయన ఈ రెండింటిని పర్ఫెక్ట్ బ్లడ్‌తో తీసుకొస్తారు. మనం చెప్పాలనుకున్న కథని ఎంటర్‌టైన్‌మెంట్‌గా చెప్తే ఆడియన్స్ చక్కగా రిసీవ్ చేసుకుంటారని ఆయన నమ్మకం. అలాగే ఆయన సక్సెస్ అయ్యారు. **విశ్వం టైటిల్ గురించి?** ఇందులో నా క్యారెక్టర్ పేరు విశ్వం. అయితే రెండు అక్షరాలు ఉన్న టైటిల్ నా సెంటిమెంట్ అనుకుంటారేమో అని శ్రీను వైట్లకి చెప్పాను. అయితే ఈ సినిమాకి విశ్వం టైటిల్ యాప్ట్ అని ఆయన చెప్పారు. **ఇందులో హైలెట్ అవుతాయనుకునే క్యారెక్టర్స్ ఏమిటి?** పృథ్వీ క్యారెక్టర్, వెన్నెల కిషోర్ క్యారెక్టర్, నరేష్ క్యారెక్టర్, ప్రగతి క్యారెక్టర్, హీరోయిన్ ఫ్యామిటీ ట్రాక్..ఇవన్నీ చాలా బాగుంటాయి. **ఇది శ్రీను వైట్ల కం బ్యాక్ ఫిల్మ్ అవుతుందని చాలా కాన్ఫిడెంట్‌గా చెప్పారు కదా?** సినిమా చూసే చెప్పాను. సినిమా చాలా బాగా వచ్చింది. అందుకే అంత కాన్ఫిడెంట్‌గా చెప్పాను. డెఫినెట్ శ్రీనువైట్ల గారి పర్ఫెక్ట్ మార్క్ ఇందులో కనిపిస్తుంది. ఆయన మార్క్ పంచస్ ఉంటాయి. **హీరోయిన్ కావ్య థాపర్ గురించి?** ఇందులో చాలా మంచి క్యారెక్టర్ చేసింది. హీరోతో ట్రావెల్ అయ్యే క్యారెక్టర్. చాలా బాగా చేసింది. **ఈ సినిమాలో మెమరబుల్ మూమెంట్స్, మీరు ఫేస్ చేసిన ఛాలెంజెస్ ఏంటి?** కొంత ఎపిసోడ్ మనాలిలో మైనస్ 15 వద్ద షూట్ చేశాం. ఆ కండీషన్‌లో షూటింగ్ చేయడం చాలా టఫ్. చేతులు వంకర్లు పోయావే. అలాగే ఒక మెలోడియస్ సాంగ్ ఉంది. **ఇందులో సోషల్ మెసేజ్ ఉందా?** ఇండియాలో జరుగుతున్న ఒక ఇష్యూని అండర్ కరెంట్‌గా చెబుతూ లాస్ట్‌లో ఏమిటనేది చెప్తాం. అది ఎంటర్‌టైన్మెంట్ వేలో ఉంటుంది.

**నిర్మాతల గురించి?** ప్రొడ్యూసర్స్ ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా సినిమాని నిర్మించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ రావడం సినిమాకి మరింత ప్లస్ అయింది. **మ్యూజిక్ గురించి?** చేతన్ భరద్వాజ్ సౌండింగ్ చాలా బావుంది. పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. బిజిఎం కూడా అదరగొట్టాడు. **ఒక్క సెకన్ కూడా బోర్ కొట్టదని చెప్పారు?** సినిమా చాలా బావుంది. చూసినంతసేపు నవ్వుతూనే ఉంటారు. థియేటర్‌లో రెండున్నర గంటల పాటు ఆడియన్స్ హిలేరియస్‌గా ఎంటర్‌టైన్ చేసి సినిమా ఇది. విశ్వం పర్ఫెక్ట్ పండుగ సినిమా.

**కథ విన్నప్పుడు ఏ అంశాన్ని పరిగణలోకి తీసుకుంటారు?**

స్టోరీ విన్నప్పుడు బోర్ కొట్టకూడదు. ఎంగేజింగ్‌గా ఉండాలి.

# 'ప్రొడక్షన్ నం 6' యాక్షన్ థ్రిల్లర్ లాంచ్

వరుసగా బ్లాక్ బస్టర్స్ సినిమాలతో అలరిస్తున్నటాలీవుడ్ లక్కీ చార్మ్ సంయుక్త తొలిసారిగా ఫీమేల్ సెంట్రిక్ మూవీ చేస్తున్నారు. సామజవరగమన, ఊరు పేరు భైరవకోన వంటి సెన్సేషనల్ హిట్ చిత్రాలను అందించిన సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండా నిర్మించనున్న ఈ చిత్రానికి యోగేష్ కెఎంసి దర్శకత్వం వహించనున్నారు. మాగంటి పిక్చర్స్‌తో కలిసి హాస్య మూవీస్ ప్రొడక్షన్ నంబర్ 6ని నిర్మించనున్నారు. సంయుక్త ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. రామా నాయుడు స్టూడియోస్‌లో పలువురు ప్రత్యేక అతిథుల సమక్షంలో పూజా కార్యక్రమాలతో ఈ చిత్రం గ్రాండ్‌గా లాంచ్ అయింది. నిర్మాత రాజేష్ దండా మాట్లాడుతూ, హాస్య మూవీస్ ప్రొడక్షన్ నం.6 ఓపెనింగ్‌కి వచ్చిన మీడియా మిత్రులకు థాంక్ యూ. ఈ ఆరో సినిమా ఒక మిరాకిల్‌గా జరిగింది. సంయుక్త ఒకే సిట్టింగ్‌లో స్క్రిప్ట్‌కి ఒకే చెప్పి నెక్స్ట్‌డేకి పూజ పెట్టుకోవడం అనేది నా కెరీర్‌లో ఇదే ఫస్ట్. అంత స్క్రిప్ట్ ఎక్సయిట్మెంట్ ఉన్న సినిమా ఇది. సంయుక్త ఒకే అంటేనే ఈసినిమా చేద్దామనిఅనుకున్నాను అన్నారు. దర్శకుడు యోగేష్ కెఎంసి మాట్లాడుతూ, ఈ కథ, చిత్రానికి రాజేష్ దంఅ, సంయుక్త కీలకం. కథ నచ్చి వెంటనే చేయడానికి ఒప్పుకున్నందుకు చాలా కృతజ్ఞతలు అన్నారు. హీరోయిన్ సంయుక్త మాట్లాడుతూ, అందరికీ ధన్యవాదాలు. రాజేష్ చెప్పినట్లు ఈ సినిమా ఒక మిరాకిల్ లానే జరిగింది. ఈ కథ వినాలని కొన్ని నెలలుగా అనుకుంటున్నాను. షూటింగ్ బిజీ వలన కుదరలేదు. ఫైనల్‌గా రెండ్రోజుల క్రితం కథ విన్నాను. కథ అద్భుతంగా ఉంది. డైరెక్టర్ కొన్ని ఇయర్స్‌గా స్క్రిప్ట్ మీద వర్క్ చేస్తున్నారు. స్క్రిప్ట్ అద్భుతంగా వచ్చింది. ఇలాంటి స్క్రిప్ట్ రావడం నా అదృష్టం.



ఈ సినిమాని ఫీమేల్ సెంట్రిక్ మూవీ అని లేబుల్ చేయడం ఇష్టం లేదు. ఇది బలమైన మహిళా ప్రధాన పాత్రతో ఆకట్టుకునే కథ. ఫిమేల్ సెంట్రిక్ అనగానే టూ మచ్ థ్రిల్లర్ లేదా ఎంపార్మెంట్ సబ్జెక్ట్స్ ఉంటాయి. మిగతా సినిమాల్లా సహజంగా ప్రజెంట్ చేసే కథలు ఎందుకు రావడంలేదని భావిస్తున్న తరుణంలో ఇలాంటి అద్భుతమైన కథ వచ్చింది. ఇందులో ఫీమేల్ లీడ్ ఉన్న కథే, కానీ ఈ కథని హీరో కూడా చేయొచ్చు. అంత మంచి కథ. ప్రస్తుతం నేను ఐదు చిత్రాలను షూట్ చేస్తున్నాను. ఈ కథ విన్నప్పుడు ఆడ్రినలిన్ రష్ అనిపించింది. కథ చాలా నచ్చింది. రాజేష్ లాంటి ప్రొడ్యూసర్ దొరకడం అదృష్టంగా భావిస్తున్నాను. డైరెక్టర్ యోగేష్ అద్భుతమైన క్యారెక్టర్ ఇచ్చారు. ఈ క్యారెక్టర్‌చేయడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను.

# 'శ్వాగ్' సక్సెస్ మీట్

కింగ్ ఆఫ్ కంటెంట్ శ్రీవిష్ణు, ట్యాలెంటెడ్ డైరెక్టర్ హసిత్ గోలి లేటెస్ట్ కంటెంట్ ప్యాక్డ్ బ్లాక్ బస్టర్ శ్వాగ్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై నిర్మాత టిజి విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. రీతూ వర్మ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో మీరా జాస్మిన్, దక్ష నాగర్కర్ ఇతర కీలల పాత్రల్లో పోషించారు. అక్టోబర్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి, విమర్శకులు ప్రశంసలు అందుకొని కంటెంట్ ప్యాక్డ్ బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. ఈ నేపథ్యంలో మేకర్స్ గ్రాండ్‌గా ఆడియన్స్ విక్టరీ శ్వాగ్ సక్సెస్ మీట్ నిర్వహించారు. ఆడియెన్స్ విక్టరీ శ్వాగ్ సక్సెస్ మీట్‌లో హీరో శ్రీ విష్ణు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం, ఈ సినిమా చేసే అవకాశం ఇచ్చిన నిర్మాత టిజి విశ్వప్రసాద్‌కి, నాకోసంస ఇలాంటి మంచి కథ రాసిన హసిత్ గోలికి, సినిమా కోసం పనిచేసిన టీంలో ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు. రీతు వర్మ, దక్ష, మీరాజాస్మిన్, సునీల్ అందరూ చాలా అద్భుతంగా చేశారు. కొన్నిసినిమాలు బాగున్నాయి అనిపిస్తాయి. ఇంకొన్ని సినిమాలు అంత లేదులే అనిపిస్తాయి. కానీ కొన్ని సినిమాలు చూసి వచ్చిన తర్వాత కూడా మనల్ని వెంటాడుతాయి. దాని గురించి ఒక డిస్కషన్ జరిగేలా చేస్తాయి అన్నారు. నిర్మాత టిజి విశ్వప్రసాద్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. శ్వాగ్‌ని ఇంత అద్భుతంగా ఆదరించిన ఆడియెన్స్ అందరికీథాంక్యూ. సినిమాని చక్కగా ప్రమోట్ చేసిన మీడియాకి థాంక్యూ. నేను టీజర్ లాంచ్ ఈవెంట్‌లోనే శ్రీ విష్ణుని కమల్ హాసన్‌తో పోల్చడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని చెప్పాను అన్నారు.

హీరోయిన్ దక్ష నాగర్కర్ మాట్లాడుతూ, నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ హసిత్‌కి, ప్రొడ్యూసర్ విశ్వప్రసాద్‌కి, నా క్యారెక్టర్‌ని ఇంత అద్భుతంగా చేయడానికి సపోర్ట్ చేసిన హీరో శ్రీ విష్ణుకి థాంక్యూ అన్నారు. హీరోయిన్ దక్ష నాగర్కర్ మాట్లాడుతూ, నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ హసిత్‌కి, ప్రొడ్యూసర్ విశ్వప్రసాద్‌కి, నా క్యారెక్టర్‌ని ఇంత అద్భుతంగా చేయడానికి సపోర్ట్ చేసిన హీరో శ్రీ విష్ణుకి థాంక్స్. ఈ సినిమా కోసం సక్సెస్ టూర్‌కి వెళ్లాం. సినిమాని ఇంత ఆదరిస్తున్నందుకు ప్రేమిస్తున్నందుకు ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. డైరెక్టర్ హసిత్ గోలి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. సినిమా రిలీజ్ అయినప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రేక్షకుల నుంచి వచ్చిన ట్రెమండస్ రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఆడియెన్స్ ఇచ్చిన రెస్పాన్స్‌తో మేము ఈ సినిమా గురించి పడిన రెండున్నర యేళ్ల కష్టాన్ని మర్చిపోయాం. మీడియా, ఆడియన్స్ నుంచి వచ్చిన ఇంత అద్భుతమైన స్పందన నా జీవితాంతం గుర్తుపెట్టుకుంటాను. ఆడియెన్స్‌కి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను అన్నారు. ఎడిటర్ విప్లవ్ మాట్లాడుతూ, ఆడియెన్స్ కల్మషం లేని వ్యక్తులు. సినిమా చూసి పదిమందికి చెప్పి రీచ్ అయ్యేలా చేసేది ఆడియన్స్. ఈ సందర్భంగా ఆడియన్స్‌కి థాంక్స్. సినిమాని చాలా ఎంజాయ్ చేస్తున్నారు. సినిమా చాలా బాగుందని, గుర్తుండిపోయే సినిమా అని చెబుతున్నారు. ఇది ట్రూలి ఆడియన్స్ విక్టరీ. హసిత్ చాలా కాంప్లెక్స్ స్టోరీని చాలా బ్యూటిఫుల్‌గా ప్రజెంట్ చేశాడు. శ్రీ విష్ణు మల్టిపుల్ క్యారెక్టర్స్ అన్నారు.



# సంప్రదాయాల పండగ సద్దుల బతుకమ్మ

తెలంగాణ సంప్రదాయంలో పెద్ద పండుగలలో ఒకటి బతుకమ్మ పండుగ. అన్ని పండుగలలోకి భిన్నమైనది ఈ బతుకమ్మ పండుగ. పూలజాతరగా చెప్పుకునే ఈ పండుగ తొమ్మిది రోజులపాటు జరుపుకోవడం విశేషం. అంతేగాక దుర్గాదేవి నవరాత్రులు, బతుకమ్మ వేడుకలు ఒకేసారి జరగడం మరో విశేషం. బతుకమ్మ వేడుకలు గ్రామాలకే పరిమితం కాకుండా పట్టణాల్లోను ఎంతో వైభవంగా జరుపుకుంటున్నారు. వర్షాకాలం తరువాత వచ్చే ఈ పండుగ సమయంలో చెరువులు, కాలువలు నీటితో కళకళలాడు తుంటాయి. బంతి, చామంతి పూవులే కాకుండా బతుకమ్మను పేర్చేందుకు ముఖ్యంగా తంగేడు, గునుగు, ముత్యాలపూవు, సీతజడ, గుమ్మడి పూలు వంటి ఎన్నో రకాల పూలను వరుసతో పేరుస్తారు. చూసేందుకు ఇంద్ర ధనసులా ఉండే ఈ బతుకమ్మలు విరిసిన పూలతో ముచ్చట గొలుపుతుంటాయి.

అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ స్త్రీలు చక్కగా ముస్తాబై ఆడుతూ పాడుతూ ఉంటే ఎంతో మనోహరంగా ఉంటుంది. ఆటపాటల అనంతరం బతుకమ్మలను చెరువుల్లో, కాలువల్లో నిమజ్జనం చేస్తారు. నీటిలో బతుకమ్మలు తేలియాడుతూ ఉంటే ఆ దృశ్యం కనులకింపుగా ఉంటుంది. రకరకాల పూవులు, ఆకులు బతుకమ్మ రూపంలో నీటిలో కలవడం వల్ల వాటిలో ఔషధగుణాలు నీటిని శుద్ధిచేస్తాయి. ఆ నీటిని వాడడం వల్ల అనారోగ్యాలు దూరమవుతాయి. సాంప్రదాయం ప్రకారం జరుపుకునే ఈ పండుగ ఆరోగ్యానికి ప్రయోజనం కలిగించడం చెప్పుకోదగ్గ విషయం. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మగా మొదలై, రెండవరోజు అటుకుల బతుకమ్మ, మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగవరోజు నానబియ్యం బతుకమ్మ, అయిదవ రోజు అట్లబతుకమ్మ, ఆరవరోజు అలిగిన బతుకమ్మ, ఏడవరోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదవరోజు వెన్నముద్దల బతుకమ్మ, ఇక తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మగా పిలుస్తారు. బతుకమ్మకు ఒక్కోరోజు ఒక్కో రకమైన ప్రసాదం నైవేద్యంగా పెడతారు. వీటిలో వాడే బెల్లం , నువ్వులు, వేరుశెనగలు, బియ్యం శరీరానికి ఎంతో పుష్టికలిగిచేవి. సద్దుల బతుకమ్మరోజు అయిదు రకాల నుండి తొమ్మిదిరకాలవరకు ఎవరి వీలును బట్టి వారు నైవేద్యాలను సమర్పిస్తారు.పండుగ సందర్భంగా పిల్లాపాపలతో పుట్టింటికి చేరే ఆడపడుచులతో ముంగిళ్లు పండుగ శోభను సంతరించుకుంటాయి. బతుకమ్మకు పురాతన కాలానికి సంబంధించిన కథ ఒకటి వాడుకలో ఉంది. పూర్వం ధర్మాంగదుడు అనే సంపన్నుడు ఉండేవాడు. ఆయన భార్య సుమిత్ర. ఆయనకు ఏడుగురు కొడుకులు, ఒక కూతురు ఉండేవారు. అందరి పెళ్లిళ్లు అయిన తరువాత దంపతులు కాశీకి ప్రయాణమవుతూ తమ ఒక్కగానొక్క కూతురును కుమారులకు అప్పగించి వెళతారు. ఊరిలో ముత్తైదువుల గౌరీదేవివ్రతం చేసుకుంటుంటారు. ఆ అమ్మాయికి వ్రతానికి వెళ్లాలని ఉంటుంది. దాంతో పెద్ద వదిన వద్దకు వెళ్లి వదినా! వదినా! గౌరీదేవి వ్రతానికి వెళతాను నాకు పట్టుచీర, పట్టురవిక, కాళ్ల కడియాలు కావాలంటుంది.

> సద్దుల బతుకమ్మరోజు ఐదు రకాల సద్దులను నైవేద్యంగా పెడతారు. అందుకే ఇది 'సద్దుల బతుకమ్మ' దద్దోజనం, చింతపండుపులిహోర, నిమ్మకాయ పులిహోర, కొబ్బరన్నం నువ్వులన్నం, పల్లీఉ, నువ్వులు, కొబ్బరి పుట్నాలను పొడిచేసి అన్నంతో కలుపుతారు. బియ్యపిండితోగాని సజ్జపిండివతోగాని రొట్టెలుకాలుస్తారు. వేడివేడి రొట్టెలకుపంచదార లేదా బెల్లం కలిపి దంచుతారు. ఈ పొడిని ముద్దలు చేసానతరు. వీటిని మలిజముద్దలు అంటారు. మలిజముద్దలు, పొడుల సద్ది, పెరుగుసద్ది పులిహోరతో కలిపి మొత్తం ఐదు నుంచి తొమ్మిది రకాల సద్దులను నైవేద్యంగా ఇస్తారు.

పనిలో ఉన్నాను ఇవ్వటం కుదరదంటుంది. దాంతో రెండో వదిన వద్దకు వెళుతుంది. వదినా! వదినా! గౌరీదేవి వ్రతానికి వెళతాను నాకు పట్టుచీర, పట్టురవిక, కాళ్లకడియాలు కావాలని



కోరుతుంది. ఆ వదిన కూడా ఏదో సాకు చెప్పి ఇప్పుడు ఇవ్వటం కుదరదంటుంది. అలా మూడో వదిన, నాలుగో వదిన, అయిదో వదిన, ఆరోవదినలు కూడా ఏదో ఒక కారణం చెపుతారు. చివరకు ఏడో వదిన వద్దకు వెళుతుంది. వదినా! వదినా! గౌరీదేవి వ్రతానికి వెళతాను నాకు



పట్టుచీర, పట్టురవిక, కాళ్లకడియాలు కావాలని అడుగుతుంది. ఆ వదిన అలాగే ఇస్తాను కానీ చీరకు పసుపు అంటకూడదు. రవికకు గంధం అంటకూడదు. కాళ్లకడియాలు సొట్టలు పోకూడదు. అలాగాని జరిగితే నీ రక్తాన్ని సింధూరంగా ధరిస్తాను అని షరతు పెడుతుంది. జాగ్రత్తగా చూసుకుంటాను అని చెప్పి సంతోషంగా వాటిని ధరించి గౌరీదేవి వ్రతానికి వెళుతుంది. అక్కడ ముత్తైదువులు ఆమెను చూసి పూజలో ఉన్నప్పుడు కాళ్లకు పసుపు రాసుకోకుండా, మెడకు గంధం లేకుండా ఉంటే సౌభాగ్యం నిలవదు అంటారు. దాంతో ఆ అమ్మాయి పసుపు రాసుకుని, గంధం పూసుకుని అక్కడి వారందరూ గౌరీదేవి చుట్టూ ఆడుతూ పాడుతూ ఉంటే వారితో తాను కలిసిపోతుంది. ఆడిపాడి అలసిపోయి ఇంటికి చేరుతుంది. చీర, రవిక, కడియాలు వదినకు ఇవ్వటానికి వెళుతుంది. పనిలో అక్కడ పెట్టి వెళ్లు అంటుంది వదిన. అలాగే చేస్తుంది ఆ అమ్మాయి. ఆ తరువాత చీర, రవిక, కడియాలను చూసుకున్న వదిన చీరకు పసుపు, రవికకు గంధం, కడియాలు సొట్టలుపోవడం చూసి కోపంతో చీర, రవిక చించేస్తుంది. కడియాలను విసిరేస్తుంది. మంచమెక్కి ఏడుస్తు పడుకుండి పోతుంది. అప్పుడే వచ్చిన భర్త అవన్నీ చూసి ఏం జరిగిందని అడుగుతాడు. జరిగిందంతా వివరిస్తుంది. మీ చెల్లి రక్తాన్ని సింధూరంగా ధరించేవరకు నేను అన్నం, నీళ్లు ముట్టను అని శపథం చేస్తుంది. దాంతో మరునాడు అన్న అడవికి వెళ్లి గద్దను చంపి దాని రక్తాన్ని తెచ్చి భార్యకు సింధూరంగా పెడతాడు. ఎంతో సంతోషిస్తుంది. నీళ్లకోసం వెళ్లిన ఆమెను చూసి అమ్మలక్కలు గద్దరక్తం పెట్టుకొచ్చింది ఏమిటో అని గుసగుసలాడుతారు. ఇంటికి వచ్చి నీళ్ల కడవ విసిరేసి మరలా అలకపాన్పు ఎక్కుతుంది. భర్త ఏమిటని అడుగుతాడు. గద్ద రక్తం తెచ్చి మీ చెల్లి రక్తమని చెప్పావు అంటుంది. దాంతో మరునాడు అడవికి వెళ్లి కుందేలు రక్తం తెస్తాడు. అది చూసిన అమ్మలక్కలు నిన్న గద్దరక్తం, నేడు కుందేలు రక్తం ఇదేమి చోద్యం అంటూ చెవులు కొరుక్కుంటారు. అది విన్న ఆమె భర్తను నిలదీస్తుంది. ఇక చేసేదే లేక చెల్లిని అత్తవారింట దింపుతానని అందరికీ చెప్పి వెంటతీసుకువెళతాడు. అడవిలోకి వెళ్లాక అన్నా ఆకలి వేస్తుంది అంటుంది ఆ చెల్లెలు. అన్నం మూట విప్పి చెల్లెలికి అన్నం తినిపిస్తాడు అన్న. ఆ తరువాత నిద్ర వస్తుందంటుంది. చెట్టుకింద పడుకోమంటాడు. ఆమె నిద్రలోకి జారుకోగానే చెట్టు ఎక్కి పైనుండి చెల్లి మీదకి సూది వేస్తాడు. చావదు. దబ్బడం వేస్తాడు. చావదు. కత్తివేస్తాడు దాంతో ఆమె ముక్కలుగా అయి చనిపోతుంది. ఆమె రక్తం తీసుకుని వెళ్లి భార్యకు సింధూరంగా పెడతాడు. ఇది ఆమె రక్తమేనని తెలుసుకున్న వదిన సంతోషిస్తుంది. అడవిలో మూడు ముక్కలుగా అయిన చెల్లెలు తల భాగం చక్కటి పూలవనంగా మారుతుంది. మధ్య భాగం మంచినీటి బావి అవు తుంది. కాళ్లు పావుకోళ్లుగా మారతాయి. కాశీ ప్రయాణం ముగించుకుని ఆ వైపు ఇంటికి వస్తున్న ధర్మాంగదుడు, సుమిత్ర అక్కడ విరబూసిన పూలను చూసి కూతురుకు ఇచ్చేందుకు పూలను కోయబోతుంది. అప్పుడు 'ముట్టకు ఓ అమ్మా! ముడితే నీ చేయి కందేను, పాపకారి వదిన చెప్పేను, దోషకారి అన్న పొడిచేడు' అంటూ ఒక స్వరం వినబడుతుంది. అది చూసి సుమిత్ర హతాశురాలవుతుంది. ధర్మాంగదుడు దాహంగా ఉందని పక్కనున్న బావిలోని నీళ్లు తాగబోతాడు అంతలో ఆ స్వరం మరలా అదేవిధంగా వస్తుంది. ఆశ్చర్యపోయిన వారు ఇంటికెళ్లి అన్నదమ్ములను, వదిలను తీసుకువస్తారు. ఎవరు తాకినా అదే స్వరం తిరిగి వస్తుంది. దాంతో ఏడో అన్న, వదిన తమ తప్పును ఒప్పుకుని తల్లిదండ్రులపై కాళ్లపై పడతారు. కూతురు లేని ఇంటికి ఇక వెళ్లలేమని అక్కడే ఉన్న శివాలయం వద్ద కూతురును తలుచుకుని ఏడుస్తూ ఉంటారు. అలా కొంత సమయం తరువాత పూలవనం కూతురుగా మారి వారి వద్దకు వస్తుంది. ఎంతో సంతోషించిన వారు ఆలయంలోని దేవుడికి మొక్కుతారు. అప్పుడు 'తిరిగి బతికివచ్చిన మీ కూతురు బతుకమ్మగా ప్రసిద్ధి చెందుతుంది' అని ఆకాశవాణి పలుకుతుంది. ఆకాశం నుండి పూలజల్లు కురుస్తుంది. పూలవనం నుండి వచ్చిన ఆమెను బతుకమ్మగా పిలుస్తూ ఆనాటి నుండి గౌరమ్మను పూలతో బతుకమ్మను చేసి ఆడుతూ పాడుతూ ఆడపడుచులు పండుగా చేసుకుంటారు. నేటికీ ఎంతో సంబరంగా బతుకమ్మ పండుగ జరుపుకొంటున్నారు. తొమ్మిదవరోజు సద్దుల బతుకమ్మను ప్రత్యేకంగా చేస్తారు. బతుకమ్మలు భారీఎత్తున పేర్చి చెరువుగట్టున కుటుంబాలతో సహా చేరుకుని గౌరీదేవికి, బతుకమ్మలకు పూజలు చేసి నైవేద్యాలను సమర్పించి ఆడిపాడి నిమజ్జనం చేస్తారు. బతుమ్మకల నిమజ్జనం అనంతరం 'పోయిరావమ్మ బతుకమ్మ, వచ్చే ఏడాది మరల రావమ్మా' అంటూ పాడుతూ ఇళ్లకు చేరతారు.

- బి. మీనాక్షి

## నేడు అలంకరణ

# శ్రీ దుర్గాదేవిగా దుర్గమ్మ



" విద్యుద్దామ సమప్రభాం మృగపతి స్కంధస్థితాం భీషణాం
కన్యాభిః కరవాలఖేట విలద్దస్తా భిరాసేవితాం!
హసైశ్చక్రగదాసిఖేట విసిఖాంశ్చావం గుణం తర్జనీం
బిభ్రాణా మనలాత్మికాం శశిధరాం దుర్గాం త్రినేత్రాం భజే "

దసరా నవరాత్రులలో అష్టమి తిథిన దుర్గతులను నివారించే మహాశక్తి స్వరూపంగా అమ్మవారు దుర్గాదేవిగా దర్శన మిస్తుంది. ఈ అవతారంలో అమ్మ దుర్గముడనే రాక్షసుడ్ని సంహరించినట్లు పురాణాలు చెబుతున్నాయి. పంచప్రకృతి మహాస్వరూపాల్లో దుర్గా రూపం మొదటిది. భవబంధాలలో చిక్కుకున్న మానవుడిని ఈ మాత అనుగ్రహించి మోక్షాని న్న ప్రసాదిస్తుంది. కోటి సూర్యప్రభలతో వెలిగొందే అమ్మను అర్చిస్తే అర్చిస్తే శత్రుబాధలు నశిస్తాయి. విజయం కలుగు తుంది. దుర్గతుల నుండి రక్షించే తల్లిగా దుర్గమ్మను వేదవిధులు కీర్తిస్తారు. సకల గ్రహ బాధలు దుర్గమ్మ నామాన్ని జపిస్తే తొలగిపోతాయి. ఆరాధకులకు దుర్గదేవి అమ్మవారు శీఘ్ర అనుగ్రహకారిణి.

**అలంకారం :** అమ్మవారిని ఎరుపు వర్ణంతో కూడిన పట్టుచీరతో అలంకరిస్తారు.

**మంత్రం :** "ఓం దుం దుర్గాయైనమః" అనే మంత్రాన్ని 108 సార్లు పఠించాలి. దుర్గా, లలిత అష్టోత్తరాలు పఠించాలి.

**నివేదన :** అమ్మవారికి పులగాన్నం నివేదన చేయాలి. ఎర్రనిబట్టలు పెట్టి, ఎర్రని అక్షతలు, ఎర్రని పుష్పాలతో దుర్గాసూక్తం పారాయణం చేస్తూ అమ్మవారిని పూజించాలి.

- భట్టిప్రోలు నటరాజ కుమార్

# అందమైన దుర్గమ్మ నగలు




> శరన్నరాత్రులు అద్వితీయమైన అందం.. అమ్మది. దసరా ఉత్సవాల్లో మాత్రమే అలంకరించే ఈ నగలతో బెజవాడ దుర్గమ్మ అందం రెట్టింపవుతుంది. సర్వకవచం, అభయముద్రలు, త్రిశూలంతో సర్వకవచాలంకృత దుర్గాదేవి మెరిసిపోతుంటే, బాల త్రిపుర సుందరీదేవి బంగారు కిరీటం, ముత్యాల హారాలతో మురిసిపోతుంది. ఇక సరస్వతీదేవి రూపం, బంగారు వీణ, పగడాల హారం, వడ్డాణంతో చూడ్డానికి రెండు కళ్లూ సరిపోవు. కాసులపేరు పూలజడ ఏ రూపానికైనా ఒదిగిపోతాయి.













## పసిడి, వెండి బతుకమ్మ



తెలంగాణ ఆడబిడ్డల ఆనందంగా జరుపుకొనే పూల పండగ బతుకమ్మ. పూలన్నీ వరుసలో పేర్చి పైన గౌరమ్మను ప్రతిష్ఠించి ఆరాధిస్తారు. మారిన పరిస్థితుల వల్ల అన్ని సార్లూ, అన్ని రకాల పూలూ అందరికీ అందుబాటులో ఉండకపోవచ్చు. ఉద్యోగాలు, ఉపాధి రీత్యా దూరంగా నగరాల్లో, విదేశాల్లో బతుకమ్మ చేసుకునే వారికి పూలు దొరక్కపోవచ్చు. ఇలాంటివారికోసమే వెండి, బంగారు బతుకమ్మలు, తాజాగా దొరికిన పూలనే అందంగా అమర్చుకునే వీలుతో డిజైన్ చేసిన వెండి బతుకమ్మలు, తాజాగా దొరికన పూలనే అందంగా అమర్చు కునే వీలుతో మరికొన్ని రకాలూ వచ్చేశాయి. కొన్ని ప్రాంతాల్లో అయితే కొత్తకోడళ్లకు ఇచ్చే బతుకమ్మ వాయనంలో కాగితపు బతుకమ్మలకు బదులుగా ఈ వెండి బతుకమ్మల్ని చేరుస్తున్నారు. వీటికే పసిడి, ఎండి లోహాలతో చేసిన పువ్వులూ, రాళ్లూ, నవరతానసలు. వంటి హంగులను చేర్చికళ్లు తిప్పుకొనివ్వకుండా చేస్తున్నారు.

# విటమిన్ల లోపం కావచ్చు

## వ్యథ



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న :** నా వయస్సు 52 ఏళ్ళు. అయితే నా పరిస్థితి 70 ఏళ్ళ వృద్ధురాలిలా ఉంది. రోజంతా నీరసం, నిస్సత్తువ ఆవహిస్తుంది. ఒక అంతస్తు మెట్లు ఎక్కినా ఆయాసం వస్తోంది. కీళ్ళు, కాళ్ళు నొప్పులు వస్తుంటాయి. నా ఎత్తు 160 సెంటీ మీటర్లు బరువు 55 కిలోలు. సన్నగా ఉంటాను.కానీ చలాకీ తనం తగ్గిపోయింది. అధిక బరువు ఉన్న వారిలాగా నన్ను ఈ సమస్య లు బాధిస్తున్నాయి. నా సమస్యలు ఎవరికైనా చెపితే నమ్మడం లేదు. గత ఐదేళ్ళ నుంచి ఒక మోస్తరు మధుమేహం, రక్తపోటు ఉంది. డాక్టరుకు చూపిస్తే ఫరవాలేదని చెప్పి మందులు రాసిచ్చారు. కొంత మంచి ఆహారం తీసుకుని జీవన శైలి మార్చుకుంటే చాలన్నారు. పోషక విలువలుకల ఆహారం తీసుకుంటున్నాను. అయితే ఎక్కువగా తినలేకపోతున్నాను. అప్పుడప్పుడు ఒళ్ళంతా చెమటలు పడుతుంటాయి. ఉన్న చోటే పడుకోవాలి అనిపిస్తుంది. నా స్నేహితురాలు ఒకామె నా పరిస్థితి చూసి సైకాలజిస్టు వద్ద కౌన్సెలింగ్ తీసుకోమని సలహా ఇచ్చింది. ఆమె భావించినట్టు నాకు మానసిక సమస్యలు ఏమీ లేవు. పదేళ్ళ క్రితం నా భర్త ప్రమాదంలో చనిపోయారు. ఇద్దరు కొడుకులను కష్టపడి చదివించాను. ఇద్దరు ఉద్యోగాలు చేస్తున్నారు. పెద్దబ్బాయికి ఏడాది క్రితం పెళ్ళయింది. అతనికి ఒక కొడుకు పుట్టాడు. నా భర్త సంపాదించిన ఆస్తులనుంచి వచ్చే ఆదాయం పొదుపుగా ఖర్చుచేసి ఇల్లు గడుపుతూ వచ్చాను. ఇప్పుడు ఇద్దరు కొడుకులు సంపాదిస్తున్నారు. నేను పెద్ద కొడుకు వద్ద ఉన్నాను. చిన్నవారు బెంగళూరులో ఉద్యోగం చేస్తున్నాడు. అప్పుడప్పుడు వచ్చి పోతుంటాడు. ఎలాంటి సమస్యలు లేకపోయినా నాకు ఆరోగ్యం ఎందుకు దెబ్బతిన్నదో అర్థం కావడం లేదు. నేను కష్టాలను తట్టుకుని బ్రతకడం అలవాటు చేసుకున్నాను. సమస్యలతో పోరాడటం అలవర్చుకున్నాను. అయితే నీరసం, నిస్సత్తువను జయించలేక పోతున్నాను. ఈ పరిస్థితులనుంచి బయటపడి చురుగ్గా ఉండేందుకు సలహా ఇవ్వండి.

- ఒక సోదరి, చిత్తూరు.



**జవాబు :** అమ్మా, మీరు మానసికంగా దృఢంగా ఉన్నారు అనడంలో సందేహం లేదు. అయితే శరీరానికి తగిన శక్తిని సమకూర్చుడం లేదనిపిస్తుంది. సన్నగా ఉన్నంత మాత్రాన చలాకీగా ఉండాలని లేదు. శరీరంలో తగినంత శక్తి ఉన్నప్పుడే సామర్థ్యం ఉంటుంది. వాహనం ఎంత బాగున్నా ఇంధనం లేకుండా కదలదన్న విషయం అందరికీ తెలిసిందే. శరీరం అవయవాలు చురుగ్గా పని చేయాలి అంటే రక్తంలో తగిన పోషకాలు విటమిన్లు, మినరల్స్, ఇతర మూలకాలు తగినంతగా ఉండాలి. అలాగే హార్మోన్ల సమతుల్యత దెబ్బతినకూడదు. మీ లక్షణాలను బట్టి మీరు అందించిన సమాచారం బట్టి మీలో విటమిన్ల లోపం ఉన్నట్టు భావించ వలసి ఉంది. ఉదాహరణకు విటమిన్ బి12 లోపం ఉంటే నీరసం, నిస్సత్తువ వస్తుంది. నాడీ సంబంధ సమస్యలు, మానసిక సమస్యలు తలెత్తుతాయి. చిరాకు కోపం వస్తుంటుంది. ఏకాగ్రత, జ్ఞాపక శక్తి తగ్గుతుంది. అలాగే కాల్షియం, ఐరన్ లోపం వల్ల కీళ్ళు,కాళ్ళ నొప్పులు వస్తుంటాయి. అలాగే ఇతర విటమిన్ల లోపం వల్ల పలు సమస్యలు వస్తుం టాయి. కాబట్టి డాక్టరు చెప్పినట్టు జీవనశైలిని మార్చుకోవడానికి ప్రయత్నం చేయండి. ఆహారంలో అన్ని రకాల పోషకాలు ఉండేటట్టు జాగ్రత్త పడండి. రోజు కనీసం అర్ధగంట సేపు వాకింగ్, యోగ లాంటి వ్యాయామాలు చేయండి. చక్కగా నిద్రపోవడానికి ప్రయత్నం చేయండి. మీ ఊరిలోని ఎం.డి చేసిన డాక్టరునుకలసి పరీక్షలు చేయించుకుని ఆయన సూచనలు పాటించండి.

# కళ తెచ్చే కనకాంబరం..



చిన్ననాటి జ్ఞాపకాల్ని గుర్తుచేసే పూల మొక్క కనకాంబరం. వాసన లేకపోయినా కంటికింపైన రంగుల్లో ఆకట్టుకుంట టాయివి. తేలిగ్గా ఉండి, మూడు నాలుగు రోజుల పాటు తాజాగా కనిపిస్తాయి. బతుకమ్మ పండక్కి ఈ పూలు దండల్లే ఆరి..పడచుల మనసుల్ని మురిపిస్తాయి. అయితే, సాధారణంగా కనకాంబరాలు అనగానే నారింజ, పసుపు రంగుల్లో ఉన్నవే ఎక్కువగా కనిపిస్తుంటాయి. కానీ, నేరేడు, ఎరుపు లేత గులాబీ.. వంటి మరెన్నో వర్ణాల్లోనూ ఇవి దొరుకుతాయి. దాంతో ఒక్క బతుకమ్మ వేడుకలోనేకాదు..పెళ్లి, పేరంటం.. ఏదైనా సరే మూరైనా కనకాంబరాల మాల తలలో పెట్టుకోవాల్సిందే అనుకుంటారు ఒకప్పటితరం. ఇలా వీటని కేశాలంకరణకే కాదు, ఇతర అలంకరణలు, దేవుడి పటాలకు దండలుగానూ వాడుతుంటారు. అంతేనా, ఈ కనకాంబరం మొక్కల్లో ఔషధ గుణాలు ఎక్కువట. ఆయుర్వేద వైద్యంలో దగ్గు, అల్సర్ నివారణా మందుల్లో వాడతారట. పుణెలోని మోడరన్ కాలేజీ నిర్వహించిన బయోటెక్నాలజీ పరిశోధనల్లో కనకాంబరాలకు సెల్‌ఫోన్‌పై పేరుకునే బ్యాక్టీరియాను తొలగించే శక్తి ఉందనీ తేలింది.

# అప్పుడే దగ్గరవుతారు!

పొద్దున్న లేచింది మొదలు..ఎవరి హడావిడిలో వాళ్లుంటాం. ఒకే ఇంట్లో ఉంటున్నా ఒకరితో మరొకరం మాట్లాడుకునే టైమే ఉండదు ఒక్కోసారి. ఈ హడావిడిలో పిల్లలతో గడిపే సమయం కూడా ఉండదు. అయితే ఇలాగే ఉంటే పిల్లలకు, పేరెంట్స్‌కు మధ్య దూరం పెరిగిపోతుందంటున్నారునిపుణులు. ఈ క్రమంలో ప్రతి రోజూ ఓ నియమం పెట్టుకున్నట్లుగా పిల్లల కోసం సమయం కేటాయించాలని సూచిస్తున్నారు. ఉదయం లేవగానే హడావిడిలో పడిపోకుండా పిల్లలు, తల్లిదండ్రులు, ఒకరికొకరు గుడ్‌మార్నింగ్ చెప్పుకోవడం, ఈ క్రమంలోన పెద్దలు పిల్లలకు ఓ ముద్దూ ఓ హగ్గూ ఇవ్వడం,రాత్రి పడుకునే ముందు గుడ్‌నైట్ చెప్పుకోవడం..వంటివిరోజువారీ అలవాట్లుగా మార్చుకోవాలంటున్నారు నిపుణులు.



★ ఇంటి పనులు, వంట పనులు, ఇల్లు శుభ్రం చేయడం..వంటి పనుల్లో మీతో పాటు మీ పిల్లల్నీ భాగం చేయడం వల్ల ఇద్దరూ కలిసి మరింత ఎక్కువ సమయం గడపవచ్చు. మీరు వ్యాయామం చేసేటప్పుడు వాకింగ్/జాగింగ్‌కి బయటికి వెళ్లేటప్పుడు మీ పిల్లల్నీ మీతో పాటు కలుపుకోండి. తద్వారా వారి శరీరానికీ వ్యాయామం అందుతుంది. ఒకరికొకరు మరింత దగ్గరవ్వచ్చు.

★ పేరెంట్స్-పిల్లల మధ్య అనుబంధాన్ని పెంచడంలో ఆటలూ కీలక పాత్ర పోషిస్తాయంటున్నారు నిపుణులు. అందుకే పిల్లలతో ఆటలా? అనుకోకుండా వీలు చిక్కినప్పుడల్లా వారితో సరదాగా ఆడుకోవడం/వారిని ఆడించడంలో తప్పులేదు. ★ పిల్లలకెందుకు ఈ పనులు? అనుకోకుండా గార్డెనింగ్.. మొదలైన వాటిలో పిల్లలనూ భాగం చేయడం వల్ల వారికి మంచి అలవాట్లు అలవడడంతోపాటు ఇద్దరూ కలిసి కాసేపు సమయం గడిపినట్లూ ఉంటుంది. ఇలా ఆలోచిస్తే పేరెంట్స్ పిల్లలు కలిసి చేసే పనులు, అనుబంధాన్ని దగ్గర చేసుకునే మార్గాలు బోలెడుంటాయి. మరి పాటిస్తారుకదూ !



రెండో యూత్ టెస్టులో

# భారత్ భారీ స్కోరు

## ఆస్ట్రేలియాపై తొలి ఇన్నింగ్స్‌లో 492 పరుగులు

**ఢిల్లీ:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో యూత్ టెస్టులో భారత్ అండర్-19 జట్టు భారీ స్కోరు చేసింది. యువ భారత్ బ్యాటర్ హర్వంశ్ సింగ్ పంగాలియా 143 బంతుల్లో 117 పరుగులు, 7 ఫోర్లు, 6 సిక్సులతో శతక్కొట్టడంతో ఈ మ్యాచ్ రెండో రోజు భారత్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 133.3 ఓవర్లలో 492 పరుగుల వద్ద ఆలౌట్ అయింది. సౌరాష్ట్ర వికెట్ కీపర్, బ్యాటర్ హర్వంశ్ వీరోచిత సెంచరీతో అదరగొట్టాడు. ఓవర్ నైట్ స్కోరు 316/5తో ఆట కొనసాగించిన భారత్ జట్టు ఆరంభంలోనే క్రితం రోజు బ్యాటర్ కెప్టెన్ సోహమ్ పట్వర్ధన్ 63 పరుగులు, 6 ఫోర్లు చేసి వికెట్‌ను కోల్పోయింది. ఓవర్ నైట్ స్కోరుకు కేవలం2 పరుగులు మాత్రమే జోడించి అతను పెవిలియన్ చేరుకున్నాడు. ఈ దశలో హర్వంశ్ లోయర్ ఆర్డర్ బ్యాటర్లతో కలిసి జట్టును నడిపించాడు. మొహమ్మద్ ఇనాన్ 26 పరుగులు, 4 ఫోర్లు చేసి సహకారం అందించడంతోఓ 7వ వికెట్‌కు వీరిద్దరూ 54 పరుగులు జోడించారు. ఇనాన్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన సమర్థ్ నాగరాజ్ 20 పరుగులు, 1 ఫోరు, 2 సిక్స్‌లుతో కలిసి జట్టు స్కోరును 400కు పైగా చేర్చాడు. అయితే కాసేపటికే సమర్థ్‌తో పాటు, చేతన్ శర్మ ఒక్క పరుగు కూడా చేయకుండానే లచ్లాన్ రనాల్డో ఒకే ఓవర్లో పెవిలియన్ చేర్చడంతో 401 పరుగులకు భారత్ 9 వికెట్లు కోల్పోయింది. ఇక ఆలౌట్ లాంఛనమే అనుకున్న దశలో ఆఖరి వరుస బ్యాటర్ అన్‌మోల్ జిత్ సింగ్ 50 పరుగులతో క్రీజులో మొండిగా నిలువడంతో హర్వంవ్ పరుగుల్ని చక్కబెట్టాడు. ఈ క్రమంలో అతను సెంచరీని పూర్తి చేసుకున్నాడు. 10వ వికెట్‌కు ఏకంగా 90 పరుగులు జోడించాక హర్వంశ్‌ను కింగ్సెల్ పెవలియన్ చేర్చడంతో భారత్ ఇన్నింగ్స్ ముగిసింది. ఆస్ట్రేలియా అండర్-19 జట్టులో ఏకంగా తొమ్మిది మంది బౌలింగ్‌కు దిగడం గమనార్హం. ?ఇందులో ఓలీ పాటర్సన్, హ్యారీ, క్రిస్టియాన్ హోవ్, రనాల్డో తలా 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన ఆస్ట్రేలియా జట్టు ఆట నిలిచే సమయానికి 44 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 142 పరుగులు చేసింది. ఓపెనర్లు రిలే కింగ్సెల్ 4 పరుగులు, సమన్ బడ్జ్ 5 పరుగులు చేసే టప్పటికి భారత్ బౌలర్లు వారిని కట్టడి చేశారు. అయితే వన్‌డౌన్ బ్యాటర్, కెప్టెన్ ఓలీవర్ పెక్ 61 పరుగులు, 8 ఫోర్లు, 1 సిక్స్ చేయగా, అలెక్స్ లీ 45 పరుగులు, 6 ఫోర్లతో అభేద్యమైన 4వ వికెట్‌కు సరిగ్గా 100 పరుగులు జోడించారు. మొహమ్మద్ ఎనాన్‌కు 2 వికెట్లు దక్కగా, అన్‌మోల్ జిత్ 1 వికెట్ తీశాడు.



మహిళా టి20 వరల్డ్ కప్:

# దూసుకుపోతున్న ఆస్ట్రేలియా

## 60 పరుగుల తేడాతో న్యూజిలాండ్ చిత్తు

**ఢిల్లీ:** ఐసీసీ మహిళల టీ20 వరల్డ్ కప్-2024లో ఆస్ట్రేలియా మహిళా జట్టు వరుస విజయాలతో దూసుకుపోతోంది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 60 పరుగులు తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 88 వికెట్ల నష్టానికి 148 పరుగులు చేసింది. బెత్ మూనీ 40 పరుగులు, ఎల్లిస్ ఫెర్రీ 30 పరుగులు, అలైసా హీలీ 26 పరుగలు చేసి ఓ మోస్తరు స్కోర్లతో రాణించారు. న్యూజిలాండ్ బౌలర్లలో అమేలియా కెర్ 4 వికెట్లతో సత్తా చాటింది. అలాగే బ్రూక్ హ్యాలీడే 2 వికెట్లు, రోస్‌మేరీ మెయిర్ 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం 149 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన న్యూజిలాండ్ జట్టు ఆస్ట్రేలియా బౌలర్ల ధాటికి 19.2 ఓవర్లలో 88 పరుగులకే కుప్పకూలింది. మెగాన్ షట్ 3 వికెట్లు, సదర్ ల్యాండ్ 3 వికెట్లు తీసి న్యూజిలాండ్‌ను కోలుకోలేని దెబ్బకొట్టారు. సోఫీ మాలినెక్స్ 2 వికెట్లు, జార్జియా వేర్హామ్ 1 వికెట్లు, తహిళ మెక్‌గ్రాత్ 1 వికెట్‌ను దక్కించుకున్నారు. న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో జార్జియా ఫ్లిమ్మర్ 29 పరుగులు, సుజీ బెట్స్ 20 పరుగులు, లియా తహుహు 11 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేయగలిగారు. ఈ గెలుపుతో ఆస్ట్రేలియా గ్రూప్-ఎలో పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరింది. పాక్, న్యూజిలాండ్ రెండు మూడు స్థానాలను దక్కించుకోగా, భారత్ 4వ స్థానంలోనూ, శ్రీలంక 5వ స్థానంలో కొనసాగుతున్నాయి.

# ప్లేయర్ ఆఫ్ ది మంత్ నుండి భారత్ ఔట్

### ఆస్ట్రేలియా, శ్రీలంకకు దక్కిన ఛాన్స్

### టీమిండియాకు ఊహించని షాక్ ఇచ్చిన ఐసిసి

**ఢిల్లీ:** టీమిండియాకు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఊహించని షాక్ ఇచ్చింది. సెప్టెంబరు నెలలో ప్లేయర్ ఆఫ్ ది మంత్ కావడానికి రేసులో ఉన్న పోటీదారుల పేర్లను క్రికెట్ కౌన్సిల్ ప్రకటించింది. క్రికెట్ మ్యాచ్‌లకు సంబంధించి గత నెలల్లో పలు జట్ల మధ్య పోటీ ఉత్కంఠభరితంగా సాగింది. ఈ మ్యాచ్‌ల్లో ఆడిన ఆటగాళ్ల పెరఫామెన్స్ ఆధారంగా బలమైన ప్లేయర్లను ఎంపిక చేశారు. అయితే స్వదేశంలో బాంగ్లాదేశ్‌ను ఘోరంగా ఓడించిన టీమిండియాకు ఆ నెలలో ప్లేయర్ ఆఫ్ ది మంత్‌కు పోటీలో మాత్రం చోటు దక్కలేదు. ఈ పోటీదారులుగా ఒక్క భారతీయ ఆటగాడు కూడా ఎంపిక కాకపోవడంతో టీమిండియా తీవ్ర నిరాశను కలిగించింది. పురుషుల విభాగంలో ఆస్ట్రేలియాకు చెందిన ట్రావిస్ హెడ్, శ్రీలంకకు చెందిన ప్రభాత్ జయసూర్య, కమిందు మెండిస్‌లు ఎంపికయ్యారు.

ఈ ముగ్గురు ఆటగాళ్లు తమ జట్టు కోసం అద్భుతంగా రాణించారు. ఈ జాబితాలో మొదటి పేరు ఆస్ట్రేలియా ఆటగాడు ట్రావిస్ హెడ్‌ది కావడం గమనార్హం. గత నెలలో స్కాట్లాండ్, ఇంగ్లండ్‌లపై తన ప్రదర్శనతో ట్రావిస్ వార్తల్లో నిలిచాడు. స్కాట్లాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ల, హెడ్ తొలి మ్యాచ్లఓనే 80 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. ఆ తర్వాత సౌతాంప్టన్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో 59 పరుగులు చేశాడు. అతను నాటింగ్‌హామ్ వన్ డే ఇంటర్నేషనల్ క్రికెట్ మ్యాచ్‌లో 154 పరుగులతో అజేయమైన ఇన్నింగ్స్ ఆడాడు. బౌలింగ్‌లో 2 వికెట్లు కూడా తీసుకున్నాడు. దీని తర్వాత బ్రిస్టల్‌లో బ్యాట్‌తో 31 పరుగులు చేసి 4 వికెట్లు పడగొట్టాడు. ఈ విధంగా ఓవరాల్‌గా సెప్టెంబరు నెలలో ట్రావిస్ హెడ్ 9 వైట్ బాల్ మ్యాచ్లల్లో 430 పరుగులు చేసి 6 వికెట్లు కూడా తీశాడు. అలాగే ఈసారి ఐసీసీ శ్రీలంక నుండి ప్లేయర్ ఆఫ్ ది మంత్ కోసం ఇద్దరు ఆటగాళ్లను ఎంపిక చేసింది. వారిలో ఒకరు స్పిన్నర్ ప్రభాత్ జయసూర్య, మరొకరు కమిందు మెండిస్. జయసూర్య ఇంగ్లాండ్, న్యూజిలాండ్‌లపై మొత్తం 3 టెస్టులు ఆడి 27.90 సగటుతో 21 వికెట్లు పడగొట్టాడు. 15 ఏళ్ల తర్వాత న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్ విజయంలో జయసూర్య బౌలింగ్ కీలకంగా మారింది. మరోవైపు తన బ్యాటింగ్‌తో వరుస రికార్డులు సృష్టించిన కమిందు నిత్యం వార్తల్లో నిలుస్తున్నాడు.

అతను సెప్టెంబరు నెలలో నాలుగు టెస్టుల్లో 90.20 సగటుతో 451 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతను తన రంగేట్రం తర్వాత మొదటి ఎనిమిది టెస్టుల్లో వరుసగా 50 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేసి రికార్డును కూడా సృష్టించాడు. ఇక మహిళా విభాగంలో ప్లేయర్ ఆఫ్ ద మంత్ కోసం ఐసీసీ ముగ్గురు ఆటగాళ్లను ఎంపిక చేసింది. వారి ప్రదర్శన ప్రశంసనీయమైనది. ఈ జాబితాలో ఇంగ్లండ్‌కు చెందిన టామీ బ్యూమాంట్, ఐర్లాండ్‌కు చెందిన అమీ మాగ్వైర్, యూఏఈకి చెందిన ఇషా ఓజాలకు చోటు దక్కింది. ఈ ఆటగాళ్లు సెప్టెంబరు నెలలో తమ జట్ల తరపున అద్భుతాలు సృష్టించారు. వారిలో ఎవరు విజేతగా నిలుస్తున్నారనేది ఆసక్తికరమైంది.



## ఐటీఎఫ్ మహిళా టోర్నీలో

# రష్మిక, స్మృతి విజయం

**ఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) మహిళల టోర్నమెంట్‌లో తెలంగాణ క్రీడాకారిణులు భమిడిపాటి శ్రీవల్లి రష్మిక, స్మృతి భాసిన్ శుభారంభం చేశారు. ఈ మహిళల టోర్నమెంట్ సింగిల్స్‌లో తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో రష్మిక 7-5, 6-1తో భారత్‌కే చెందిన సోనల్ పాటిల్‌పై నెగ్గింది. అలాగే స్మృతి 4-6, 6-0, 6-2తో ఫ్రాన్స్‌కు చెందిన ఐదో సీడ్ కరోలాన్ డెలానేపై సంచలన విజయం సాధించింది. తెలంగాణకే చెందిన మరో ప్లేయర్ హుమేరా బహార్మస్ కూడా రెండో రౌండ్‌లోకి ప్రవేశించింది. తొలి రౌండ్‌లో హుమేరా 7-5, 6-4తో భారత్‌కు చెందిన అమోదిని నాయక్‌పై గెలిచింది. ఇక డబుల్స్ విభాగంలో హైదరాబాద్ ప్లేయర్ చిలకలపూడి శ్రావ్య శివాని-ఫ్రాన్స్‌కు చెందిన కరోలాన్ డెలానే జోడీ క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టింది. తొలి రౌండ్‌లో శ్రావ్య శివాని-కరోలాన్ ద్వయం 7-6 (7/3), 6-3తో శ్రీనిధి బాలాజీ-హర్షిని నాగరాజ్ జంటను ఓడించింది.

షాంఘై ఓపెన్ మాస్టర్స్ టెన్నిస్‌లో..

# ఓడిన బోపన్న జోడీ

**ఢిల్లీ:** షాంఘై ఓపెన్ మాస్టర్స్ సిరీస్ ఇంటర్నేషనల్ టెన్నిస్ ప్రొఫెషనల్స్-1000 టోర్నీలో భారత్‌కు నిరాశే ఎదురైంది. భారత్ టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్నకు ఈ టోర్నీలో చుక్కెదురైంది. షాంఘై ఓపెన్ మాస్టర్స్ టోర్నీ నుండి రోహన్ బోపన్న- క్రొయేషియాకు చెందిన ఇవాన్ డోడిగ్ ద్వయం ప్రీక్వార్టర్స్ ఫైనల్లో నిష్క్రమించింది. షాంఘైలో జరిగిన ఈ టెన్నిస్ టోర్నమెంట్‌లో పురుషుల డబుల్స్ ప్రీక్వార్టర్స్ ఫైనల్లో ఐదో సీడ్ బోపన్న-డొడిగ్ జోడీ 6-7 (5/7), 6-2, 12-14తో సూపర్ టైబ్రేక్‌లో నెదర్లాండ్స్‌కు చెందిన వెస్లీ కూలాఫ్-క్రొయేషయాకు చెందని నికోలా మెక్‌టిక్ ద్వయం చేతిలో పోరాడి ఓడిపోటమి పాలైంది. గంటా 45 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో బోపన్న-డొడిగ్ జోడీ నాలుగు ఏఎస్‌లు సంధించి, రెండు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. ఈ నేపథ్యంలో తమ సర్వీస్‌ను రెండు సార్లు కోల్పోవాల్సి వచ్చింది. ప్రీక్వార్టర్ ఫైనల్లో ఓడిన బోపన్న-డోడిఇగ్‌లకు 34,100 డాలర్లు (భారత్ కరెన్సీలో 28 లక్షల 63 వేల రూపాయలు) ప్రైజ్ మనీతో పాటు, 90 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. కాగా ఇదే టోర్నీ పురుషుల సింగిల్స్ విభాగంలో సెర్బియా దిగ్గజం నోవాక్ జోకోవిచ్ ప్రీక్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టాడు. మూడో రౌండ్‌లో జోకోవిచ్ 6-1, 6-2తో ఇటలీకి చెందిన ప్లావియో బొబోలిపై గెలుపొందాడు. టాప్ సీడ్, ఇటలీకి చెందిన యానిక్ సినెర్, మూడో సీడ్ స్పెయిన్‌కు చెందిన అల్‌కరాజ్, రెండో సీడ్ జర్మనీకి చెందిన అలెగ్జాండర్ జ్వెరెవ్ కూడా ప్రీక్వార్టర్‌సలోక ప్రవేశించారు.



# యుపిఐ లైట్, వ్యాలెట్ పరిమితుల పెంపు..

**ముంబై, అక్టోబరు 9:** డిజిటల్ పేమెంట్స్‌కు సంబంధించి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కీలక నిర్ణయాలను ప్రకటిం చింది. యుపిఐ లైట్ వ్యాలెట్ పరిమితి రూ. 5వేలకు పెంచింది. ఆర్‌బిఐ ద్రవ్య పరిమితి విధాన కమిటీ సమావేశ నిర్ణయాలను ప్రకటిస్తూ గవర్నర్ శక్తికాంత దాస్ ఈ విషయాన్ని వెల్లడిం చారు. యుపిఐ లావాదేవీల్లో నగదు చెల్లింపు పరిమితుల పెంపు వినియోగ దారులకు డిజిటల్



చెల్లింపులను మరింత సులభ తరం చేయడానికి దోహదపడు తుందని చెప్పారు. ప్రతి లావాదేవీకి యుపిఐ లైట్ పరిమితిని ప్రస్తుతమున్న రూ.500 నుంచి రూ.1000కి పెంచు తున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించింది. అలాగే యుపిఐ లైట్ వ్యాలెట్ పరిమితిని ప్రస్తుతమున్న రూ.2వేల నుంచి రూ.5వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రతి లావాదేవీకి యుపిఐ 123పే లిమిట్‌ను కూడా రూ.5వేల నుంచి రూ.10వేల కు పెంచారు. యుపిఐ సేవల ద్వారా డిజి టల్ చెల్లింపులను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా భారత ఆర్థిక రంగం పూర్తిగా మారిపోయింది. ఎలాంటి పిన్ ఎంటర్ చేయకుండా నే యుపిఐ పేమెంట్స్ చేయడానికి యుపిఐ లైట్ సేవలు సహకరిస్తాయి. ప్రస్తుతం ప్రతి లావాదేవికి దీని పరిమితి రూ.500ఉండగా, ఆమొత్తాన్ని రూ.వెయ్యికి పెంచారు. ఇక యుపిఐ లైట్ సేవలు పొందా లంటే, అందు కోసంయుపిఐవ్యాలెట్ లో బ్యాలెన్స్ ఉం డాలి. తాజాగా దాని పరిమితి ని కూడా పెంచారు. యుపిఐ 123పే అనేది స్మార్ట్ ఫోన్ కాకుండా ఫీచర్ ఫోన్లు ఉపయో గించే విని యోగ దారులకు సంబంధించి నది.




## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 9:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నష్టాల్లో ముగిసాయి. ఉదయమంతా లాభాల్లో కొనసాగిన సూచీ, ఆఖర్లో అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకుంది. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి, హెచ్‌డిఎఫ్‌సి షేర్లలో అమ్మ కాలు సూచీలను పడేశాయి. వరుసగా ఆరు రోజుల అనంతరం మంగళ వారం లాభాల్లో ముగియగా, బుధ వారం మరోసారి సూచీలకు నష్టాలు తప్పలేదు. దీంతో నిఫ్టీ మరోసారి 25వేల దిగువకు చేరింది. చివరికి సెన్సెక్స్ 167 పాయింట్లు నష్టపోయి 81,467 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 31.20 పాయింట్ల నష్టంతో 24,981 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.96గా ఉంది. ఐటిసి, నెస్లే ఇండియా, రిలయన్స్ ఇండస్ట్రీస్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్ అండ్‌టి వంటి షేర్లు ప్రధానంగా నష్టపోగా, టాటా మోటార్స్, టెక్ మహీంద్రా, మారుతి సుజుకీ, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభపడ్డాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.